నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సంపుటి 10 | సంచిక 279
మంగళవారం | 8 ఆగస్టు 2017 | విజయవాడ
పేజీలు 12+12 | వెల: రూ. 5.00
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం
శ్రీ హేవళంబి నామ సంవత్సరం, దక్షిణాయనం, వర్ష రుతువు, శ్రావణ మాసం, బహుళ, తిథి : పాడ్యమి రా. 11.41 నక్షత్రం : ధనిష్ఠ తె. 5.14, వర్జ్యం ఉ. 8.11 నుంచి 9.52 వరకు
రాహుకాలం: మ. 3.00 నుంచి 4.30 వరకు; దుర్ముహూర్తం: ఉ. 8.17 నుంచి 9.08 వరకు తిరిగి రా.11.00 నుంచి 11.45 వరకు, సూర్యోదయం: ఉ. 6.01 గం; సూర్యాస్తమయం: సా. 6.43 గం.






రాఖీ పౌర్ణమి సందర్భంగా రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌కు రాఖీ కడుతున్న మహిళలు, తనకు రాఖీ కట్టడానికి వచ్చిన చిన్నారులతో ప్రధాని నరేంద్ర మోడీ, చంద్రబాబుకు రాఖీ కడుతున్న మహిళా మంత్రులు, తన అన్న వైఎస్ జగన్‌కు రాఖీ కడుతున్న షర్మిల

ప్రతి ఎకరానికి నీరు

- పట్టిసీమ, పురుషోత్తపట్నం చేపట్టడం నా అదృష్టం
- గోదావరి డెల్టాతో నీటి ఎద్దడికి శాశ్వత పరిష్కారం
- ప్రాజెక్టుల పూర్తికి మనస్ఫూర్తిగా సహకరించాలి
- 15న పురుషోత్తపట్నం లిఫ్ట్ నుంచి నీళ్లు
- విశాఖకు 10 టీఎంసీల నీళ్లు తరలిస్తాం
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు



రాజమహేంద్రవరం నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : ఆంధ్ర ప్రదేశ్ ప్రజల జీవనాడిగా పేర్కొంటున్న పోలవరం ప్రాజెక్టును పూర్తిచేసి ఉభయగోదావరి జిల్లాల్లో ప్రతి ఎకరానికి నీరివ్వడమే తమ ప్రభుత్వ ఆశయమని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. పోలవరం పూర్తయితే గోదావరి డెల్టాతో నీటి ఎద్దడి శాశ్వతంగా పరిష్కారమవుతుందని చెప్పారు. ఈలోగా పట్టిసీమ, పురుషోత్తమపట్నం, ఇతర ఎత్తిపోతల పథకాల ద్వారా కృష్ణా-గోదావరి డెల్టా, విశాఖ జిల్లాకు నీరందిస్తామని చెప్పారు. కొంత మంది కావాలని ప్రజల్ని రెచ్చగొట్టి సాగునీటి ప్రాజెక్టులను అడ్డుకొనేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. రైతుల మిగతా 6లో

ఫ్రిజ్, ఏసీ ఉంటే రాయితీలు కట్!



- కీలక సిఫార్సులు చేసిన దేబ్రాయ్ కమిటీ
- కారు, సొంతిల్లు ఉన్నా కూడా
- ఎలాంటి ఆదాయం, మగతోడు లేకుంటేనే సంక్షేమ లబ్ధి
- ఖజానాపై సబ్సిడీల భారాన్ని తగ్గించేందుకు కంకణం కట్టుకున్న నరేంద్ర మోడీ సర్కారు

తీవ్ర సంక్షోభంలో కాంగ్రెస్ పార్టీ



- జైరాం రమేష్ సంచలన వ్యాఖ్యలు
- మోడీ, అమిత్‌షా సృష్టిస్తున్న సవాళ్లు ఎన్నో
- వాటిని ఎదుర్కొనలేక పోతున్న కాంగ్రెస్ నేతలు
- లోపించిన సమష్టి కృషి
- కొత్త విధానం వస్తేనే కాంగ్రెస్ మనుగడ



వెంకయ్య భావోద్వేగం

- వైద్య రంగ అభివృద్ధికి కృషి చేయాలి
- వైద్య వృత్తి ఎంతో పవిత్రమైనది
- వ్యక్తులు ఆరోగ్యంగా ఉంటేనే దేశం ఆరోగ్యం
- తిరుపతిలో ప్రసూతి ఆసుపత్రి భవనం ప్రారంభం
- నెల్లూరులో వెంకయ్యకు జన నీరాజనం
- సభావేదికపై కంటతడి పెట్టిన వెంకయ్య
- వీఆర్ కళాశాల మైదానంలో ఆత్మీయ సన్మానం
- తానెంతో అదృష్టవంతుడినని చెప్పిన ముప్పవరపు వెంకయ్య నాయుడు

తిరుపతి నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : దేశంలో వైద్యరంగ అభివృద్ధికి ప్రభుత్వాలు మరింత కృషి చేయాల్సిన అవసరం ఉందని ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన వెంకయ్యనాయుడు అన్నారు. తిరుపతిలోని పద్మావతీ మహిళా వైద్య కళాశాల ప్రాంగణంలో రూ. 16.5కోట్ల వ్యయంతో నిర్మించిన వసతిగృహ సముదాయాన్ని, రూ. 37కోట్లతో నిర్మించిన ప్రసూతి ఆసుపత్రి భవనాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. అనంతరం శ్రీవెంకటేశ్వర ప్రభుత్వ వైద్యశాల ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని వైద్య విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు అందజేశారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మాట్లాడుతూ అన్ని వృత్తుల కంటే వైద్య వృత్తి ఎంతో పవిత్రమైనదన్నారు. వ్యక్తులు ఆరోగ్యంగా ఉంటేనే దేశం ఆరోగ్యంగా ఉంటుందన్నారు. దేవుడికి ప్రముఖులు, పేదలు అన్న తేడా ఉండదని, వైద్యులు కూడా అలాగే వ్యవహరించాలని సూచించారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో) నియమాల మేరకు దేశంలో 10.5లక్షల మంది వైద్యులు అవసరం కాగా ప్రస్తుతం మిగతా 6లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

మత్తు బాగోతంలో మరింత మంది

సిట్ విచారణలో కీలక విషయాలు బయటపెట్టిన మైక్ కమింగ

- సెల్‌ఫోన్‌లో 1000కి పైగా కాంటాక్టులు
- పలువురు సినీ ప్రముఖుల పేర్లు
- వారందరినీ విచారించాలా? వద్దా?
- మీమాంసలో ఎక్సైజ్ సిట్
- పలువురికి మైక్ డ్రగ్స్ సరఫరా



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి : విదేశాల నుంచి డ్రగ్స్ సరఫరా చేసినట్లుగా ఆరోపణలను ఎదుర్కొంటున్న నెదర్లాండ్స్ ఐటీ నిపుణుడు మైక్ కమింగ పోలీసు విచారణ పలు కీలక విషయాలు బయటపెట్టినట్లు తెలుస్తోంది. ఈ కేసులో కీలక సూత్రధారి అయిన కమింగను మూడు రోజుల పాటు పోలీసులు విచారించారు. అతడి ల్యాప్‌టాప్, సెల్‌ఫోన్‌లోని డేటా ఆధారంగా విచారణ సాగినట్టు సమాచారం. పలు సాఫ్ట్‌వేర్ కంపెనీలకు సలహాదారుగా ఉన్న కమింగ ఉద్యోగులకు డ్రగ్స్ సరఫరా చేసినట్టు పోలీసులు గుర్తించారు. అంతర్జాతీయ డ్రగ్స్ మాఫియాతో అతడికి లింకులున్నట్టు గోవా, ముంబై నుంచి మిగతా 6లో

నంద్యాల రసవత్తరం

- సమసిన నామినేషన్ వివాదం
- శిల్పా, భూమా నామినేషన్లు చెల్లుతాయ్
- స్పష్టం చేసిన రిటర్నింగ్ అధికారి
- శిల్పా నామినేషన్ చెల్లదని టీడీపీ ఫిర్యాదు
- తుదినిర్ణయం రిటర్నింగ్ అధికారిదే
- అభ్యంతరాలుంటే హైకోర్టుకు వెళ్ల వచ్చు
- స్పష్టం చేసిన ఎన్నికల ప్రధాన అధికారి భన్వర్‌లాల్





కర్నూలు నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : కర్నూలు జిల్లా నంద్యాల రాజకీయాల్లో ఉత్కంఠను రేపిన నామినేషన్ల పరిశీలన వ్యవహారానికి తెరపడింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు నామినేషన్లపై వివాదం చెలరేగింది. నామినేషన్లు చెల్లవంటూ అధికార, ప్రతిపక్ష పార్టీలు ఒకరిపై మరొకరు చేసుకున్న ఫిర్యాదుల వ్యవహారానికి రిటర్నింగ్ అధికారి ముగింపు పలికారు. తెలుగుదేశం పార్టీ, వైకాపా అభ్యర్థులకు మిగతా 6లో

అంతే ఇంతే!



మొన్న మద్దతు ఇచ్చారు, ఇప్పుడేమో పోరాటం అంటున్నారేంటి సార్.

చైనాకు అంత సీన్ లేదు

- చైనావి బెదరింపులు మాత్రమే
- యుద్ధానికి దిగేంత ధైర్యం లేదు
- వెల్లడించిన రక్షణ శాఖ వర్గాలు
- చైనాకు మరో షాకిచ్చేందుకు మరో ప్లాన్ రెడీ చేస్తున్న కేంద్రం
- ఇప్పటివరకూ చిన్నపాటి మిలిటరీ ఆపరేషన్‌ను కూడా చేపట్టలేదు: భారత రక్షణ శాఖ
- ఉత్తర కొరియాకు కీలక సూచన చేసిన చైనా



న్యూఢిల్లీ : అసోం సరిహద్దులోని డోక్లామ్‌లో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో చైనా రోజుకొక రెచ్చగొట్టే వ్యాఖ్య చేస్తున్నప్పటికీ ఆ దేశం మనపై యుద్ధానికి దిగే అవకాశాలు ఏమాత్రం లేవని భారత రక్షణ శాఖ వర్గాలు తెలిపాయి. డోక్లామ్ ప్రాంతం నుంచి భారత సైనికులను తరిమివేసే క్రమంలో, ఆ దేశం హెచ్చరిస్తున్నట్టు చిన్నపాటి మిలిటరీ ఆపరేషన్‌ను కూడా చేపట్టలేదని పేర్కొన్నాయి. ఈ వివాదం సమసిపోవాలంటే ఆ ప్రాంతం నుంచి ఇరు దేశాలు తమ సైనికులను ఉపసంహరించుకోవడం ఒక్కటే పరిష్కార మార్గమని చెప్పాయి. అలా కాకుండా యుద్ధానికి చైనా సిద్ధమైతే దాన్ని ఎదుర్కొనేందుకు భారత సైన్యం సిద్ధంగా ఉందని, మనకు ఆ సత్తా ఉందని తెలిపాయి. చైనా ఆర్మీ ఏదైనా దుస్సాహసానికి తెగబడితే దాన్ని తిప్పికొట్టేందుకు ఇప్పటికే సరిహద్దులో మన సైన్యం సన్నద్ధతను పెంచిందని చెప్పాయి. ప్రస్తుతం డోక్లామ్‌లో ఇరు దేశాల సైనికులు కేవలం వందల మీటర్ల దూరంలోనే మోహరించారు. ప్రపంచంలోనే చైనా వస్తువులు దిగుమతి చేసుకుంటున్న దేశాల్లో భారత్‌ది ప్రథమ స్థానం. అందుకే భారత్‌లో ప్రతి పట్టణంలో చైనా మార్కెట్ ఒకటి మిగతా 6లో

అమరావతి డ్రాఫ్ట్ డిక్లరేషన్ రెడీ

స్పీకర్ కోడెల అధ్యక్షతన అసెంబ్లీ కమిటీ హాల్‌లో సమావేశం



వెలగపూడి, సూర్య ప్రధాన ప్రతినిధి : అమరావతి డిక్లరేషన్‌పై ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి డాక్టర్ కోడెల శివప్రసాదరావు అధ్యక్షతన సోమవారం అసెంబ్లీ కమిటీ హాల్‌లో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఏపీ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి పరిటాల సునీత, రవాణా, రోడ్లు మిగతా 6లో

సీఎం ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు

- కేంద్రం జీఎస్టీపై అన్ని రాష్ట్రాలతో చర్చించి తీసుకున్న నిర్ణయం
- రాష్ట్రంపై భారం పడితే వాటి లెక్కలను బహిర్గతం చేయాలి
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కె.లక్ష్మణ్

హైదరాబాద్, మేజర్‌న్యూస్: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జీఎస్టీ విధానంపై తెలంగాణ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు చేస్తున్న వ్యాఖ్యలు ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఉన్నాయని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్ విమర్శించారు. సీఎం వ్యాఖ్యలు సరైనవి కావని తెలిపారు. సోమవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక మంత్రి ఈటెల రాజేందర్, మరో మంత్రి కేటీఆర్ జీఎస్టీ నిర్ణయాల్లో భాగస్వాములు కాగా అన్ని రాష్ట్రాల భాగస్వామ్యంతోనే జీఎస్టీపై కేంద్ర నిర్ణయాలు తీసుకుందని చెప్పారు. అయితే, జీఎస్టీ కేంద్రం తప్పేనంటూ ఆపాదించడం కేసీఆర్‌కు తగదని హితవు పలికారు. తమ ప్రమేయంతోనే పన్ను భారం 28 శాతం నుంచి 12 శాతానికి తగ్గిందని స్వయంగా చెప్పిన ముఖ్యమంత్రి ఇప్పుడిలా మాట మార్చటమేమిటని ప్రశ్నించారు. జీఎస్టీ అమల్లోకి వచ్చాక వస్తువుల ధరల్లో మార్పులు వచ్చాయని.. సిమెంట్, కంకర, స్టీల్ లాంటి వాటిపై 10 శాతం పన్ను తగ్గిందని లక్ష్మణ్ వివరించారు. జీఎస్టీతో కేంద్ర పన్ను భారం మోపుతోందని అనటం కేవలం రాజకీయ దురుద్దేశంతోనే చేసిన ఆరోపణగా కనిపిస్తోందని ఆయన ఆరోపించారు. ఎటువంటి లెక్కలు పరిగణనలోకి తీసుకోకుండా ఆశాస్త్రీయంగా సీఎం ప్రకటన చేయటం సబబుకాదని లక్ష్మణ్ పేర్కొన్నారు. కేంద్రంపై పోరాటం చేస్తున్నామని ప్రజలకు చెప్పడానికి.. తెలంగాణలో బీజేపీ ఎదుగుదలపై బురద జల్లటానికే ఇలాంటి ప్రకటనలు చేస్తున్నారని తెలిపారు. జీఎస్టీ దేశ భవిష్యత్తు అని, కేంద్రం రాష్ట్రాన్ని ఆదుకుంటుందని అసెంబ్లీలో చెప్పిన సీఎం..గొంతు ఎందుకు మారిందో వెల్లడించాలని లక్ష్మణ్ డిమాండ్ చేశారు. రాష్ట్రాల వారీగా అదనపు భారంగా భావించే అంశాలపై జీఎస్టీ కౌన్సిల్‌లో చర్చించేందుకు అవకాశం ఉందని ఆయన గుర్తుచేశారు. అవసరమైతే సీఎం కేసీఆర్ అఖిలపక్ష సమావేశం ఏర్పాటుచేసి జీఎస్టీ కౌన్సిల్‌ను ఒప్పించేందుకు ఢిల్లీకి వెళ్లాలన్నారు. నిజంగా రాష్ట్రంపై భారంపడితే లెక్కలు బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రయోజనాలను కాపాడేందుకు అవసరమైతే కేంద్రాన్ని ఒప్పించే బాధ్యత తాము తీసుకుంటామని లక్ష్మణ్ స్పష్టంచేశారు.





ప్రగతిభవన్‌లో ఘనంగా రాఖీ పౌర్ణమి

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: ప్రగతి భవన్ లో రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్యమంత్రి కేసీఆర్ సోదరీమణులు విమల, సకల, జయ,లక్ష్మిబాయి, వినోదలు ప్రగతిభవన్‌లో సీఎం కేసీఆర్‌కు రాఖీ కట్టి అన్నాచెల్లెళ్ల అనుబంధాన్ని చాటారు. రాఖీ కట్టిన అక్కకు సీఎం పాదాబివందనం చేశారు. అనంతరం సీఎందంపతులు ఆమెకు పట్టుచీర బహూకరించారు. వీరితో పాటు టీఆర్ఎస్‌పార్టీకి చెందిన ఎమ్మెల్యే గొంగడి సునీత, కరీంనగర్ జడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమ సీఎంకు రాఖీ కట్టారు. సీఎం మనుమడు హిమాన్షుకు కేసీఆర్ దంపుత సమక్షంలో చెల్లి రాఖీ కట్టారు. రాఖీ కట్టిన చెల్లికి పట్టువస్త్రాలను బహూకరించారు.

ఎంపీ వినోద్‌పై ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ఫైర్



జగిత్యాల, మేజర్ న్యూస్: టీఆర్ఎస్ ఎంపీ వినోద్‌పై కాంగ్రెస్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ఫైర్ అయ్యారు. కేసీఆర్, కేటీఆర్‌కు కోపం వస్తుందని నేరెళ్లకు వెళ్లలేదా? అని ఆయన ప్రశ్నించారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. టీఆర్ఎస్ పార్టీ నుంచి ఎంపీగా పోటీ చేసేందుకు మళ్లీ టికెట్ రాదన్న భయమా? అని సూటిగా అడిగారు. టీఆర్ఎస్ హయంలో ప్రాజెక్టులకు ఎక్కడ ఎన్ని నీళ్లు ఇచ్చారో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ఏమీ చేయకపోతే ఇన్ని ఎకరాలకు నీళ్ళు ఎలా వచ్చాయని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ హయంలోనే వరదకాలువలు కట్టారని జీవన్ రెడ్డి తెలిపారు.

అక్కచెల్లెమ్మలందరూ చల్లంగా ఉండాలి : వైఎస్ జగన్



హైదరాబాద్, మేజర్‌న్యూస్: అక్కచెల్లెమ్మలందరూ ఇప్పుడు, ఎల్లప్పుడూ ఆనందంగా ఉండాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ఆకాంక్షించారు. అన్నా-చెల్లెలి అనుబంధానికి ప్రతీక రాఖీ పండుగ. ఆత్మీయతానుబంధాలను చాటే ఈ విశిష్టమైన పర్వదినాన్ని పురస్కరించుకొని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఆయన చెల్లెలు షర్మిల రాఖీ కట్టారు. తనకు వైఎస్ షర్మిల ఆత్మీయంగా రాఖీ కడుతున్న ఫొటోను వైఎస్ జగన్ తన ట్విట్టర్ పేజీలో పోస్టు చేశారు. అక్కచెల్లెమ్మలందరూ ఇప్పుడు, ఎల్లప్పుడూ ఆనందంగా ఉండాలని ఆయన ఈ సందర్భంగా ఆకాంక్షించారు. అంతకుముందు రాఖీపౌర్ణమి పండుగ సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ఏపీ ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. అన్నాచెల్లెళ్ల ప్రేమానుబంధాలను, పరస్పర అనురాగాన్ని చాటే రాఖీపౌర్ణమి ఒక విశిష్టమైన పండుగ అని ఆయన తన సందేశంలో పేర్కొన్నారు. ఈ పర్వదినం మన ప్రజల్లో సోదరభావాన్ని, ఐక్యతను చాటాలని ఆకాక్షించారు.

రసవత్తరం... నంద్యాల రాజకీయం

- ఉప పోరులో కుటుంబ సభ్యుల ప్రచార హోరు
- నామినేషన్ దాఖలు చేసిన భూమా రెండో కుమార్తె
- ప్రతి ఓటూ ఇరు పార్టీలకు కీలకమే
- ఉప పోరుకు 13 సెట్ల నామినేషన్లు దాఖలు
- కాంగ్రెస్ అభ్యర్థిగా అబ్దుల్ ఖాదర్
- ప్రచారంలో భూమా చిన్నకుమార్తె నాగమౌనిక

నంద్యాల నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : అధికార, ప్రతిపక్ష పార్టీలకు నంద్యాల ఉప పోరు కీలకంగా మారింది. వచ్చే 2019 ఎన్నికలకు ఈ ఎన్నికల్లో విజయమే నాంది అంటూ ప్రతిపక్ష నేత జగన్మోహన్‌రెడ్డి నంద్యాల ఉప ఎన్నికల్లో ఆయన అధికార పార్టీపై పోరుకు సై అన్నారు. మరోవైపు ఆయన సాక్షాత్తూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుపై చేసిన వ్యాఖ్యలపై ఎన్నికల కమిషన్ 48గంటల్లోగా సమాధానమివ్వాలంటూ నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. తాజాగా నామినేషన్‌లో తప్పులపై ఇరుపార్టీల ఫిర్యాదుతో ఒక్క సారిగా వాతావరణం వేడెక్కింది.

నామినేషన్ల ఘట్టం ముగిసింది. సిసలైన ప్రచార ఘట్టానికి తెరలేచింది. ఓటరు దేవుళ్లను ప్రసన్నం చేసుకునేందుకు టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మనందరెడ్డి, వైసీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డి సకుటుంబ సపరివార సమేతంగా ప్రచారంలో నిమగ్నమయ్యారు. ఓటర్లను అన్నా, అక్కా, మామా, తాతా అంటూ వరుసలతో పలకరిస్తున్నారు. నువ్వా నేనా అన్నట్లు పరిస్థితి ఉండటంతో ప్రతి ఓటూ కీలకంగా మారింది. 2.09 లక్షల ఓటర్లలో ఏ ఒక్కరినీ వదలకూడదన్నట్లు ప్రచారంలో ఎవరికివారే దూసుకుపోతున్నారు. ఓ పక్క అభ్యర్థులు, మరో వైపు ముఖ్య నాయకులు, కార్యకర్తలు ప్రచారం చేస్తుంటే వారికి ధీటుగా అభ్యర్థుల కుటుంబ సభ్యులు ఓటర్లవద్దకు వెళుతున్నారు.

ఆకట్టుకుంటున్న భూమా కుటుంబం

టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి గెలుపు కోసం వారి కుటుంబ సభ్యులు ప్రచారం చేస్తున్నారు. అభ్యర్థితో పాటు కుటుంబ సభ్యులకు ఎన్నికలు కొత్తే. భూమా కుటుంబం టీడీపీ ఆవిర్భాం నుంచి ప్రత్యక్ష రాజకీయాల్లో కీలకంగా ఉంది. 2014 ఎన్నికల వరకూ అటు ఆళ్లగడ్డ, నంద్యాలలో భూమా నాగిరెడ్డి, శోభానాగిరెడ్డి అన్ని తామై వ్యవహరించారు. కానీ భూమా బ్రహ్మానందరెడ్డి, మంత్రి అఖిలప్రియకు ఈ ఎన్నికల నిర్వహణ కొత్త. అయినా ప్రచారంలో దూసుకుపోతున్నారు. అన్న గెలుపు కోసం నాగమౌనికా రెడ్డి, జగత్ విఖ్యాతరెడ్డి పల్లెబాట పట్టారు. మరోవైపే బ్రహ్మానందరెడ్డి సతీమణి ప్రచారం చేస్తున్నారు.



ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్న నాగమౌనిక

భూమా నాగిరెడ్డి చిన్న కూతురు నాగమౌనిక ప్రచారంలో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నారు. రోజుకో వార్డుకు వెళ్లి అమ్మా.. అక్కా.. చెల్లి.. అవ్వా.. అన్నా.. బాబాయ్.. తాత.. అని వరుసలతో ఆప్యాయంగా పలకరిస్తున్నారు. తన అన్నను ఆదరించి అసెంబ్లీకి పంపించాలని కోరుతున్నారు. అమ్మానాన్న ఉంటే ఏ ఎన్నిక వచ్చినా వారే చూసుకునేవారని, ఇప్పుడు ఆ బాధ్యత తమపై ఉందని వివరిస్తున్నారు. ఓ పెద్ద కుటుంబాన్ని తమకిచ్చి పోయారని, మీరే మాకు అమ్మా నాన్న అని ఓటర్లను ఆకట్టుకుంటున్నారు. భూమా బిడ్డలను జనం ఆప్యాయంగా పలకరిస్తున్నారు. దేవుడు మీ పక్షానే ఉన్నాడని, మా ఓటు మీకే, ధైర్యంగా ఉండండంటూ వృద్ధులు వారిని ఓదారుస్తున్నారు. అదే తరహాలో జగత్ విఖ్యాత్‌రెడ్డి ప్రచారం సాగిస్తున్నారు. మంత్రి అఖిలప్రియ ఓ పక్క ఎన్నికల వ్యూహాలు రచిస్తూ మరో పక్క ప్రత్యర్థుల విమర్శలను తిప్పికొడుతూ ప్రచారాన్ని సాగిస్తున్నారు.

శిల్పా గెలుపు కోసం కుటుంబ సభ్యులు

వైసీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డికి ఇవి నాలుగో ఎన్నికలు. ఎన్నికల నిర్వహణ, ప్రచారంలో 13 ఏళ్ల అనుభవం ఉంది. ఉప ఎన్నిక కీలక కావడంతో శిల్పా గెలుపు కోసం కుటుంబ సభ్యులు ప్రచారానికి దిగారు. సతీమణి రమాదేవి, కుమారుడు రవిచంద్ర కిషోర్‌రెడ్డి, కోడలు శిల్పా నాగినిరెడ్డి, కూతురు శిల్పా రెడ్డి తదితరులు ప్రచారం చేస్తున్నారు. పట్టణ ఓటర్లను ఆకట్టుకోవడానికి సూర్యోదయానికే ముందే వార్డులకు వెళ్తున్నారు. రాత్రి పొద్దుపోయే వరకు ప్రచారం కొనసాగిస్తున్నారు. పట్టణంతో పాటు పల్లెల్లోను ప్రచారం చేస్తున్నారు. నాగినిరెడ్డి, శిల్పారెడ్డి ప్రచారంలో దూసుకుపోతున్నారు.

నామినేషన్ వేసిన భూమా రెండో కూతురు

నంద్యాల ఉప ఎన్నికల్లో దివంగత ఎమ్మెల్యే భూమా నాగిరెడ్డి రెండో కుమార్తె భూమా నాగమౌనిక శనివారం టీడీపీ డమ్మీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి ప్రసన్న వెంకటేష్‌కు నామినేషన్ పత్రాల సెట్‌ను అందజేశారు.

నంద్యాల ఉప ఎన్నికలకు 13 సెట్ల నామినేషన్లు

నంద్యాల ఉప ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాల సెట్లను ఎన్నికల రిటర్నింగ్ అధికారి ప్రసన్న వెంకటేష్‌కు అందజేశారు. వైసీపీ అభ్యర్థిగా మోహన్‌రెడ్డి (శిల్పా) మూడు సెట్ల నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. అలాగే వైసీపీ తరపునే శిల్పా రవిచంద్రకిషోర్‌రెడ్డి మరో రెండు సెట్ల నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. కాంగ్రెస్ తరపున జి.అబ్దుల్ ఖాదర్ ఒక సెట్, సుదర్శన్‌రెడ్డి ఒక సెట్, బీసీ యునైటెడ్ ఫ్రంట్ తరపున అబ్దుల్ సత్తార్ రెండు సెట్లు, రాయలసీమ పరిరక్షణ సమితి అభ్యర్థిగా భవనాశి పుల్లయ్య ఒక సెట్, ఆర్‌పీఎస్ తరపున నాగనవీన్ ఒక సెట్, స్వతంత్ర అభ్యర్థిగా రామరాజు ఒక సెట్, సమాజ్‌వాది పార్టీ తరపున కె.రాఘవేంద్ర ఒక సెట్ నామినేషన్‌ను వేసినట్లు ఆర్‌వో ప్రసన్న వెంకటేష్ తెలిపారు.

‘ఉప ఎన్నికలో మాకు మద్దతు ఇవ్వండి’



విజయవాడ, మేజర్‌న్యూస్: ఉప ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థి గడ్డం అబ్దుల్ ఖాదర్‌కు మద్దతు ఇవ్వాలని సీపీఎం, సీపీఐ, జనసేన పార్టీలకు ఏపీ పీసీసీ అధ్యక్షుడు ఎన్.రఘువీరారెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారంనాడు ఆయన సీపీఎం రాష్ట్ర కార్యాదర్శి పి.మధుకు, సీపీఐ రాష్ట్ర సమితి కార్యదర్శి కె.రామకృష్ణకు, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్‌కు ఆయన వేర్వేరుగా లేఖలు రాశారు. తమ పార్టీ ఏపీకి ప్రత్యేక హోదాతోపాటు వెనకబడ్డ రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక ప్యాకేజీ, రాష్ట్ర రాజధానికి నిధులు, లోటుబడ్జెట్ నియంత్రణకు కేంద్రం నుంచి నిధుల విడుదల, కడప ఉక్కు కర్మాగారం ఇలా అనేక విషయాలలో కేంద్రంలోని బీజేపీ సర్కార్‌పై తమ పార్టీ పోరాడిందని ఆ లేఖలో ఆయన పేర్కొన్నారు. కానీ ఈ విషయంలో కేంద్రాన్ని ప్రశ్నించడంలో రాష్ట్రంలోని అధికార టీడీపీ, ప్రధాన ప్రతిపక్షం వైసీపీ ఉదాసీనంగా వ్యవహరిస్తున్నాయని తెలిపారు. ఈ విషయాలు మీకు తెలసని ఆ లేఖలో ఆయా పార్టీలకు రఘువీరారెడ్డి తెలియజేశారు. రాష్ట్రానికి చెందిన ప్రయోజనాలను కాలరాసిన నరేంద్రమోడీ పంచాన టీడీపీ, వైసీపీలు చేరాయని ఆయన విమర్శించారు. రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో బీజేపీకి వ్యతిరేకంగా ఆ పార్టీ వ్యతిరేక కూటమితో పోటీచేసిన విషయం కూడా మీకు విధితమేనని ఆయన చెప్పారు. కావున తమ పార్టీ అభ్యర్థి గడ్డం అబ్దుల్ ఖాదర్‌కు మీ మద్దతు ఇవ్వాలని సీపీఎం, సీపీఐ, జనసేన పార్టీ నాయకత్వాలకు ఆయన విజ్ఞప్తిచేశారు. కాకినాడు కార్పోరేషన్ ఎన్నికల్లో అవసరమైతే మీరు, మేము కలసి పోటీచేద్దామన్న ప్రతిపాదనను సీపీఎం, సీపీఐ, జనసేన పార్టీలకు ఎన్.రఘువీరారెడ్డి ఆ లేఖ ద్వారా పంపారు.

ఆడబిడ్డలకు మా ప్రభుత్వం రక్షాకవచం

- చంద్రబాబుకు రాఖీ కట్టిన మంత్రి సునీత
- హాజరైన తెలంగాణ పార్టీ అధికారి ప్రతినిధి సీతక్క
- ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు రాఖీ పౌర్ణమి సందర్భంగా రాష్ట్ర ప్రజలకు, దేశ విదేశాల్లోని తెలుగువారికి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. రాఖీ పౌర్ణమి పండుగను పురస్కరించుకుని ఉండవల్లిలోని ఆయన నివాసంలో రాఖీ కట్టిన మహిళలను ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందించారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు రాష్ట్ర మంత్రి పరిటాల సునీత, మాజీమంత్రి పీతల సుజాత, తెలుగుదేశం పార్టీ ఆంధ్రప్రదేశ్ శాఖ అధ్యక్షురాలు శోభా హైమావతి, కృష్ణా జిల్లా పరిషత్ చైర్మన్ అనూరాధ, ఆచంట సునీత, బ్రహ్మకుమారీలు, తెలంగాణా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధులు సీతక్క, దూలం రాధిక, విజయవాడ అర్బన్ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షురాలు నిర్మలాదేవిలు, గుంటూరు జిల్లా తెలుగుపార్టీ మహిళా నాయకురాళ్లు పి. వెంకటలక్ష్మి, వి. రాణి, హేమలత, పద్మావతి, ఐ. అరుణ, మంజూషలు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. శ్రావణమాసంలో వచ్చే రాఖీపౌర్ణమి ఎంతో విశిష్టమైనదన్నారు. వ్రతాలు, పూజలతో ఆంధ్రప్రదేశ్‌లో సందడి నెలకొన్నదని, తమకు మేలు జరగాలని మంచికోసం స్త్రీలు ప్రార్ధనలు చేస్తారని అంటూ, శ్రావణమాసంలో వ్రతాలు చేస్తున్న మహిళలను చంద్రబాబు అభినందించారు. సమృద్ధిగా వర్షాలతో ప్రకృతి కొత్త అందాలు పులుముకుంటుందని, రైతాంగానికి శ్రావణ పౌర్ణమి ఒక శుభ సమయమని చంద్రబాబు అన్నారు. పంటలు మంచిగా పండాలని, సిరులు కురిపించాలని నేలతల్లికి పూజచేసి నాట్లు వేసే సమయం కూడా ఇదేనని చంద్రబాబు అన్నారు. మమతాను రాగాలకు, ప్రేమానుబంధాలకు నిదర్శనం రాఖీ పండుగ అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభివర్ణించారు. ఆడబిడ్డలకు తమ ప్రభుత్వం రక్షాకవచంలా ఉంటుందని చంద్రబాబు ఈ సందర్భంగా అభయమిచ్చారు. ఆపదలో ఉన్న మహిళల కోసం అభయహస్తం యాప్ ను రూపొందించిన విషయాన్ని ప్రస్తావించారు. ఈవ్ టీజింగ్ చేసే వారిపై, మహిళలను వేధించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మహిళలపై గౌరవం పెరిగేలాగా అమ్మకి వందనం కార్యక్రమం చేపట్టను న్నామని ముఖ్యమంత్రి తెలిపారు. మహిళల ఆరోగ్య రక్షకు కూడా తమ ప్రభుత్వం అనేక పథకాలు చేపట్టిందాని ఈ సందర్భంగా గుర్తు చేశారు.



బాబుపై జగన్ వ్యాఖ్యల్లో తప్పేమీ లేదు



కాకినాడ, మేజర్‌న్యూస్: నియంతృత్వ పోకడలకు పోతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై నంద్యాల సభలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేసిన వ్యాఖ్యల్లో తప్పేమి లేదని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత బొత్స సత్యనారాయణ సమర్థించారు. వైఎస్ జగన్ ప్రజల బాధను వ్యక్త పరిచారని, బాబుపై ఆయన చేసిన వ్యాఖ్యల్లోని భావం ముఖ్యమని పేర్కొన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు బొత్స సత్యనారాయణ, కన్నబాబు, సునీల్ తదితరులు సోమవారం కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభంను కలిశారు. ఈ మేరకు ఆయన తలపెట్టిన పాదయాత్రకు వైసీపీ నేతలు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ రాజమండ్రిలో చంద్రబాబు కాపులను బీసీ జాబితాలో చేర్చుతామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చి వంచించారన్నారు. గోదావరి పుష్కరాల సమయంలో చంద్రబాబు గొప్ప కోసం 29 మంది అమాయకులు ప్రాణాలను బలిగొన్నారని మండిపడ్డారు. ఆ విషయాన్ని తూర్పు గోదావరి జిల్లా ప్రజలు మరిచిపోలేదని, రాష్ట్ర ప్రజలందరికీ గుర్తుందన్నారు. ఈ ఘటనలో ప్రభుత్వం వేసిన విచారణలో ఏం తేలిందని బొత్స ఈ సందర్భంగా నిలదీశారు. చంద్రబాబు ఇంటింటికి తిరిగి కావులను బీసీ జాబితాలో చేర్చుతామన్నారన్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీనే ముద్రగడ అడుగుతున్నారని, చంద్రబాబు చేస్తున్న పని కాపు జాతికి అవమానకరమన్నారు. ఇచ్చిన హామీ కోసం ముద్రగడ పాదయాత్ర చేస్తామంటే ఇంటకో పోలీసును పెట్టి ఉద్యమాన్ని అణచివేస్తారా అని బొత్స ఆగ్రహం వ్యక్తం చేశారు. ముద్రగడ పాదయాత్రను ప్రభుత్వం అడ్డుకోవడం దారుణమన్నారు. దీనికి చంద్రబాబు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు

జీఎస్టీ ఓ ప్రయోగం

- ఫలితాలు ఎలా ఉంటాయో ఎదురు చూడాలి
- పన్నుల స్లాబుల్లో భిన్నాభిప్రాయాలున్నాయి
- ఢిల్లీ లాబీయింగ్‌తోనే ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు
- సమైక్య పాలనలో అన్నింట్లో తెలంగాణాపై వివక్ష
- తొమ్మిది నెలల్లో తీవ్ర వ్యతిరేకత
- ఆర్థికాభివృద్ధిలో తెలంగాణ నం.1
- హిందూ మాజీ ఎడిటర్ రాసిన వై స్కామ్స్ ఆర్ హియర్ టు స్టే అందజేత

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: దేశవ్యాప్తంగా ఒకే పన్ను విధానం ఉండాలనే లక్ష్యంతో అమలు చేస్తున్న జిఎస్టీ విధానం ఓ ప్రయోగమని, దీని ఫలితాలుఎలా ఉంటాయనేది ఎదురు చూడాల్సి ఉందని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు అభిప్రాయపడ్డారు. ప్రగతి భవన్‌లో సోమవారంనాడు సీఎ కేసీఆర్‌తో హిందూ దినపత్రిక మాజీ ఎడిటర్ ఇన్ చీఫ్ ప్రస్తుత కస్తూరీ అండ్ సన్స్ లిమిటెడ్ చైర్మన్ ఎన్.రామ్ సోమవారం సమావేశమయ్యారు. ఆయన ఇటీవల రాసిన వై స్కామ్స్ ఆర్ హియర్ టు స్టే పుస్తకం సీఎం కేసీఆర్‌కు అందజేశారు. ఈ జీఎస్టీ అన్ని దేశాల్లో అమలు చేశారని, కానీ అమలులో ఏర్పడిన ఇబ్బందుల వల్ల చాలా దేశాలు వెనక్కి తగ్గాయి. మన దేశంలో ఏమవుతుందో చూడాలి. పన్నుల శ్లాబుల విషయంలో కూడా భిన్న అభిప్రాయాలున్నాయి. కేంద్రానికి వినతులు అందుతున్నాయి. కేంద్రం ఎలా స్పందిస్తుందో చూడాలని కేసీఆర్ అభిప్రయాపడ్డారు. తెలంగాణ ఉద్యమం ఎందుకు చేయాల్సి వచ్చిందనే రామ్ ప్రశ్నకు సీఎం వివరణాత్మక సమాధానం ఇచ్చారు. సమైక్యపాలనలో తెలంగాణ పట్ల చూపించిన వివక్ష, నిర్లక్ష్యం వల్లనే ప్రత్యేక తెలంగాణ ఉద్యమం చేయాల్సి వచ్చిందని సీఎం వివరించారు. 1956 హైదరాబాద్ రాష్ట్రాన్ని ఆంధ్ర రాష్ట్రంతో కలిపి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పాటు చేశారన్నారు. దీనిపై మొదట్లోనే వ్యతిరేకత వచ్చిందని తెలిపారు. ఫజల్ అలీ కమిషన్ తెలంగాణను ప్రత్యేక రాష్ట్రంగా నే ఉంచాలని సిఫారసు చేసిందని వివరించారు. అప్పటి ప్రధాన మంత్రి నెహ్రూ కూడా ఆంధ్రప్రాంతం వారు తెలంగాణ ప్రాంతంతో కలవాలని కోరుకోవడం సామ్రాజ్యవాద విస్తరణ కాంక్ష మాత్రమేనని సీఎం కేసీఆర్ అన్నారు. అయినా ఆంధ్రవాళ్లు ఢిల్లో లాబియింగ్ చేశారు. నిజాం రాజ్యంలో ఉన్న తెలంగాణ నాయకులకు ఢిల్లీతో పరిచయాలు తక్కువ. ఆంధ్రప్రాంతం బ్రిటీష్ రాజ్యంలో ఉండడం వల్ల వారు మొదటి నుంచి ఢిల్లీ వారితో సన్నిహితంగా ఉండేవారు. ఢిల్లీలో లాబీయింగ్ చేసి ఆంధ్రప్రదేశ్ ఏర్పాటు చేశారు. కాని కేవలం తొమ్మిది నెలల్లోనే ప్రజల్లో వ్యతిరేకత వచ్చింది. తెలంగాణ ప్రాంతంలో ఆందోళన మొదలైంది. 1966లో నిరసన ప్రారంభమైంది. 1969 నాటికి మర్రి చెన్నారెడ్డి నాయకత్వంలో ఉధృతమైందని వివరించారు. సమైక్య పాలనలో రోజురోజుకూ వివక్ష ఎక్కువైందే తప్ప తక్కువ కాలేదు. ఎన్టీఆర్ పార్టీ పెట్టిన వెంటనే కొత్త రాజకీయం వచ్చింది. నేను కూడా టీడీపీలో చేరిన, దాదాపు రెండు దశాబ్దాలు ఎమ్మెల్యేగా పనిచేసిన. మంత్రిగా కూడా పనిచేసిన. చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు మంత్రిగా పనిచేసిన. తెలంగాణకు జరుగుతున్న అన్యాయంపై నిత్యం పంచాయితీ పెట్టుకునే వాడిని. 1999లో కరెంటు ఛార్జీలు పెంచడంతో రైతులు బాగా నష్టపోతారని చెప్పిన. అయినా వినలేదు, దీంతో నేను పదవులు వదిలి ఉద్యమం మొదలు పెట్టానని పేర్కొన్నారు.



ఆంధ్రపాలకుల గర్వం

కిరణ్‌కుమార్ రెడ్డి నిండు అసెంబ్లీలో తెలంగాణకు ఒక్క రూపాయి ఇవ్వను అని ప్రకటించిండు. ఆంధ్ర పాలకుల గర్వానికి, అహంకారానికి అది నిదర్శనం. వివక్ష, నిర్లక్ష్యం అన్ని రంగాల్లో కొనసాగింది. తెలంగాణ ప్రజలు ఉద్యమించి ప్రత్యేక రాష్ట్రం సాధించిండ్రు. ఉద్యమ సమయంలో తాము అనేక మార్లు చెప్పినట్లే తెలంగాణ రాష్ట్ర ఆదాయ వృద్ధిరేటులో ముందంజలో ఉందన్నారు. 21 శాతం ఆదాయ వృద్ధి రేటుతో దేశంలోనే నెంబర్ వన్ గా ఉన్నాం. గోదావరి, కృష్ణా నదుల నీళ్లను సద్వినియోగం చేసుకోవాల్సి ఉంది. అందుకోసం మేము ప్రాజెక్టులు కడుతున్నాం అని ముఖ్యమంత్రి వివరించారు. కృష్ణ, గోదావరి నదుల్లో నీటిని సద్వినియోగం చేసుకోవడంతోనే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు బాగుపడతాయని సీఎం వివరించారు.

రాఖీ కట్టిన మహిళలకు టమాటాలు ఇచ్చిన రఘువీరా

విజయవాడ, మేజర్‌న్యూస్: తనకు రాఖీ కట్టిన పార్టీ మహిళా నేతలకు ఏపీ పీసీసీ అధ్యక్షులు వినూత్నం బహుమతి ఇచ్చారు. సోమవారంనాడు రాఖీ బంధన్‌ను పురస్కరించుకొని ఎన్.రఘువీరారెడ్డికి మహిళా నేతలు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మహిళలకు టమోటాలు, ఉల్లిపాయలు బహుమతిగా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం హయంలో కూరగాయల ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయని అన్నారు. మహిళా కాంగ్రెస్ నేతలు ప్రత్యేక హోదా, పోలవరం ప్రాజెక్టును వెంటనే పూర్తి చేయాలని మోదీకి ట్విట్టర్ ద్వారా నిరసన తెలిపారని ఆయన చెప్పారు.

‘2019 వరకు టీడీపీ-బీజేపీ మిత్రపక్షాలే’

తూర్పుగోదావరి, మేజర్‌న్యూస్: వచ్చే సాధారణ ఎన్నికల వరకు తెలుగుదేశం పార్టీ-భారతీయ జనతా పార్టీ మిత్రపక్షాలేనని బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు పేర్కొన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల్లో పొత్తుపై ఇరు పార్టీల అధిష్టానాలు కలిసి నిర్ణయం తీసుకుంటాయని అన్నారు. నంద్యాలలో వైసీపీ నిర్వహించిన బహిరంగ సభలో ఆ పార్టీ అధ్యక్షుడు వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబుపై చేసిన వ్యాఖ్యలను బీజేపీ ఖండిస్తోందని విష్ణుకుమార్‌రాజు అన్నారు. జగన్ తన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని, క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

'చేనేతపై కాటమరాయుడు ఎందుకు స్పందించడం లేదు'

విజయవాడ, మేజర్‌న్యూస్: చేనేతలకు నేనే బ్రాండ్ అంబాసిడర్ అంటున్న పవన్ కళ్యాణ్ చేనేతల సమస్యలపై ఎందుకు స్పందించడం లేదని వైసీపీ ఎమ్మెల్యే ఆర్.కె.రోజా ప్రశ్నించారు. కాటమరాయుడు సినిమా రిలీజ్ సందర్భంలో తాను కాటన్‌రాయుడునని పవన్ పబ్లిసిటీ చేసుకున్నారని వైఎస్ జగన్ మాటిస్తే వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మాటిచ్చి నట్లేనని మాట తప్పరు, మడం తిప్పరు. వైసీపీ అధికారంలోకి రాగానే చేనేత సమస్యలను పరిష్కరిస్తారు. అని హామీ ఇచ్చారు సోమవారం నాడు ఆమె మీడియా సమావేశంలో మాట్లాడుతూ టీడీపీ పాలనలో మహిళలు అభద్రతాభావంతో ఉన్నారన్నారు. ఒకపక్క రాష్ట్రంలో మహిళలను వేధిస్తూ మరోవైపు మహిళా సాధికారత అంటూ చంద్రబాబు వల్లమాలిన ప్రేమ నటిస్తున్నారని ఎమ్మెల్యే రోజా ఆరోపించారు. మహిళను రక్షించడంలో ఘోరంగా విఫలమైన చేతకాని ప్రభుత్వాన్ని నడుపుతున్న చంద్రబాబు ఏం మొహం పెట్టుకుని మహిళలకు రాఖీ శుభాకాంక్షలు చెబుతారని ప్రశ్నించారు. రాష్ట్రంలో సూదిగాళ్ల పాలన నడుస్తుందని విమర్శించారు. చంద్రబాబు పాలనలో మహిళలు అర్ధరాత్రి కాదు పట్ట పగలు కూడా నడవలేకపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాలకేయుల ఆగడాలు రోజురోజుకు పెచ్చుమీరుతున్నాయని ఆమె ధ్వజమెత్తారు. దేశంలోనే నలుగురు మంత్రులపై లైంగిక ఆరోపణలున్నాయని తెలితే అందులో ఇద్దరు మన రాష్ట్రానికి చెందిన మంత్రులుండటం సిగ్గు చేటు అని పేర్కొన్నారు. ఒక మహిళా కేంద్ర మంత్రిని కూడా వేధించిన చరిత్ర ఈ ప్రభుత్వంలో ఉన్న నాయకులుండటం దౌర్భాగ్యమన్నారు. ఉత్తరాంధ్రకు చెందిన ఓ మంత్రి నిత్యం మహిళా ఉద్యోగులను వేధిస్తున్నా చంద్రబాబుకు చీమ కుట్టినట్టు కూడా లేదని విమర్శించారు. మహిళలను హింసించేవారిని టీడీపీ పెద్దలు వెనకేసుకు వస్తున్నారనానరు. చంద్రబాబు మంత్రులంతా కంత్రీలు, ఎమ్మెల్యేలంతా కాలకేయుళ్లు అని ఆమె ధ్వజమెత్తారు. ఎస్టీ, ఎస్టీ, బీసీ విద్యార్థినులు మెస్ చార్జీలు పెంచమని విశాఖలో పోరాడితే జుట్టు పట్టి లాగారని విమర్శించారు. తుందురులో ఆక్వాఫుడ్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా నినదించిన మహిళలను బట్టలు చించి కొట్టారని పేర్కొన్నారు. అంగన్‌వాడీ మహిళలను బ్లౌజులు చినిగిపోయేలా కొట్టారని ఆమె గుర్తుచేశారు. విజయవాడ కాల్‌మనీ సెక్స్‌రాకెట్‌తో బెదిరించి ఎంతో మంది అమాయక మహిళలను వ్యభిచారంలోకి దించేశారని ఆరోపించారు. దానికి కారణమైన బోండా ఉమ,బుద్ధా వెంకన్న వంటి వారిని వెనకకేసుకు రావడమేనా మహిళా సాధికారతా అని ఆమె ప్రశ్నించారు.






రాఖీ పౌర్ణమి వేడుకల్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి రాఖీ కడుతున్న మంత్రి సునిత, మహిళా మోర్చా ఆధ్వర్యంలో రక్షాబంధన్ , స్పీకర్‌కు రాఖీ కడుతున్న మంత్రి సునిత

సమస్యలపై ముప్పేట దాడి

- చంద్రబాబు ఉక్కిరి బిక్కిరి?
- రాజుకొంటున్న కాపు రిజర్వేషన్ల సమస్య
- మరో వైపు బీసీల ఆగ్రహం
- గాడి తప్పుతున్న మంత్రులు, ఎంపీలు,ఎమ్మెల్యేలు
- టీడీపీ నేతల నిర్వాకాలపై ప్రతిపక్షాల ఎదురుదాడి
- తెరపైకి వస్తున్న ఏపీకి ప్రత్యేక హోదా అంశం
- ముంచుకొస్తున్న మేనిఫెస్టో హామీల అమలు డిమాండ్
- తరుముకొస్తున్న విశాఖలో రైల్వే ప్రత్యేక జోన్ సమస్య
- టెన్షన్ పెడుతున్న నంద్యాల ఉప ఎన్నికల్లో విజయం
- పలు సమస్యలతో సీఎం సతమతం?

హైదరాబాద్, మేజర్‌న్యూస్: ఎంతటి క్లిష్టపరిస్థితులనైనా సరే వ్యూహాలు వేసి ఎదుర్కొనే రాజకీయ ఉద్దండుడిగా పేరొందిన టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడికి ప్రస్తుత పరిణామాలు ఉక్కిరి...బిక్కిరి చేస్తున్నాయా...? ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలతోపాటు తన ప్రభుత్వంలోని మంత్రులు, తన సొంత పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల వైఖరి ఆయన్ని ఈ పరిస్థితికి గురిచేస్తోందా అంటే అవుననే అంటున్నాయి రాజకీయ వర్గాలు. కర్ణుడి చావుకు సవాలచ్చ కారణాలు అన్నట్లుగా ఎప్పుడూ తన రాజకీయ చతురతతో ప్రత్యర్థులను చిత్తుచేసే చంద్రబాబుకు ప్రస్తుతం పరిణామాలు కాస్త ఇబ్బందికరంగా మారుతున్నాయన్న చర్చ ఆయన సొంత పార్టీ టీడీపీలోనూ కొనసాగుతోంది. మరీ ముఖ్యంగా కాపు రిజర్వేషన్ల సమస్య చంద్రబాబుకు పెద్ద సవాల్‌గా మారిందని చెప్పవచ్చు. ఎన్నికల సమయంలో హామీ ఇచ్చినప్పుడు కనిపించని వ్యతిరేకత ఈ కాపు రిజర్వేషన్ల విషయంలో ఇప్పుడు ప్రత్యక్షమవడం చంద్రబాబుకు కొంత ఇబ్బందికర వాతావరణ తెచ్చిపెట్టిందని చెప్పవచ్చు. తక్షణం కాపు రిజర్వేషన్లను అమలు చేయాలని ఆ వర్గ నేత ముద్రగడ పద్మనాభం డిమాండ్ చేస్తున్నారు. తునిలో నిర్వహించిన సభతో ముద్రగడ పద్మనాభం టీడీపీకి సవాల్ విసరడంతోపాటు మళ్లీ ఆయన




పాదయాత్రకు సిద్ధమై ప్రభుత్వాన్ని ఇరకాటంలోకి నెడుతున్నారు. మరోవైపు ఈ కాపు రిజర్వేషన్లను అమలుచేస్తే తమ ఆగ్రహాన్ని చవిచూడాల్సి వస్తుందని బీసీ సంఘాలు టీడీపీ సర్కార్‌ను హెచ్చరిస్తున్నాయి. ఇంకోవైపు ఏపీకి ప్రత్యేక హోదా అంశంపై వైసీపీతోపాటు పవన్ కళ్యాణ్ గళం ఎత్తడంతో మున్ముందు ఈ అంశం సెంటిమెంటుగా పరిణమించే అవకాశాలు లేకపోలేదని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. ఇదే జరిగితే ఏపీకి ప్రత్యేక హోదా బదులు ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీని స్వాగతించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి ఇది ఇబ్బందికర పరిణామంగా మారవచ్చు. మరోవైపు ఉత్తరాధిన బలంగా ఉన్న టీడీపీకి అక్కడి సమస్యలు పలు సవాళ్లు విసురుతున్నాయి. రాష్ట్ర విభజన బిల్లులో విశాఖకు ప్రత్యేక రైల్వే జోన్ అంశం ఉంది. దీనిని ఇంతవరకు కేంద్రం అమలు చేయలేదు. దీనిపై టీడీపీ సర్కార్ కూడా పెద్దగా పోరాడలేదు. ఇదే సందర్భంలో విశాఖలో పలు ప్రాంతాలలో సాగుతున్న భూ దందా వెనక రాష్ట్ర కేబినేట్‌లోని పలువురి హస్తం ఉందన్న విమర్శలున్నాయి. ఈ పరిణామాలన్నీ ప్రస్తుతం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిని ఉక్కిరి...బిక్కిరికి గురిచేస్తున్నాయని చెప్పవచ్చు.

ఈ సవాళ్లే...ఎన్నికల్లో శాపంగా మారుతాయా....?

కర్ణుడి చావుకు సవాలచ్చ కారణాలన్నట్లుగా రాష్ట్రంలో నెలకొన్న ప్రస్తుత పరిణామాలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధిగమించకపోతే మాత్రం టీడీపీ వచ్చే ఎన్నికల్లో ఇవే శాపంగా మారే ప్రమాదం లేకపోలేదని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. కాపు రిజర్వేషన్ల అంశం మున్ముందు టీడీపీకి పెద్ద సవాల్‌గా మారే అవకాశముంది. టీడీపీ ఆవిర్భావం నుంచి బీసీలు ఆ పార్టీ వెంట నడిచారు. కానీ కాపు రిజర్వేషన్ల అంశంతో బీసీలు టీడీపీ వెంటనడుస్తారా లేక దూరమవుతారా అన్నది చర్చాంశనీయంగా మారింది. కాపు రిజర్వేషన్లను తొలినుంచి బీసీలు వ్యతిరేకిస్తున్నారు. అంతేకాకుండా తమ రిజర్వేషన్లకు భంగం కలిగించే కాపు రిజర్వేషన్లను అమలుచేస్తే తమ సత్తా ఏమిటో చూపిస్తామని ఇప్పటికే టీడీపీ సర్కార్‌కు పలు బీసీ సంఘాలు హెచ్చరికలు జారీ చేశాయి. ఇదే సందర్భంలో కాపు రిజర్వేషన్ల హామీతో ఆ వర్గం ప్రజలు గత ఎన్నికల్లో టీడీపీకి గంపగుత్తగా ఓట్లు వేశారన్నది రాజకీయ వర్గాల భావన. వచ్చే ఎన్నికల నాటికి కాపు రిజర్వేషన్లు అమలైతేనే టీడీపీకి ఆ వర్గం దగ్గరవుతుంది. లేనిపక్షంలో ముద్రగడ పద్మనాభం ప్రభావంతో వచ్చే ఎన్నికల్లో టీడీపీపై కాపుల ఆగ్రహం తప్పకా ఉంటుందని రాజకీయ వర్గాలు గుర్తుచేస్తున్నాయి. ఒక వేళ కాపు రిజర్వేషన్లను టీడీపీ సర్కార్ తీసుకొచ్చినా ఈ విషయంలో బీసీలను సముదాయించి తన దారిలోకి తెచ్చుకోవడం కూడా పెద్ద సవాలేనని చెబుతన్నారు. ఈ పరిణామాలు ప్రస్తుతం సీఎం చంద్రబాబు నాయుడికి ఉక్కిరిబిక్కిరికి గురిచేస్తున్నాయని చెప్పడంలో ఎలాంటి సందేహం అక్కర్లేదు. మరోవైపు విశాఖకు ప్రత్యేక రైల్వేజోన్ అంశం ఆ ప్రాంతంలో గట్టి సెంటిమెంటుగా మారుతోంది. గత ఎన్నికల్లో టీడీపీకి వచ్చిన ఆధిక్యమంతా ఉత్తరాంధ్రలోనే అధికం. ఈ నేపథ్యంలో కేంద్రంను అన్ని సమయాలలో సహకరించిన టీడీపీ సర్కార్ కనీసం విశాఖకు ప్రత్యేక రైల్వే జోన్‌ను సాధించుకోలేక పోయిందని ప్రతిపక్షాలు విమర్శలు మమ్మురం చేసిన విషయం కూడా తెలిసిందే. ఇదే సందర్భంలో విశాఖ చుట్టుపక్కల నున్న వేల కోట్ల విలువచేసే భూములు కబ్జాలో టీడీపీ సర్కార్‌లోని మంత్రుల హస్తం ఉందన్న ఆరోపణలను ప్రత్యర్థిపార్టీలు చేస్తున్నాయి. పలు అధికార్లపై దౌర్జన్యం చేయడం వంటి వాటిలో టీడీపీ ఎంపీలు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ పాత్రపై ఆరోపణలు ఉన్నాయి. మరోవైపు పలు పరిశ్రమల ఏర్పాటు విషయంలో పలు చోట్ల వ్యతిరేకత తీవ్రమవుతోంది. ఆక్వాఫుడ్ పరిశ్రమ ఏర్పాటుకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున్న ఉద్యమాలు సాగుతున్నాయి. మరోవైపు ఇటీవల జరిగిన గరుగపర్రు దళితుల వెలి ఘటన, ఏపీకి ప్రత్యేక హోదా అంశం ఇలా అన్ని సీఎం చంద్రబాబు నాయుడిని ఉక్కిరిబిక్కిరికి గురిచేస్తున్నాయని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి.

తెలంగాణ మెడికల్ సీట్లపై హైకోర్టు స్టే



హైదరాబాద్, మేజర్‌న్యూస్: తెలంగాణ రాష్ట్రంలో మెడికల్ కాలేజీ సీట్ల విధానంలో మార్పులపై హైకోర్టు స్టే ఇచ్చింది. కావాలనే ఫీజు స్ట్రక్చర్‌ను మార్చారని హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. రూ. 11 లక్షల నుంచి రూ. 14 లక్షలకు పెంచడం వల్ల సామాన్య విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని పిటిషనర్ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. గతంలో జారీ చేసిన జీవో130 ప్రకారం 60:40 పద్ధతిలో సీట్లు భర్తీ చేయాలని కోరారు. ఇటీవల జారీ చేసిన 115, 117, 119 జీవోలపై హైకోర్టు స్టే ఇచ్చింది.

బ్యూటీషియన్‌పై నేడు అవగాహన సదస్సు : మంత్రి జోగు రామన్న



హైదరాబాద్, మేజర్‌న్యూస్: నాయీబ్రాహ్మణులను ఆర్థకంగా బలోపేతం చేసి వారికి తగిన ప్రోత్సాహాన్ని అందిస్తామని బీసీ సంక్షేమ శాఖ మంత్రి జోగు రామన్న తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. నేడు తెలంగాణ రాష్ట్ర నాయీబ్రాహ్మణ సహకార సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో హైదరాబాద్ బేగంపేట్ ప్యాలెస్, యుఎస్ కౌంస్లేట్ దగ్గర నాయీబ్రాహ్మణ సోదర సోదరీమణుల కొరకు హేర్ స్టైల్స్, బ్యూటీషియన్ పై ఆధునాతన యంత్రాల ప్రదర్శన, డెమో నిర్వహించనున్నారు. ఉదయం 9గంటల నుంచి ప్రారంభమయ్యే ఈ ప్రదర్శనలో 5నుంచి 10మంది పూర్తి సుశిక్షుతులైన టెక్నీషియన్స్‌తో సెమినార్స్ కూడా ఏర్పాటు చేసినట్లు మంత్రి తెలిపారు. ఈ ప్రదర్శనకు రాష్ట్ర ఆర్థిక మంత్రి ఈటెల రాజేందర్ హాజరు కానున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్రంలోని ఒక్కొక్క జిల్లా నుండి వృత్తి నైపుణ్యత గల 20 మందిని, హైదరబాద్ జిల్లా నుంచి 100మందిని పంపవలసిందిగా జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారులను సూచించడం జరిగిందని మంత్రి జోగు రామన్న తెలిపారు.

సీఎం సారూ ఆరె కటికలకు ఇచ్చిన హామీ ఏమైంది?



హైదరాబాద్, మేజర్‌న్యూస్: ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో జరిగిన ఎన్నికల సందర్భంగా ఆరె కటికలకు ఇచ్చిన హామీని అమలు చేయాలని ఆరె కటిక పోరాట సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు కళ్యాణ్‌కార్ ఈశ్వర్ చౌదరి ప్రభుత్వానికి మొరపెట్టుకున్నారు. 2014లో బాన్సువాడ ఎన్నికల సభలో ఇతర రాష్ట్రలలో ఆరె కటికల సామాజిక వర్గం ఎస్సీ జాబితాలో కొనసాగుతున్న విధంగా తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే చర్యలు చేపడతామని ఆనాడు కేసీఆర్ ఇచ్చిన హామీని ఆయన గుర్తు చేశారు. టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారం చేపట్టి మూడేళ్లు గడుస్తున్నా తమ సామాజిక వర్గానికి ఎలాంటి మేలు జరగలేదన్నారు. విద్యా పరంగా, ఆర్థికంగా బలోపేతంగా లేని కారణంగా తమ సామాజిక వర్గం రాజకీయ రంగంలోకి రావడంలేదని, ఎన్నికలను ప్రభావితం చేసే స్థాయిలో తమ సామాజిక వర్గం ఏ నియోజకవర్గంలో లేక పోవడం బాధాకరమన్నారు. తెలంగాణలో 18లక్షల జనాభా కల్గిన ఆరె కటికలకు సామాజికంగా, ఆర్థికంగా బలోపేతం చేసేదిశగా చర్యలు చేపట్టాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వచ్చే సార్వత్రిక ఎన్నికలల్లో ఆరె కటిక సామాజిక వర్గానికి ఎమ్మెల్యే, ఎంపీలుగా పోటీ చేసేందుకు అవకాశం ఇవ్వాలని ఈశ్వర్ చౌదరి రాజకీయ పార్టీల నేతలకు విజ్ఞప్తి చేశారు. గత 70 ఏళ్లుగా ఓటు వేసే యంత్రాలుగానే తమ సామాజిక వర్గాన్ని చూస్తున్నాయని, ఇక నైనా తమకు రాజ్యాధికారంలో వాటా కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణలో తమ సామాజిక వర్గాన్ని విస్మరిస్తే.. ఆయా రాజకీయ పార్టీలకు తాము బుద్ధి చెప్పేందుకు సిద్దంగా ఉన్నామని ఆయన హెచ్చరించారు.

స్పీకర్ ఫార్మెట్‌లోనే రాజీనామా చేశారు

నంద్యాల, మేజర్‌న్యూస్: ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకే శిల్పా చక్రపాణిరెడ్డి తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారని ఆ పార్టీ ఎమ్మెల్యే, సీనియర్ నేత పెద్దిరెడ్డి రామచంద్రరెడ్డి స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు వైసీపీ పెద్దపీట వేస్తున్నదని తెలిపారు. శిల్పా చక్రపాణిరెడ్డి స్పీకర్ ఫార్మెట్‌లోనే తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశారని వెల్లడించారు. సోమవారం ఆయన నంద్యాలలో విలేకరులతో మాట్లాడారు. టీడీపీలో చేరిన 20మంది ఫిరాయింపు ఎమ్మెల్యేలతో ఎందుకు రాజీనామా చేయించలేదని సీఎం చంద్రబాబును పెద్దిరెడ్డి నిలదీశారు. ప్రజాస్వామ్య విలువలకు కట్టబడి పార్టీ మారిన 20 మంది ఎమ్మెల్యేలతో చంద్రబాబు రాజీనామా చేయించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ టీడీపీ ఎమ్మెల్యేలు టీఆర్ఎస్‌లో చేరితే జంతువులను కొన్నట్టు కొన్నారని చంద్రబాబు అన్నారని, మరి ఇక్కడ ఏ జంతువులను కొన్నట్టు ఈ ఎమ్మెల్యేలను కొనుగోలు చేశారని చంద్రబాబును ప్రశ్నించారు. ప్రజల మీద, ప్రజాస్వామ్యం మీద చంద్రబాబుకు నమ్మకం లేదని ఆయన దుయ్యబట్టారు. టీడీపీ నేతలు అవాకులు, చెవాకులు పేల్చుతూ ప్రజలను మభ్యపెడుతున్నారని విమర్శించారు. ఎన్నికలంటేనే టీడీపీ నేతలు భయపడుతున్నారని, ఎన్నికలు రాగానే ఆగమేఘాల మీద అభివృద్ధి పనులకు శిలా ఫలకాలు వేసి ప్రజలకు తామేదో చేసినట్టు మభ్యపెడుతున్నారని విమర్శించారు.

రెండేళ్లుగా ప్రేమ..

గర్భం దాల్చిన ప్రియురాలు

అబార్షన్ వికటించి మృతి

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: నగరంలోని వనస్థలిపురం కమలా నగర్‌లో దారుణం జరిగింది. అబార్షన్ వికటించి హారిక అనే యువతి మరణించింది. కమలానగర్‌కు చెందిన ఫొటోగ్రాఫర్ మధు, హారిక ఇద్దరూ గత కొంతకాలంగా ప్రేమించుకుంటున్నారు. హారిక ఇంజనీరింగ్ చదువుతోంది. మధు ఫొటోగ్రాఫర్‌గా పనిచేస్తుండటంతో వీరి వివాహానికి పెద్దలు ఒప్పుకోలేదు. అయితే హారిక గర్భం దాల్చడంతో స్థానికంగా ఉన్న అనూష నర్సింగ్ హోంకు తీసుకెళ్లాడు ప్రియుడు. హారిక 7నెలల గర్భిణి అని తేలింది. అబార్షన్ చేసే క్రమంలో హారికకు ఆక్సిజన్ అందక పోవడంతో ఆస్పత్రిలోనే తుదిశ్వాస విడిచింది. సమాచారం అందుకున్న మృతురాలి కుటుంబీకులు ఆస్పత్రిపై దాడికి యత్నించారు. అయితే అప్పటికే డాక్టర్ గిరిజరాణి పరారైంది. అటునుంచి నేరుగా పోలీస్‌స్టేషన్ వెళ్లి హారిక తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు డాక్టర్ గిరిజరాణిని అరెస్ట్ చేశారు. ప్రియుడు మధును సైతం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. హారిక మృతదేహాన్ని ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు.

ఓబీసీ రిజర్వేషన్లు గ్రూపులుగా వర్గీకరణ

- స్కాలర్‌షిప్స్, ఫీజుల రీయింబర్స్‌మెంట్‌కు కేంద్ర బడ్జెట్
- బీసీ నేతలకు కేంద్రమంత్రి రాందాస్ అథ్వాలే హామీ

హైదరాబాద్, మేజర్‌న్యూస్: కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న ఓబీసీ రిజర్వేషన్లను నాలుగు, లేదా ఆరు గ్రూపులుగా విభజించడానికి కేంద్ర ప్రభుత్వం సుముఖంగా ఉందని కేంద్ర సామాజిక న్యాయశాఖ సహాయ మంత్రి రాందాసు అథవాలే స్పష్టం చేశారు. సోమవారం జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య నేతృత్వంలోని పలువురు బీసీ నేతలు గుజ్జ కృష్ణ, గుజ్జ రమేష్, నీల వెంకటేశ్, కృష్ణుడు, అభిలాష్ యాదవ్, మల్లేష్ యాదవ్, శారదాగౌడ్, లక్ష్మీ, భూపేష్ సాగర్, లక్ష్మీ తదితరులు ఢిల్లీలోని మంత్రి నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ గ్రూపులుగా లేక పోవడం వల్ల ఓబీసీ జాబితాలోని అత్యంత వెనుకబడిన కులాలకు సివిల్ సర్వీస్, బ్యాంకింగ్, రైల్వే, రక్షణ శాఖలోని ఉద్యోగాలలో అన్యాయం జరుగుతుందన్నారు. తెలుగు రాష్ట్రాలు అమలు చేస్తున్న విధంగా ఫీజులరీయింబర్స్‌మెంట్ పథకాన్ని పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్ పథకాన్ని అమలుచేయాలని, కేంద్ర ప్రభుత్వ శాఖలలోని ఖాళీ ఉద్యోగాలను భర్తీ చేయాలని కోరారు. బీసీలకు సామాజిక భద్రత కల్పించడానికి ఎస్సీ, ఎస్టీ ఆక్ట్ మాదిరిగా బీసీ ఆక్ట్‌ను అమలు చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్ పథకానికి బడ్జెట్ పెంచి ఎస్సీ, ఎస్టీలకు ఇస్తున్న మాదిరిగా 80శాతం గ్రాంటు ఇవ్వాలనే అంశాలను పరిశీలిస్తున్నామని కేంద్ర మంత్రి బీసీ నేతలకు హామీ ఇచ్చారు. అనంతరం కేంద్ర హోంశాఖ సహాయమంత్రి హన్స్‌రాజ్ గంగారామ్ తాహీర్‌తో భేటీ అయ్యారు. ఈ పార్లమెంటు సమావేశాలల్లోనే జాతీయ బీసీ కమిషన్ బిల్లు రెండు సభలల్లో ఆమోదం పొందేవిధంగా చర్యలు తీసుకుంటున్నామని కేంద్రమంత్రి తెలిపారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ జాతీయ బీసీ కమిషన్‌కు రాజ్యాంగబద్ధమైన హోదా కల్పిస్తేనే ఓర్వలేని రాజకీయ పార్టీలు భవిష్యత్తులో అసెంబ్లీ-పార్లమెంటు ఎన్నికలలో బీసీలకు 50శాతం రిజర్వేషన్లు కల్పించే అంశంపై ఏం సహకరిస్తారని మండి పడ్డారు.



దేశంలోనే ప్రముఖ ఉపాధి శిక్షణ కేంద్రంగా

రామానందనుతీర్థ తీర్చిదిద్దుతాం

- చేనేతకు చేయూతనందిస్తున్నాం
- రామానందతీర్థ గ్రామీణాభివృద్ధి సంస్థలో అధికారులతో మంత్రి సమీక్ష
- జాతీయ చేనేత దినోత్సవ ర్యాలీలో మంత్రులు జూపల్లి, జగదీశ్‌రెడ్డి

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: దేశంలోనే ప్రముఖ ఉపాధి శిక్షణ కేంద్రంగా రామానందతీర్థ గ్రామీణాభివృద్ధిసంస్థను తీర్చిదిద్దుతామని పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. చేనేత రంగానికి అన్ని విధాల ప్రోత్సహం ఇస్తూ...నేతన్నలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని యాదాద్రి జిల్లా భూదాన్ పోచంపల్లిలో సోమవారం జరిగిన చేనేత ర్యాలీలో మంత్రులు జూపల్లి కృష్ణారావు, జగదీశ్వర్‌రెడ్డి, ఎంపీ బూర నర్సయ్యగౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ... చేనేత రంగాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందన్నారు. పనిముట్లు, నూలు, రంగులను రాయితీపై నేతన్నలకు అందజేస్తున్నామన్నారు. అంతే కాకుండా నేతన్నలు నేసిన వస్త్రాలను ప్రభుత్వమే కొనుగోలు చేస్తూ ప్రోత్సహిస్తోందన్నారు. వారంలో ఒకరోజు ప్రతి ఒక్కరూ చేనేతవస్త్రాలను ధరించి...వారికి ప్రోత్సాహమిచ్చేలా తమ ప్రభుత్వం పిలుపునిచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. ప్రజల్లోనూ చేనేతను ప్రోత్సహించాలన్న ఆలోచన రావడం అభినందనీయమన్నారు. చేనేత కార్మికులకు ఫించన్ కూడా అందజేస్తున్నామని... బడ్జెట్లోనూ చేనేత రంగానికి రూ. 1283 కోట్లు కేటాయించినట్లు మంత్రి జూపల్లి గుర్తు చేశారు. మంత్రి జగదీశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ చేనేత సహకార సంఘాలకు ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందన్నారు. చేత కార్మికులు నేసిన చీరలను కొనుగోలు చేసి...బతుకమ్మ పండుగకు మహిళలకు ఇచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. అంతకు ముందు కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి మంత్రులు నివాళులు అర్పించారు. భూదాన్ పోచంపల్లిలో మొక్కలు నాటి హరితహారం కార్యక్రమాన్ని మంత్రులు నిర్వహించారు. రాష్ట్రంలోని పచ్చదనాన్ని 33 శాతానికి వనాలు పెంచే లక్ష్యంతో చేపట్టిన హరితహారంలో ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా పాల్గొనాలని మంత్రులు పిలుపునిచ్చారు. నేడు నాటుతున్న మొక్కలే రేపటి పర్యావరణ సమతుల్యానికి మెట్లుగా మారుతాయన్నారు. చిన్నప్పటినుండే విద్యార్థుల్లోనూ మొక్కలు నాటాలనే ఆలోచనకు హరితహారం దోహదపడుతుందన్నారు.అనంతరం రామానంద తీర్థ గ్రామీణాభివృద్ధిసంస్థలో అధికారులతో మంత్రి జూపల్లి కృష్ణారావ సమీక్ష సమావేశం నిర్వహించారు. శిక్షణ పొందుతున్న యువతతో మంత్రి జూపల్లి ముఖాముఖి మాట్లాడారు. దేశంలోనే ప్రముఖ ఉపాది కల్పన కేంద్రంగా స్వామి రామనంద తీర్థ గ్రామీణ సంస్థను తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం మూడు నెలల కాలవ్యవదిలో 300 మందికి శిక్షణ ఇస్తున్న ఈ సంస్థలో 1000 మందికి శిక్షణ ఇచ్చేలా సౌకర్యాలు కల్పించి అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. అంతర్జాతీయ సంస్థలు కూడా తమ శాఖలను తెలంగాణాలో ఏర్పాటు చేసేందుకు ఆసక్తి చూపుతున్నాయని... వారికి అవసరమయ్యే మానవ వనరులను తయారు చేసేందుకు ఇలాంటి శిక్షణ కేంద్రాలు ఎంతైనా దోహదం చేస్తాయన్నారు. వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకుంటే ఉపాధి అవకాశాలకు తెలంగాణాలో ఏమాత్రం కొదవ లేదన్నారు. సమావేశంలో ఎంపీ బూర నర్సయ్యగౌడ్, ఎమ్మెల్సీ క్రిష్టారెడ్డి, ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ బాలూ నాయక్ , కలెక్టర్ అనితా రాంచంద్రన్ తదితరులు పాల్గొన్నారు.



ప్రత్యేక దర్శనం టిక్కెట్ల జారీ

తిరుమల,సూర్యప్రతినిధి: తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామివారి ప్రత్యేక ప్రవేశ దర్శనం టిక్కెట్లు ఇకపై 120 రోజులు ముందుగానే అందుబాటులోకి రానున్నాయి. సోమవారం ఉదయం 11 గంటల నుంచి ఆన్‌లైన్‌లో టిక్కెట్లు అందుబాటులో ఉంచాలని తిరుమల జేఈవో శ్రీనివాసరాజు ఆదేశించారు. రూ.300 టిక్కెట్లు ఎప్పటికప్పుడు సకాలంలో విడుదల చేయకపోవడంపై సంబంధిత అధికారులను ప్రశ్నించడంతో పాటు వివరణ కోరారు. దస్త్రం కదలిక ఆలస్యంతో టిక్కెట్లు విడుదల కాలేదని తెలుసుకొని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

సంపాదకీయం

editpage@suryaa.com

“సుమారు నూట ఇరవై రెండు సంవత్సరాల వృద్ధ కాంగ్రెస్ పార్టీ ప్రస్తు తం సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నది. కాంగ్రెస్ ఎన్నికలలో వరుస పరాజయాలతో సతమతం అవుతోంది. గత సార్వత్రిక ఎన్నికలలోనే కాకుండా ఆ తరువాత జరిగిన కొన్ని రాష్ట్రాల శాసనసభల ఎన్నికలలో కూడా కాంగ్రెస్‌కు అదృష్టం కలసి రాలేదు. క్రితం నెల రాష్ట్రపతి పదవికి జరిగిన ఎన్నికలో తన నేతృత్వంలో ప్రతిపక్షాల ఉమ్మడి అభ్యర్థిగా నిలబెట్టిన మీరా కుమార్ అధికార జాతీయ ప్రజాస్వామ్య కూటమి (ఎన్‌డిఎ) అభ్యర్థి రామ్ నాథ్ కోవింద్ చేతిలో ఓటమి చవి చూశారు. అంతకు ముందు బీహార్ గవర్నర్‌గా వ్యవహరించిన కోవింద్ దళితుడు కావడంతో కాంగ్రెస్ కూడా బీహార్‌కు చెందిన దళిత నేత మీరా కుమార్‌ను అభ్యర్థిగా బరిలోకి దింపింది. కాని కాంగ్రెస్ వేసిన ఎత్తు బెడిసికొట్టింది. తాజాగా సిపిఐ (ఎం) ప్రేరణతో కాంగ్రెస్ గాంధీజీ మనుమడు గోపాలకృష్ణ గాంధీని ఉప రాష్ట్రపతి ఎన్నికలో ఉమ్మడి అభ్యర్థిగా నిలిపింది. ఈ ఎన్నికలో కూడా అదే ఫలితం ఎదురైంది కాంగ్రెస్‌కు. ఉప రాష్ట్రపతి ఎన్నికలో ప్రతిపక్షం అభ్యర్థి పరాజయంతో అధికారం కోసం పెనగులాటలో కాంగ్రెస్ మరొక ఎదురుదెబ్బ తిన్నది.”

కాంగ్రెస్‌కు అస్తిత్వ సంక్షోభం

సుమారు నూట ఇరవై రెండు సంవత్సరాల వృద్ధ కాంగ్రెస్ పార్టీ ప్రస్తుతం సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నది. కాంగ్రెస్ ఎన్నికలలో వరుస పరాజయాలతో సతమతం అవుతోంది. గత సార్వత్రిక ఎన్నికలలోనే కాకుండా ఆ తరువాత జరిగిన కొన్ని రాష్ట్రాల శాసనసభల ఎన్నికలలో కూడా కాంగ్రెస్‌కు అదృష్టం కలసి రాలేదు. క్రితం నెల రాష్ట్రపతి పదవికి జరిగిన ఎన్నికలో తన నేతృత్వంలో ప్రతిపక్షాల ఉమ్మడి అభ్యర్థిగా నిలబెట్టిన మీరా కుమార్ అధికార జాతీయ ప్రజాస్వామ్య కూటమి (ఎన్‌డిఎ) అభ్యర్థి రామ్ నాథ్ కోవింద్ చేతిలో ఓటమి చవి చూశారు. అంతకు ముందు బీహార్ గవర్నర్‌గా వ్యవహరించిన కోవింద్ దళితుడు కావడంతో కాంగ్రెస్ కూడా బీహార్‌కు చెందిన దళిత నేత మీరా కుమార్‌ను అభ్యర్థిగా బరిలోకి దింపింది. కాని కాంగ్రెస్ వేసిన ఎత్తు బెడిసికొట్టింది. తాజాగా సిపిఐ (ఎం) ప్రేరణతో కాంగ్రెస్ గాంధీజీ మనుమడు గోపాలకృష్ణ గాంధీని ఉప రాష్ట్రపతి ఎన్నికలో ఉమ్మడి అభ్యర్థిగా నిలిపింది. ఈ ఎన్నికలో కూడా అదే ఫలితం ఎదురైంది కాంగ్రెస్‌కు. ఉప రాష్ట్రపతి ఎన్నికలో ప్రతిపక్షం అభ్యర్థి పరాజయంతో అధికారం కోసం పెనగులాటలో కాంగ్రెస్ మరొక ఎదురుదెబ్బ తిన్నది. దీనితో యుపిఎ ప్రభుత్వం ఉన్న పది సంవత్సరాలలో తనకు అనుకూలంగా పటిష్ఠం చేసుకున్న అధికార పీఠం నుంచి పార్టీ పూర్తిగా నిష్క్రమించినట్లు అయింది. దేశంలోని అత్యున్నత రాజ్యాంగ పదవులైన రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి పీఠాధిపతులు కోవింద్, వెంకయ్య నాయుడు ఇద్దరూ బిజెపి నుంచి వచ్చినవారే. వరుసగా రెండు టెర్మ్‌లు ఈ రెండు పదవులను కాంగ్రెస్ నామినీలే అధిష్ఠించిన విషయం విదితమే. ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ 2014 లోక్‌సభ ఎన్నికలలో ఘోర పరాజయం పొందిన తరువాత ఈ ఫలితం తప్పదని గ్రహించినప్పటికీ తత్ప్రభావం శనివారం ఎన్నిక పిమ్మట కనిపించసాగింది. అత్యున్నత రాజ్యాంగ పదవులన్నిటిలో స్థానం హుళక్కి కావడం పార్టీ నైతిక స్థైర్యాన్ని నీరు కార్చడంతో పాటు ఉప రాష్ట్రపతి ఎన్నిక ఫలితం మరొక విధంగా నష్టాన్ని కూడా సూచిస్తోంది. ప్రతిపక్షానికి, కాంగ్రెస్‌కు రాజకీయంగా బలాన్ని ఇస్తున్న ఆధారాన్ని అంటే రాజ్యసభలో ఆధిక్యాన్ని కూడా హరించింది. ఎగువ సభలో తమకు ఉన్న బలాధిక్యం కారణంగా ప్రతిపక్షం ప్రభుత్వానికి ఊపిరి సలపనివ్వకుండా చేయగలిగింది. లోక్‌సభలో సంఖ్యా బలం లేని లోటును ప్రతిపక్షం ఈవిధంగా పూడ్చుకొన్నది. అయితే, కాంగ్రెస్ శ్రేణులను మరొక అంశం బాధిస్తోంది. రాజ్యసభ చైర్మన్ కూడా అయిన ఉప రాష్ట్రపతి బిజెపి నేపథ్యం ఉన్న నేత కావడంతో సభాధ్యక్షుని నుంచి ప్రతిపక్షానికి ‘సానుకూలత’ ఉండకపోవచ్చునేదే ఆ బాధ. ఇది ప్రభుత్వాన్ని ఇరకాటంలోకి నెట్టేందుకు మూడు సంవత్సరాల పాటు తాము అనుసరించిన వ్యూహాలను ప్రతిపక్ష శిబిరం సవరించుకోవలసిన పరిస్థితిని కల్పిస్తోంది. ఎగువ సభలో ఇంత వరకు ప్రభుత్వం, ప్రతిపక్షం మధ్య సాగిన ఆట ఎలుక పిల్లి తగవును తలపించింది. రాజ్యసభలో తమకు గల సంఖ్యా బలంతో కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రతిపక్షాలు తమ ఇష్టానుసారం బిల్లులకు అడ్డుపడుతుండడంతో ప్రభుత్వం సరికొత్త వ్యూహానికి తెర తీయవలసి వచ్చింది. తమ కీలక అజెండాను ‘మనీ బిల్లు’గా ప్రభుత్వం అభివర్ణించి పంతం నెగ్గించుకున్న విషయం విదితమే. రాజ్యసభలో ఆ బిల్లులపై వోటింగ్‌ను తప్పించేందుకు బిజెపి వేసిన ఎత్తుగడ అని ప్రతిపక్షాలు ఆరోపించాయి కూడా. రాజ్యసభలో సమీకరణాలు మారిన దృష్ట్యా తమ వైఖరిని కాంగ్రెస్, ఇతర ప్రతిపక్షాలు మార్చుకోవలసిన అగత్యం ఉన్నదనాలి. ఇది ఇలా ఉండగా, మంగళవారం మూడు రాష్ట్రాల నుంచి రాజ్యసభలో ఖాళీల భర్తీకి ఎన్నికలు జరగనుండగా, వాటిలో కాంగ్రెస్‌కు అత్యంత కీలకమైనది గుజరాత్. పార్టీ అధినేత్రి సోనియా గాంధికి రాజకీయ సలహాదారు అయిన అహ్మద్ పటేల్ గుజరాత్ నుంచి మూడవ సారి రాజ్యసభకు పోటీ చేస్తున్నారు. ఇప్పుడు అహ్మద్ పటేల్ విజయంపై ఉత్కంఠ నెలకొంది. గుజరాత్ నుంచి ముగ్గురు అభ్యర్థులు ఎన్నిక కానుండగా తగినంత సంఖ్యా బలం ఉండడంతో బిజెపి నుంచి అమిత్ షా, స్మృతీ ఇరానీ సులభంగా విజయం సాధించనున్నారు. మూడవ అభ్యర్థిగా అహ్మద్ పటేల్ ఎన్నికపై కాంగ్రెస్‌లో కలవరం వ్యక్తమవుతున్నది. ఇద్దరు సభ్యులు ఉన్న ఎన్‌సిపి మద్దతుపై ధీమాగా ఉన్న కాంగ్రెస్‌కు వారిలో ఒకరు షాక్ ఇచ్చే ప్రకటన చేశారు. బిజెపి అభ్యర్థికి వోటు వేయవలసిందిగా తమను పార్టీ కోరిందని ఎన్‌సిపి ఎమ్మెల్యే ఒకరు చెప్పారు. తాము బిజెపి అభ్యర్థి బల్వంత్‌సిన్హ్ రాజ్‌పుత్‌కు వోటు వేస్తామని ఆయన తెలిపారు. కాంగ్రెస్ నుంచి రాజీనామా చేసి, బిజెపిలో చేరిన ఆరుగురు ఎమ్మెల్యేలలో ఒకరు రాజ్‌పుత్. సీనియర్ నేత శంకర్‌సిన్హ్ వాఘేలా మద్దతుదారులు రాజీనామా చేయడంతో కాంగ్రెస్ శిబిరంలో ప్రస్తుతం 44 మంది ఎమ్మెల్యేలే ఉన్నారు. ఆ 44 మంది ఎమ్మెల్యేలను రక్షించుకోవడానికి కాంగ్రెస్ బెంగళూరు సమీపంలోని రిసార్ట్‌లో శిబిరంలో ఉంచి సోమవారం స్వరాష్ట్రానికి తిరిగి తీసుకువచ్చింది. అంతే కాదు. మళ్లీ వారిని ఆనంద్ సమీపంలో ఒక రిసార్ట్‌కు తరలించింది. అంటే వారిలో ఎవరైనా బిజెపి వైపు తిరుగుతారేమోనని కాంగ్రెస్ భయపడిందనుకోవాలి. అహ్మద్ పటేల్ గెలవాలంటే ఆ పార్టీకి 45 మంది ఎమ్మెల్యేల మద్దతు అవసరం. మరొక వైపు పార్టీ ఎమ్మెల్యేలు కొందరు ప్రత్యర్థికి వోటు వేస్తారనే వార్తలూ కాంగ్రెస్ క్యాంప్‌లో కలకలం రేపుతున్నాయి. మరి రాజకీయ వ్యూహాల్లో ఆరితేరిన పటేల్ గెలుపు కోసం ఎలాంటి కసరత్తు చేస్తారన్నది ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది.

మరొక వైపు కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ కేంద్ర మంత్రి జైరామ్ రమేష్ ఏకంగా పార్టీ పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేయడం గమనార్హం. ఒక వార్తా సంస్థకు ఇంటర్వ్యూ ఇచ్చిన రమేష్ జాతీయ కాంగ్రెస్ పార్టీ తీవ్ర అస్తిత్వ సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని చెప్పారు. 1996 నుంచి 2004 మధ్య కాంగ్రెస్ అధికారంలో లేనప్పుడు పార్టీకి వోట్ల సంక్షోభం ఉండేదని, అలాగే 1977లో ఎమర్జెన్సీ తరువాతి ఎన్నికల్లో కాంగ్రెస్ వోట్ల సంక్షోభాన్ని ఎదుర్కొన్నదని రమేశ్ వివరించారు. కానీ ఇప్పుడు ఉన్నది వోట్ల సంక్షోభం కాదని, అస్తిత్వ సంక్షోభమని ఆయన వాల్యఖ్యానించారు. ‘భారత ప్రజలు మారిపోయారు. పాత సూక్తులు, విధానాలు వారికి నచ్చడం లేదు. అందుకే వారికి తగినట్లుగా కాంగ్రెస్ పార్టీ కూడా మారాలి’ అని రమేష్ అన్నారు. గాంధీలకు సన్నిహితునిగా పరిగణన పొందుతున్న రమేష్ అభిప్రాయాలను వారు పట్టించుకుంటే పార్టీకి మేలు జరుగుతుంది.

నాయకులల్లో హుందాతనమెక్కడ?



కంచర్ల శ్రీనివాస్

- నా కొడుకులంటూ ఒకరు
- కాల్చిచంపండంటూ మరొకరు
- రెచ్చగొట్టడమే పరిపాలన కాదు
- అధికార పక్షం, ప్రతిపక్షం సంయమనం పాటించాలి
- ఆవేశంకాదు, ఆలోచన, ఆచరణ కావాలి

ఎన్నికల విధానం ప్రజాస్వమిక పాలన ఇప్పుడే మొదలవలేదు.. కేంద్రంలో రాష్ట్రాల్లో ఇంతకు ముందు కూడా అధికార ప్రతిపక్షాలు ఏర్పడ్డాయ్.. గెలుచుకున్న సీట్లను బట్టి వాటి బలాలు ఆధార పడ్డాయ్‌కానీ అధికారంలో ఉన్న ముఖ్యమంత్రిని ప్రతిపక్షనేత, ప్రతిపక్ష నేతలను ముఖ్యమంత్రి ఇంత దారుణంగా తిట్టుకున్న సందర్భం లేదు. నాయకుడు నలుగురికీ ఆదర్శంగా ఉండాలి ఆవేశంలో ఆచరణగా కాదు. జనాన్ని శాంతి పథాన నడిపించాలి కానీ పరుష పదాలలో పరుగెత్తించ కూడదు. నాయకుడేం మాట్లాడినా ప్రజాస్వామ్య యుతంగానే కానీ అప్రజాస్వామికం ఎప్పటికీ కాకూడదు..ఎదుటి వాడి బీపీ నీ సెల్ ఫోన్ వాల్యూం కాదు నీ ఇష్టమొచ్చినట్టు రేపటానికి..

రెండు తెలుగు రాష్ట్రాల్లో ఒకరోజు తేడాతో ఇరువురు ప్రముఖ నేతలు మాట్లాడిన ఆవేశ ధోరణి ఇపుడు హాట్ టాపిక్.. తనను అధికారం నుండి దింపేసేందుకు ప్రతిపక్షాలు కుట్రకు పాల్పడుతున్నాయని అందులో బాగంగానే పరిపాలనా పరంగా తన ప్రతి చర్యనూ తప్పు పడుతూ అడ్డుతగులుతున్నాయని ఒక నేత తన అక్కసును వెళ్ళగక్కిన తీరు.. అధికారం లోకి వచ్చేందుకు మరొక నేత ప్రస్తుత ప్రభుత్వాధినేతపై ఆవేశం చూపిన వాఖ్యలు తీవ్ర చర్చానీయాంశాలయ్యాయి..నాయకుడు అధికార పక్షమైనా ప్రతిపక్షమైనా మాటతీరు హుందాగా ఉండాలి కానీ మొన్న అటు మొన్న నేతల నోటి వెంట వెలువడిన వాఖ్యలు ఆస్థాయిలో లేకపోవటం బాధాకరం..'నా కొడుకులు ఇన్నాళ్ళు ఎక్కడున్నరు' అని ఒకరు.. 'కాల్చి చంపండి' అని ఒకరు..

డైలాగులు సినెమాల్లోనే బావుంటాయ్ ఎందుకంటే ఎవరి జీవితమూ సినెమాకాదు.. ప్రపంచం రంగస్థలం ప్రతి జీవితం నాటకమని షేక్స్ పియర్ అన్నప్పటికీ ఆ ఉద్దేశ్యం వేరే.. అసలు ఆ మాటకొస్తే ఇప్పటి సినెమాల్లో హీరో క్యారెక్టర్లు కూడా ఏమాత్రం హుందాగా ఉండటం లేదు.. ఏ బ్యాంకాక్ లోనో తయారైన మత్తు కథలు కదా హీరో క్యారెక్టర్లు వీధి రౌడీల్లానే మాట్లాడతాయ్.. అచ్చం ఆ మాటలకు మూలమైన మత్తు లాగే సినెమాల్లో డైలాగులు ఆ కాసేపు కిక్కు కలిగించినా వాస్తవ ప్రపంచం వేరేగా ఉంటుంది.. హాలు గేటు దాటి రాగానే మన నిజజీవితంలోకి ప్రవేశిస్తాం.. హీరో క్యారెక్టర్ ప్రభావం ఇంకా అంతకు మించి ఉండటానికి అప్పటి వరకూ గడిపిన సినెమా హాలు మద్యం



దుకాణం కాదు అదే మత్తు మరికొన్ని గంటలు మనతో కొనసాగటానికి..

సినెమాలో ఎంత రెచ్చ గొట్టే డైలాగులు చెపితే అంతగా యువ ప్రేక్షకులను అలరిస్తాయి..నాయకుడు యువకుడైనా మాజీ యువకుడైనా రెచ్చిపోయి మాట్లాడటం అప్రజాస్వామికమే తప్ప హర్షణీయం ఎంత మాత్రం కాదు..

మనం ఇప్పటివరకూ ఎవరి వాఖ్యలపై చర్చించుకుంటున్నామో అందరికీ అవగతమయ్యే ఉంటుంది..ఎందుకంటే వారు వాడిన పదజాలం అటువంటిది..

నేను పేర్లు చెప్పినా లేక పోయినా వాళ్ళ పేర్లు అందరికీ తెలుసు.. ఒక రాజకీయ పార్టీకి అధ్యక్షుడు కూడా అయినటువంటి ముఖ్య మంత్రి తన ప్రత్యర్థులను పదునైన విమర్శలతో చీల్చి చెండాడటంలో తప్పులేదు రాజకీయ వ్యూహంలో అదీ ఒక భాగమే కావొచ్చు.. కేవలం ప్రతిపక్షాలు చీటికీ మాటికీ అడ్డుతగులుతుండటం వల్లనే తాను ఆశించిన అభివృద్ధి సాధించలేక పోతున్నానన్న నెపం వారిపై నెట్టేయొచ్చు.. ఈ తరహా ఎదురుదాడి మనం గతం నుండి చూస్తున్నదే కానీ.. అందుకు భిన్నంగా నోటి దురుసుతో అహంభావ వాఖ్యలు చేయటం రాజ్యాంగ విరుద్ధమే. ప్రతి పక్షాలతో పచ్చ గడ్డి భగ్గుమనేంత బద్ధవైరం ఉన్నాసరే ' నా కొడుకులు' అనే తిట్టు ఇంతకు ముందు ఏ ముఖ్య మంత్రి ప్రయోగించిన దాఖలా లేదు.

భుజాన సంచి చేత జెండాతో రాత్రనకా పగలనకా ఎర్ర సూర్యులు కాగడాలై వెలిగేది ప్రజాపోరాట ఇంధనాలతోనే..

కమ్యునిస్టుల పని తీరుకు ప్రామాణికం ఓట్లూ సీట్లు కాదు చేపట్టిన ప్రజా ఉద్యమాలు సాధించిన పరిష్కారాలు ..ఒక ఉద్యమ పార్టీని నడిపిన నేత కమ్యునిస్టుల ఆందోళనను ఆ కోణంలోనే చూడాలి తప్ప అభివృద్ధి నిరోధకులుగా పరిగణించకూడదు..

కాబోయే సీఎం నేనేనని బలంగా విశ్వసిస్తున్న యువనేత ఒక ముఖ్య మంత్రిని అనరాని మాట అనటం పట్ల కూడా రాజకీయాలకు అతీతంగా నిరసన వ్యక్తం అవుతోంది. రాబోయే ప్రభుత్వం తనదేనని ఎంత గట్టిగా నమ్ముతున్నారో తదనుగుణంగా మరొక ప్రతిపక్షం కూడా ఏర్పాటవుతుందన్న వాస్తవం గ్రహించాలి రేపు వారూ తన పట్ల ఇదే తీరు వైఖరి అవలంబించేందుకు తానే దారి చూపుతున్న విషయమూ గుర్తెరగాలి..

సభల్లో తమ ప్రసంగాలకు , సందేశాలకు జనం పులకించి పోవాలి సమ్మతమే కానీ అందుకు రెచ్చగొట్టె వాఖ్యలు సమర్ధనీయం కాదు..

సభలంటే సంక్రాంతి కోళ్ళ పందాలు కాదు కసిగా కాలు దువ్వటానికి చావో రేవో తేల్చుకునేలా రెచ్చగొట్టటానికి.. సభలంటే చైతన్య ప్రభోదాలు విముక్తి మార్గాలు స్వాతంత్ర సమపార్జనా దిశానిర్దేశ క్షేత్రాలు...అందుకే సభలంటే ప్రజలకు ఎనలేని ఆసక్తి పిలుపివ్వగానే పరుగెత్తుకొచ్చే అనురక్తి.. జనం గౌరవాన్ని కాపాడాలంటే నాయకులు హుందాగా మాట్లాడాల్సిందే.

వెతల పాలవుతున్న నేతన్న

మాడిశెట్టి శివశంకరయ్య :9849678140

- చేనేత వెతలు పట్టవా ?
- కార్పొరేషన్ ఏర్పాటు ఎప్పుడు?
- చేనేత కులాల జనాభా ఏపిలో 15 శాతం
- వ్యవసాయం తరువాత చేనేతే ప్రధానం
- రాజకీయ పదవుల్లో వాటా ఇవ్వాలి

పాలకులు చేనేతల గురించి ఆలోచించాల్సిన సమయం వచ్చింది. ప్రతిపక్షం చేనేత బాగు కోసం మాట్లాడాల్సిన తరుణం ఆసన్నమైంది. పాలకులైన, ప్రతి˘ఎక్షమైన రాష్ట్రంలో అతిపెద్ద జన సమూహం సమస్యలను పట్టించుకోవా...? ఎన్నికల్లో మా ఓట్లు కావాల్సిన పాలకులు... ఎన్నికల య్యాక మాత్రం బోడి మల్లన్న చందంగా నేతన్న జీవితాలను మాత్రం పట్టించుకోవడం లేదు. చేనేత కులాలకు కావాల్సింది ఏంటన్నదానిపై ఇప్పుడు ప్రభుత్వం అడుగులు వేయాలని, ఆలోచించాలని చెప్పడం దారుణం... అంతకంటే విడ్డూరం మరోటి ఉండదు. ఆంధ్రప్రదేశ్ లో 18 చేనేత కులాలు ఉన్నాయ్. వీటి జనాభా 15 నుంచి 20 శాతం వరకు ఉంది. రాష్ట్రంలో వ్యవసాయం తర్వాత అత్యధిక మందికి జీవనాధారం కల్పిస్తోంది చేనేత. చేనేత కులాలన్నీ... చేనేత, అను బంధ రంగాలపై ఆధారపడి జీవిస్తున్నాయి. వీరందరికి అటు ప్రభుత్వంగానీ, ఇటు ప్రభుత్వరంగ సంస్థలు గానీ ఎలాంటి చేయూత ఇవ్వకపోవడంతో తల్ల డిల్లిపోతున్నాయ్. ఎన్నికల హామీలను ఇవ్వడం, మరచిపోవడం రాజకీయ పార్టీ లకు కామనైపోయింది. ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో తాజాగా 2019లో జరగనున్న ఎన్నికలు చేనేత కులాల ప్రజల భవిష్యత్ ను నిర్దేశించే విధంగా జరగాలి. అంటే చేనేత కులాలకున్న సమస్యలపై అధికార ప్రతిపక్ష నేతలు దృష్టి పెట్టి ఎన్నికల మానిఫెస్టోలో పెట్టే విధంగా కులాల మధ్య ఐఖ్యత సాధించాలి. పోరాటబావుటా ఎగరెయ్యాలి. ఇటీవల ముఖ్యమంత్రి చేనేతకు కార్పోరేషన్ కావాలంటే... అందరూ కార్పోరేషన్ అని అడుగుతున్నారు. అందరికీ ఇవ్వడం కుదరదని వారు చెప్పడం జరిగింది. అయితే వాస్తవ దృక్కోణంలో ఆలోచించ కపోవడం వల్ల ఇలాంటి అభిప్రాయం వ్యక్తమైందని మేం భావిస్తున్నాం. కేవలం నలుగురికి పింఛన్లు ఇచ్చి... చేతులు దులుపుకుంటూ ప్రభుత్వాలు టైమ్‌పాస్ చేస్తున్నాయ్. చెప్పే మాటలకు చేసే చేతలకు పొంతనే లేకుండా పోతోంది.

నంద్యాల ఉప ఎన్నికల సందర్భంగా ఒక్క నియోజకవర్గ ప్రజల కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ. 1300 కోట్ల రూపాయల ప్రాజెక్టులను కేటాయించింది. ఇక అక్కడ జరుగుతున్న విస్తృత ప్రచారానికి అంతే లేకుండా పోతోంది. ఇలాంటి సందర్భంలో చేనేతలు రాష్ట్ర వ్యాప్తంగా ఉక్కి పిడికిలి బిగిస్తే రాజకీయ పార్టీలు దిగిరాక తప్పదు. ప్రతిపక్ష పార్టీ సైతం అక్కడ మైనార్టీ జనాభా అధికంగా ఉండటం వల్ల త్వరలో వచ్చే ఎమ్మెల్సీని ఆ వర్గానికి కేటాయిస్తామని చెప్పింది. పైపెచ్చు వైశ్యులు అధికంగా ఉండటంతో వైశ్యుల కోసం కార్పోరేషన్ ఏర్పాటు చేస్తామని హామీలు గుప్పించింది. మరి జనాభాలో 15 నుంచి 20 శాతానికి పైగా జనాభా ఉన్న మా కులాల గురించి మాత్రం రాజకీయనాయకులకు అస్సలే పట్టడం లేదు. రాజకీయ పార్టీలను ఈసారి అదుపులో పెట్టేందుకు రాష్ట్రంలో చేనేత కులాలకు పెద్ద దిక్కుగా ఉన్న దేవాంగ కులం నుంచి మేం అనేక ప్రతిపాదనలు సిద్ధం చేశాం. రాష్ట్ర జనాభా ప్రకారం చేనేతలకు 10 శాతం సీట్లు ఇవ్వాలి. 15 శాతానికి పైగా జనాభా ఉన్నప్పటికీ మేం 10 శాతం సీట్లనే కోరుకుంటున్నాం. మా వారందిరికీ రాజకీయంగా అస్థిత్వం ఉన్నప్పుడు మాత్రమే మా కులాల ప్రయోజనాలు నెరవేరుతాయ్.

ఇందుకు చేనేత కులాల గణన జరపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. కేబినెట్లోనూ చేనేత మంత్రులు కీలక బాధ్యతల్లో ఉండాలి. ఎన్నికల్లో నిలబడేందుకు స్తోమతలేని, చేనేత కోసం పనిచేస్తున్న కార్మిక సంఘాల నేతలకు చట్టసభల్లో ప్రాతినిధ్యం కల్పించాలి. రాజ్యసభ సభ్యులుగా, ఎమ్మెల్సీలుగా, జెడ్పీ ఛైర్మన్లుగా, మండలాధ్యక్షులుగా మా వారికి అవకాశాలివ్వాలి. అన్నం పెట్టే రైతన్న కోసం పాలకులు ఎంతగానో మేలు చేస్తున్నట్టు చెబుతున్నారు. మానాభిమానాన్ని కాపాడే బట్టను నేసే నేతన్న అంటే మాత్రం వారికి పట్టదు. అందుకే నేతన్న అదే దీనావస్థలో కూరుకుపోతున్నాడు. చేనేతల కోసం ప్రభుత్వాలు దిగివస్తే వచ్చినట్టు లేకుంటే ఎన్నికల్లో గుణపాఠం మాత్రం తప్పదు. చేనేతల్లో ఐక్యత లేదు ఒకరిపై ఒకరు కోట్లాడుకుంటారని పాలకులు అనవసర భ్రమలు పెట్టుకుంటే దెబ్బతింటారని మాత్రం స్పష్టంగా అర్థమయ్యేలా చెయ్యాలి. చేనేతలందరూ ఇప్పుడు ఉన్న చేనేత వర్గాన్ని కాపాడుకోవడంతోపాటు, చదువుకుంటున్నవారికి మెరుగైన విద్యావకాశాలు, ఉపాధి అవకాశాల కల్పనపై ఎక్కువ దృష్టిపెట్టాలి.ఆధునిక యువత చేనేతను పూర్తిగా వదిలేయాలని భావిస్తున్నప్పటికీ... ఇప్పటికి 20-30 శాతం యువత చేనేతపైనే జీవనాధారం పొందుతోంది. ఇలాంటి వారందరికీ చేనేత రంగం ద్వారా మెరుగైన ఉపాధి లభించేలా... ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

మాస్టర్ వీవర్లతో ఇబ్బందికర పరిస్థితి ఆంధ్రప్రదేశ్ లో చేనేత కార్మికులకు ఉంది. ఇక్కడ మాస్టర్ వీవర్లే సమస్య అన్నది మేం చెప్పడం లేదు. అయితే వారికున్న సమస్యలు వారివి. అయితే వారి సమస్యల కంటే చేనేత సమస్యలే మాకు ముఖ్యం. ఏపీలో నేతన్న తయారు చేసిన వస్త్రాలకు డైరెక్ట్ మార్కెటింగ్



సదుపాయం లభిస్తే... చేనేతలకు ప్రభుత్వం చేసే మేలు అంతకంటే మరోటి ఉండదు. వస్త్రం తయారు చేసేందుకు కావాల్సిన ముడి సరకును నేతన్నకు అందిస్తే... వచ్చే ఆదాయం ఆయా కార్మికులకే దక్కుతుంది. ఇప్పటి వరకు చేనేతలో సొసైటీల పేరుతో చేస్తున్న ప్రభుత్వ సంక్షేమం పది శాతం మందికి మాత్రమే అందుతోంది. అంటే 90 శాతం ప్రజలు బయట మార్కెట్ శక్తుల ఆధారంగా జీవించాల్సిన అవసరం ఉంటుంది. ఇలాంటి వారందరికీ ప్రభుత్వం నుంచి చేదోడు లభిస్తే వారి జీవితాలు బాగుపడతాయ్. ఇందుకు మార్కెట్ శక్తులను నియంత్రించి... నేరుగా నేతన్న తయారు చేసిన వస్త్రాన్ని అమ్మేందుకు మార్గం సుగమం చేయాలి. చట్టాలన్నీ పాలకుల చుట్టాలవుతున్న నేపథ్యంలో... చేనేతలను కాపాడేందుకు వాస్తవిక దృక్కోణంతో చేనేత కార్పోరేషన్ ను ఏర్పాటు చేయాలి. కార్పోరేషన్ ఛైర్మన్ పదవిని చేనేతల కులాలకు రెండేళ్ల కాలపరిమితితో బదిలీ చేస్తూ అన్ని రకాల చేనేతలకు కార్పోరేషన్లో భాగస్వామ్యం ఇవ్వాలి.

ఏటా వెయ్యి కోట్లతో చేనేత కార్పోరేషన్ ను ఏర్పాటు చేస్తే చేనేతలకు మార్కెటింగ్ సదుపాయం, విద్యా, వైద్య సదుపాయాలను కల్పించడానికి వీలు కలుగుతుంది. దీంతోపాటు చేనేతలు ఎక్కువగా ఉన్న ప్రతి నియోజకవర్గంలోనూ చేనేత భవన్ ఏర్పాటు చేసి, కార్పోరేషన్ ఆధ్వర్యంలో నేతన్నలకు మేలు కలిగించాలి. రాయలసీమ, ఆంధ్ర,ఉత్తరాంధ్ర లో మూడు చోట్ల చేనేత భవన్ లు నిర్మించాలి. రాజధానిలో చేనేత భవన్ నిర్మించి... కార్పోరేషన్, ప్రభుత్వం రెంటూ కలిసి పనిచేసే అవకాశం కల్పించాలి. చేనేత కార్పోరేషన్ ను స్వయంప్రతిపత్తి సంస్థగా ఏర్పాటు చేసి నేతన్నల మేలుకు బాధ్యత వహించే వ్యవస్థగా ఉంచాలి. అప్పుడే చేనేతల అభ్యున్నతి జరుగుతుంది. అప్కోను, చేనేత సొసైటీలను కూడా చేనేత కార్పోరేషన్ పరిధిలోకి తీసుకురావాలి.

మగ్గం నేస్తున్న ప్రతి కార్మికుడికి నెలనెలా పింఛన్ అందించాలి. చేనేత కార్మికుడి పిల్లలకు ఉన్నత చదువులకు పూర్తి ఆర్థిక సాయం చేయాలి. చేనేత నేస్తున్న పిల్లలు, మెడిసిన్, ఇంజినీరింగ్, ఇతర ఉన్నత విద్యకు అర్హత సాధిస్తే... ఉచితంగా చదువుకునే అవకాశం కల్పించాలి. చేనేత మగ్గం బరువు మోతను తగ్గించేందుకు మగ్గాలన్నింటినీ ఆధునీకరించాలి. తేలిగ్గా మగ్గాన్ని నేసే విధానాలపై వీవర్స్ సర్విస్ సెంటర్ల సేవలు అందుబాటులో ఉంచాలి. నేతన్నలు నేసిన వస్త్రాలను అమ్ముకోవడానికి ఎదురవుతున్న సమస్యలను కార్పోరేషన్ ద్వారా పరిష్కరించాలి. స్థానిక సంస్థల నుంచి అసెంబ్లీ వరకు చేనేతల భాగస్వామ్యం కల్పించాలి. చివరిగా సర్కారు పెద్దలకు చెప్పేది ఒక్కటే. మీరు న్యాయంగా మాకివ్వాల్సిన వాటా ఇవ్వండి లేకుంటే... మీరు మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది. అది ఏ పార్టీ అయినా కానివ్వండి... ఇవ్వనంటే తీసుకోవడం ఎలాగో మాకూ తెలుసు.

మీ లేఖలు, వ్యాసాలు పంపవలసిన చిరునామా:
Editor, Surya, Surya Soudha,
Plot.No.185, MCH no. 258/1/185, Siddi vinayk nagar,
Opp:Hi-Tech City, Hyd-57
Mail: e d i t p a g e

చరిత్రలో ఈరోజు

ఆగస్టు 8

జననాలు

1870: చెళ్లపిళ్ల వేంకటశాస్త్రి, అవధాన విద్యకు రూపురేకలు తీర్చిదిద్ది, వన్నెవాసి సమకూర్చిన తిరుపతి వేంకట కవులులో ఒకరు.

1921: పులిమిరి రామలింగస్వామి, పాథాలజీ ప్రొఫెసర్

1929: పి.యశోదారెడ్డి, ప్రముఖ రచయిత్రి, అధ్యాపకురాలు.

1981: రోజర్ ఫెడరర్, స్విట్జర్లాండ్ దేశానికి చెందిన ప్రముఖ టెన్నిస్ క్రీడాకారుడు.

మరణాలు

1987: గురజాడ రాఘవశర్మ, స్వాతంత్ర్య సమరయోధులు

పాకాల యశోదారెడ్డి


పాకాల యశోదారెడ్డి (ఆగష్టు 8, 1929–అక్టోబర్ 7, 2007) ప్రముఖ రచయిత్రి. ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖలో ఆచార్యులుగా పనిచేసి, పదవీ విరమణ చేసింది. ఆమె ధర్మశాల, ఎచ్చమ్మ కథలు తదితర కథాసంపుటులను వెలువరించింది. తెలంగాణ సజీవ భాషను ఆమె తన రచనల్లో వాడి పలువురి మన్ననలు పొందింది. ఆమె రాసిన కవితాసంపుటి కూడా వెలువడింది. పలు సాహిత్య విమర్శనా గ్రంథాలు రాసింది. తెలుగు ప్రాచీన సాహిత్యంపై ఆమె చేసిన ప్రసంగాలు పండితుల మన్ననలు పొందాయి. ఆకాశవాణిలో తెలంగాణ మాండలికంలో ప్రసంగం చేసిన తొలి రచయితగా ఆమె పేరు పొందింది. ఆమె ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధికార భాషా సంఘం అధ్యక్షురాలుగా కూడా పనిచేసింది.

రోజర్ ఫెదరర్



రోజర్ ఫెదరర్ స్విట్జర్లాండ్ దేశానికి చెందిన ప్రముఖ టెన్నిస్ క్రీడాకారుడు. ఇతడు 1981, ఆగస్ట్ 8 వ తేదీన స్విట్జర్లాండ్‌లోని బాసెల్‌లో జన్మించాడు. 2004, ఫిబ్రవరి 2 నుంచి వరుసగా 237 వారాల పాటు ప్రపంచ నెంబర్ వన్‌గా నిలిచి రికార్డు సృష్టించాడు. టెన్నిస్ క్రీడా ప్రపంచంలో అత్యుత్తమ ఆటగాళ్ళలో ఫెదరర్ ఒకడు. ఇతడు ఇప్పటి వరకు 18 గ్రాండ్‌స్లాం టెన్నిస్ టైటిళ్ళను కైవసం చేసుకొన్నాడు. అందులో ఆస్ట్రేలియన్ ఓపెన్ టెన్నిస్ టైటిళ్ళను 5 సార్లు, వింబుల్డన్ టెన్నిస్ టైటిళ్ళను 7 సార్లు, అమెరికన్ ఓపెన్ టెన్నిస్ టైటిళ్ళను 5 సార్లు మరియు ఫ్రెంచ్ ఓపెన్ 1 సారి గెలుపొందినాడు. డబుల్స్‌లో కూడా ఇప్పటి వరకు 8 టైటిళ్ళను సాధించాడు. జాన్‌బోర్గ్ నెలకొల్పిన 5 వరుస వింబుల్డన్ టైటిళ్ళ రికార్డును సమం చేసాడు. ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో అత్యధికంగా 4 టైటిళ్ళు సాధించాడు.

చెళ్లపిళ్ల వేంకటశాస్త్రి



చెళ్లపిళ్ల వేంకటశాస్త్రి (ఆగష్టు 8, 1870 – 1950) అవధాన విద్యకు రూపురేకలు తీర్చిదిద్ది, వన్నెవాసి సమకూర్చిన తిరుపతి వేంకట కవులులో ఒకడు. దివాకర్ల తిరుపతిశాస్త్రితో జంటగానూ, ఆయన మరణానంతరం విడిగానూ ఎన్నో పద్యనాటకాలు, కావ్యాలు, వచన రచనలు రచించాడు. చెళ్లపిళ్ల తెలుగు ఉపాధ్యాయునిగా పనిచేశాడు. ఆయన శిష్యులుగా చదువుకున్నవారు చాలామంది ఆ తర్వాతి కాలంలో తెలుగు సాహిత్యరంగంలో, భాషాశాస్త్రంలోనూ కవులుగా, పండితులుగా ప్రఖ్యాతి పొందారు. తిరుపతి వేంకటకవులు పద్యనాటకాల ద్వారా ప్రఖ్యాతి పొందారు. పండిత రాజము, ఎడ్వర్డ్ పట్టాభిషేకము వంటి నాటకాలను రచించినా వారు భారతంలోని కథాంశాలను వస్తువులుగా చేసుకుని రాసిన పలు పద్యనాటకాలు ఊరూరా ప్రదర్శింపబడి విజయవంతమయ్యాయి. పాండవ జననము, పాండవ ప్రవాసాము, పాండవరాజసూయము, పాండవోద్యోగము, పాండవ విజయము, పాండవ అశ్వమేధము అన్నే నాటకాలుగా రచించారు. అందులో అత్యంత ప్రజాదారణ పొందిన నాటకాలు పాండవోద్యోగం, పాండవ విజయం. ఆ రెండు నాటకాలను రెండు రోజులు ప్రదర్శించే వారు.



ఆరంభంలో జోరు - చివరకు అమ్మకాలు

ముంబై: ఉదయం ఉత్సాహంగా ప్రారంభమైన దేశీయ సూచీలు ఆఖర్లో ఉసూరుమన్నాయి. సోమవారం నాటి సెషన్‌లో మదుపరులు లాభాల స్వీకరణకు మొగ్గుచూపడంతో మార్కెట్లకు నష్టాలు తప్పలేదు. బీఎస్ఈ సెన్సెక్స్ 51.74 పాయింట్లు నష్టపోయి 32,273.67 వద్ద ముగియగా, నిఫ్టీ 9 పాయింట్లు కోల్పోయి 10,057 వద్ద స్థిరపడింది. ప్రారంభసమయంలో స్టాక్‌మార్కెట్లు ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. ఆరంభ ట్రేడింగ్‌లో సెన్సెక్స్ 61 పాయింట్లు ఎగబాకి 32,386.52కు చేరింది. నిఫ్టీ కూడా 19 పాయింట్ల లాభపడి 10,085 వద్ద గరిష్ఠ స్థాయిని తాకింది. బ్యాంకింగ్, ఐటీ, టెక్, రంగాలతో పాటు, లోహ, స్థిరాస్తి, ఆటో రంగాల షేర్లలో మదుపరులు పెట్టుబడులు పెట్టడం మార్కెట్‌కు మరింత బలాన్ని ఇచ్చింది. అయితే మార్కెట్ చివరి సెషన్‌లో పరిస్థితి తారుమారైంది. ఉదయం నుంచి లాభాలతో ట్రేడ్ అయిన సూచీలు ఒక్కసారిగా ఒడిదొడుకులకు లోనయ్యాయి. మదుపరులు లాభాల స్వీకరణకు మొగ్గుచూపడంతో సూచీలు నష్టాల్లోకి జారిపోయాయని ట్రేడింగ్ వర్గాలు తెలిపాయి. సోమవారం నాటి ట్రేడింగ్‌లో టాటా స్టీల్, ఎస్‌బీఐ, బీపీసీఎల్, అదానీ పోర్ట్స్, ఐసీఐసీఐ బ్యాంకు తదితర షేర్లు లాభపడగా, భారతీ ఇన్‌ఫ్రాటెల్, టాటామోటార్స్(డి), ఎన్టీపీసీ, ఇన్ఫోసిస్, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్ షేర్లు నష్టాలను మూటగట్టుకున్నాయి.


బిజినెస్

7-8-2017 ... మార్కెట్ సమాచారం

సెన్సెక్స్	
ఆరంభం	32,187.25
గరిష్ఠం	32,494.61
కనిష్ఠం	32,121.63
ముగింపు	**32,273.67**
మార్పు (పా)	-51.74
మార్పు (శా)	-0.08

నిఫ్టీ	
ఆరంభం	10,074.80
గరిష్ఠం	10,088.10
కనిష్ఠం	10,046.35
ముగింపు	**10,057.40**
మార్పు (పా)	-9.00
మార్పు (శా)	-0.09

ఎన్ఎస్ఈ ఇండియా మార్కెట్ గ్రాఫ్



సెక్టోరల్ ఇండెక్స్‌లు

ఇండెక్స్	ప్రస్తుతం	మార్పు (పా)	మార్పు (శా)
S&P BSE SENSEX 50	10,447.86	-6.67	-0.06
S&P BSE SENSEX Next 50	34,407.05	+480.79	+1.42
S&P BSE 100	10,462.75	+18.06	+0.17
S&P BSE MidCap	15,600.27	+163.32	+1.06

అత్యధిక లాభాల్లో...

కంపెనీ (కోడ్)	ప్రస్తుతం	మార్పు (రూ)	మార్పు (శా)
JPASSOCIAT	29.00	+3.65	+14.40
APOLLOTYRE	285.80	+23.45	+8.94
STRTECH	237.40	+18.00	+8.20
SINTEX	36.15	+2.55	+7.59
UNITECH	8.85	+0.62	+7.53

భారీ నష్టంలో...

కంపెనీ (కోడ్)	ప్రస్తుతం	మార్పు (రూ)	మార్పు (శా)
HDIL	69.35	-6.40	-8.45
REPCOHOME	701.00	-63.80	-8.34
GSFC	126.45	-9.80	-7.19
SUNTV	757.30	-29.05	-3.69
GNFC	288.10	-9.60	-3.22

టాప్ టర్నోవర్

కంపెనీ (కోడ్)	ధర (రూ)	టర్నోవర్	వాల్యూమ్
CENTRUM	59.00	232.64	46144868
BLS	186.25	229.98	12740440
AXISBANK	506.00	169.02	3336775
TATASTEEL	600.00	70.23	1177889
AUBANK	552.65	65.25	1194445

రూపాయి మారకపు విలువ

కరెన్సీ	మారకపు విలువ	కరెన్సీ	మారకపు విలువ
డాలర్	64.0683	యూరో	75.7415
యన్	58.1200	పౌండ్	84.6214

ఇంట్లో ఏసీ, ఫ్రిజ్ ఉంటే అన్ని రాయితీలూ కట్

సంచలన నిర్ణయం తీసుకోనున్న మోడీ సర్కారు



● కీలక సిఫార్సులు చేసిన దేబ్రాయ్ కమిటీ
● సొంత ఇల్లున్నా, కారున్నా కూడా
● సబ్సిడీల భారం తగ్గించేందుకు కేంద్రం నిర్ణయం
● భీమ్ యాప్ వాడితే పలు ఆఫర్లు

న్యూఢిల్లీ: మీకు నాలుగు గదుల ఇల్లుందా? లేదా కారుందా? లేదా ఇంట్లో ఏసీ, ఫ్రిజ్ ఉన్నాయా? ద్విచక్రవాహనం, వాషింగ్ మెషీన్ వంటి వాటిని వాడుతున్నారా? అయితే, కేంద్ర ప్రభుత్వం అందించే సబ్సిడీ పథకాలను అందుకో లేరు. సాంఘిక ఆర్థిక సర్వేలో భాగంగా పట్టణ ప్రాంతాల్లో పైన పేర్కొన్న వస్తువులు ఉంటే సంక్షేమ పథకాలను అందుకోలేరని కేంద్రం నియమించిన దేబ్రాయ్ కమిటీ బాంబులాంటి వార్తను పేల్చింది. ఇక దేబ్రాయ్ కమిటీ ఇచ్చిన సిఫార్సులను అమలు చేయాలని కేంద్రం కూడా భావిస్తోంది. సొంత ఇల్లు లేనివారు, పాలిథిన్ కవర్ల గుడిసెల్లో నివాసం ఉన్నవారు, ఎలాంటి ఆదాయం లేని వారు, మగతోడు లేని వారు, పిల్లలు మాత్రమే సంక్షేమ పథకాలు పొందేందుకు అర్హులని తేల్చింది. దేబ్రాయ్ కమిటీ నివేదిక ప్రకారం, పట్టణాల్లో ఉంటూ గ్యాస్ రాయితీ నుంచి వివిధ రకాల సంక్షేమ, సబ్సిడీలను అందుకుంటున్న వారిలో 41 శాతం మంది అనర్హులని ఈ కమిటీ పేర్కొంది.

'భీమ్' యాప్ వినియోగదారులకు బంపర్ ఆఫర్: తమ వినియోగదారులకు భీమ్ యాప్ బంపర్ ఆఫర్ ప్రకటించింది. డిజిటల్ లావాదేవాలను మరింత పెంచాలనే క్రమంలో యూజర్లకు భారీ మొత్తంలో క్యాష్ బ్యాక్ ఆఫర్లను అందించాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తోంది. ప్రధాని మోదీ ఎంతో ప్రతిష్ఠాత్మకంగా గత డిసెంబర్ లో ఈ యాప్ ను లాంచ్ చేసిన సంగతి తెలిసిందే. భీమ్ యాప్ వాడుతున్న వారికి ప్రస్తుతం రూ. 10 నుంచి రూ. 25 మధ్యలో క్యాష్ బ్యాక్ ఆఫర్లు ఉన్నాయి. ఈ ప్రోత్సాహకాలను మరింత పెంచితే వినియోగదారుల సంఖ్య మరింత పెరుగుతుందని భీమ్ సీఈవో హోటా తెలిపారు. ఇప్పటికే ఈ ప్రోత్సాహకాల వివరాలను ప్రభుత్వానికి నివేదించామని... ప్రభుత్వం ఆమోదిస్తే ఆగస్ట్ 15వ తేదీ నుంచి అమల్లోకి తీసుకురావాలనుకుంటున్నట్టు చెప్పారు.

పనికిరాకుండా పోయిన 11.44 లక్షల కార్డులు: దేశవ్యాప్తంగా 11.44 లక్షల పాన్ కార్డులు పనికిరాకుండా పోయాయి. ఆగస్టు 31వ తేదీ లోపు ఆధార్ కార్డుతో అనుసంధానం కాని పాన్ కార్డుల్లో 11.44 లక్షల కార్డులను కేంద్రం డీయాక్టివేట్ చేసింది. మరికొన్నింటిని డిలీట్ కూడా చేసింది. ఆగస్టు నెలాఖరులోగా పాన్, ఆధార్ లింక్ కాబడని పాన్ కార్డులు చెల్లబోవని ఆర్థిక మంత్రిత్వ శాఖ గతంలోనే స్పష్టం చేసిన సంగతి తెలిసిందే.

ఒకవేళ మీ కార్డు యాక్టివ్ గా ఉందో లేక డీయాక్టివ్ అయిందో తెలుసుకోవాలంటే, ఆదాయపు పన్ను విభాగం ఇ- ఫైలింగ్ వెబ్ సైట్ ను ఓపెన్ చేసి, ' ' అనే ఆప్షన్ పై క్లిక్ చేసి, వివరాలు సబ్ మిట్ చేస్తే, మీ ఫోన్ నంబరుకు ఓ వన్ టైమ్ పాస్ వర్డ్ వస్తుంది. దానిని ఎంటర్ చేసిన తరువాత, మీ పాన్ కార్డు డీ యాక్టివేట్ కాకుంటే యాక్టివ్ అన్న మెసేజ్ వస్తుంది. అది రాకుంటే, మీ పాన్ కార్డు డీయాక్టివేట్ అయినట్టు. ఒకవేళ డీ యాక్టివేట్ అయిన కార్డులను తిరిగి యాక్టివేట్ చేసుకునే విధానంపై కేంద్రం నుంచి ఇంకా స్పష్టత రాలేదు. వారు మరో కార్డు తీసుకోవాలా? లేక ఆధార్ అనుసంధానం చేసుకుంటే సరిపోతుందా? అన్న విషయాన్ని కేంద్రం స్పష్టం చేయాల్సి వుంది.

కాగ్నిజెంట్‌లో కొనసాగుతున్న ఉద్యోగుల తొలగింపు

9 నెలల వేతనానికి 400 మంది ఓకే

● స్వచ్ఛంద రాజీనామాకు అంగీకరిస్తున్న ఉద్యోగులు ● అత్యధికులు భారతీయులే
● వారికి వెల్‌కమ్ చెబుతున్న ఇండియన్ టెక్నాలజీ కంపెనీలు



న్యూఢిల్లీ: ప్రముఖ ఐటీ సంస్థ కాగ్నిజెంట్‌లో ఉద్యోగుల తీసివేతల పర్వం కొనసాగుతోంది. ఇప్పటికే వేలాదిమందిని ఇంటికి పంపిన సంస్థ తాజాగా మరో 400 మంది సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లకు ఉద్వాసన పలికింది. అయితే వీరంతా సంస్థ ప్రకటించిన వాలంటరీ సెపరేషన్ ప్యాకేజ్ (వీఎస్‌పీ)కి అంగీకరించినట్టు కాగ్నిజెంట్ తెలిపింది. వీఎస్‌పీలో భాగంగా ఇష్టపూర్వకంగా సంస్థను వదిలి వెళ్లే ఉద్యోగులకు 9 నెలల వేతనం చెల్లించనున్నారు. వీఎస్‌పీ తీసుకున్న వారిలో అత్యధికులు భారతీయులేనని తెలుస్తోంది. అయితే ఈ విషయాన్ని సంస్థ ధ్రువీకరించలేదు. మరోవైపు ఉద్యోగుల తొలగింపు ద్వారా సంస్థకు ఏటా ఆరుకోట్ల డాలర్లు ఆదా అవుతాయని కంపెనీ సీఈఓ కరెన్ మెక్‌లోలిన్ తెలిపారు. ప్రస్తుతం కాగ్నిజెంట్‌లో ప్రపంచవ్యాప్తంగా 2.56 లక్షల మంది ఉద్యోగులు ఉన్నారు. గతేడాదితో పోలిస్తే ఉద్యోగుల సంఖ్య 4,400 తగ్గడం గమనార్హం. టెక్కీలుగా అమ్మాయిలు పనికిరారు... గూగుల్ కు కొత్త తలనొప్పి తెచ్చిపెట్టిన ఉద్యోగి!

న్యూఢిల్లీ: గూగుల్ ఇంటర్నల్ ఫోరమ్ 'గిజ్మోడో'లో ఓ ఉద్యోగి పోస్టు చేసిన ఆర్టికల్ వైరల్ అయి, సంస్థకు కొత్త తలనొప్పి తెచ్చి పెట్టగా, నష్ట నివారణకు ఉన్నతాధికారులు రంగంలోకి దిగాల్సి వచ్చింది. ఓ సాఫ్ట్ వేర్ ఇంజనీర్ 'గూగుల్ ఐడియాలజికల్ ఎకో చాంబర్' పేరిట ఓ ఆర్టికల్ రాస్తూ, మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఓ వైపు ఉన్నత స్థాయి ఉద్యోగుల్లో మహిళలు, మైనారిటీల సంఖ్యను పెంచుతామని గూగుల్ యాజమాన్యం ప్రకటిస్తున్న వేళ, జన్యుపరంగా మహిళలు టెక్ ఉద్యోగాలకు పనికిరారని, వారిని విధుల్లోకి తీసుకుంటే నష్టపోవాల్సి వుంటుందని రాసుకొచ్చారు. తాను ఎంతో ముఖ్యమైన అంశాలను స్పృశిస్తున్నానని, తనకు ఇతర కంపెనీల ఉద్యోగుల నుంచి మద్దతు కూడా ఉందని తెలిపారు. ఈ ఆర్టికల్ ను రాసిన ఉద్యోగి పేరు బహిర్గతం కాలేదు కానీ, అతని వ్యాఖ్యలు మాత్రం తీవ్ర దుమారాన్ని రేపాయి. ఆయన వ్యాఖ్యలు ఓ టెక్నాలజీ దిగ్గజ కంపెనీలో పనితీరు వాతావరణాన్ని ప్రభావితం చేస్తున్నాయని, ఈ తరహా కథనాలను ప్రచురించడం స్వాగతించదగ్గ పరిణామం కాదని విమర్శకులు దుయ్యబట్టారు. ఈ ఇండస్ట్రీలో తెల్లవారి, ముఖ్యంగా పురుషుల పెత్తనాన్ని సైతం సదరు ఉద్యోగి వ్యాఖ్యలు ప్రతిబింబిస్తున్నాయని అభిప్రాయపడ్డారు. ఇక తమపై విమర్శలు వెల్లువెత్తుతున్న వేళ, గూగుల్ తన ఉద్యోగులకు ఓ లేఖను రాసింది. తమ సంస్థలో లింగ భేదం, జన్యుపరమైన తేడాలు లేవని, ఉద్యోగులంతా ఒకటేనని పేర్కొంది. వారి శక్తి, సామర్థ్యాలకు, నైపుణ్యతకు మాత్రమే పెద్దపీట వేస్తామని స్పష్టం చేసింది.



ఎన్ఎండీసీకి పీఆర్ఎస్ఐ అవార్డు

హైదరాబాద్: ఇండియాలో అత్యధికంగా ఇనుప ఖనిజాన్ని ఉత్పత్తి చేస్తున్న ప్రభుత్వ రంగ సంస్థగా ఉన్న ఎన్ఎండీసీ, రెండవ తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ రిలేషన్స్ కాన్ఫరెన్స్‌లో పీఆర్ఎస్ఐ అవార్డును గెలుచుకుంది. ఈ అవార్డును సంస్థ తరఫున ఏజీఎం (కార్పొరేట్ కమ్యూనికేషన్స్) సీహెచ్ శ్రీనివాసరావు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హైదరాబాద్ మేయర్ బొంతు రామ్మోహన్ రావు, తెలంగాణ ప్రభుత్వ సలహాదారు రమణాచారి తదితరులు పాల్గొన్నారు.

'లోకల్ ఫైండ్స్'ను ఆవిష్కరించిన అమెజాన్

బెంగళూరు: వాడిన వస్తువుల కొనుగోలు, అమ్మకం సేవలను మరింత పారదర్శకం చేసేలా అమెజాన్ డాట్ ఇన్‌టూ సరికొత్త 'లోకల్ ఫైండ్స్' సేవలను ప్రారంభించింది. ఇందులో భాగంగా కస్టమర్లు వివిధ రకాల కేటగిరీల్లో స్థానిక ఉత్పత్తులకు ప్రోత్సాహం అందించాలని నిర్ణయించామని సంస్థ న్యూ ఇనీషియేటివ్స్ విభాగం డైరెక్టర్ మహేంద్ర నెరూర్కర్ తెలిపారు. పుస్తకాలు, వీడియోగేమ్స్, మ్యూజిక్, మూవీస్, మొబైల్స్, టాబ్లెట్స్, ల్యాప్‌టాప్స్, యాక్సెసరీస్, ఫ్యాషన్, హోమ్ డెకార్ తదితర విభాగాల్లో డెలివరీ, పేమెంట్స్ సేవలను ఇందులో భాగంగా అందిస్తామని వెల్లడించారు. ఈ కొత్త సేవల ద్వారా తమ వ్యాపారం మరింతగా పెరుగుతుందని భావిస్తున్నట్టు ఆయన తెలిపారు.

డీలర్‌షిప్‌లలో నాణ్యత పరీక్షలు: టయోటా కిర్లోస్కర్




హైదరాబాద్: నేషనల్ స్కిల్ చాంపియన్‌షిప్ 16వ ఎడిషన్‌ను టయోటా కిర్లోస్కర్ ముగించింది. డీలర్‌షిప్ కేంద్రాల మధ్య నడిచే ఈ పోటీ నుంచి పరిశ్రమకు అవసరమైన నిపుణులను ఎంపిక చేశామని సంస్థ జనరల్ మేనేజర్ రాజీవ్ నాయర్ వెల్లడించారు. సేల్స్, సర్వీస్, కస్టమర్ రిలేషన్స్ విభాగాల్లో అత్యుత్తమంగా సేవలందిస్తున్న డీలర్‌షిప్ కేంద్రాలను ఎంపిక చేసి ఈ అవార్డులను అందించినట్టు ఆయన వెల్లడించారు. ఈ సంవత్సరం దేశశ్యాప్తంగా 48 సేల్స్, సర్వీస్ పర్సనల్స్, 15 మంది కస్టమర్ రిలేషన్ పర్సనల్స్ పోటీలో విజయం సాధించారని తెలిపారు.

లాభాల్లోకి టాటా స్టీల్ క్యూ 1 ఫలితాలు



న్యూఢిల్లీ: స్టీల్ దిగ్గజం టాటా స్టీల్ లిమిటెడ్ బాగా తేరుకుంది. అంచాలనకనుగుణంగానే ఈ ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసిక ఫలితాల్లో నష్టాలనుంచి కోలుకొని లాభాలను నమోదు చేసింది. సంవత్సరం క్రితం నష్టాల నుంచి లాభాల్లోకి మళ్లి రూ.921 కోట్ల నికర లాభాలను సాధించింది. సోమవారం టాటా స్టీల్ ఈ ఏడాది ఆర్థిక సంవత్సరానికి సంబంధించి క్యూ 1 ఫలితాలను ప్రకటించింది. జూన్ 30 తో ముగిసిన త్రైమాసికంలో స్టీల్ మేకర్ నికర లాభం 921 కోట్ల రూపాయలుగా ఉంది. అంతకు ముందు ఏడాది ఇదే కాలంలో రూ .3,183 కోట్లు నష్టపోయింది. ముఖ్యంగా కళింగ నగర్ ప్లాంట్ ద్వారా అమ్మకాలు సంస్థ లాభాలకు మంచి బూస్ట్‌నుఅందించాయి. ఈ త్రైమాసికంలో స్థూల ఋణం రూ .4,798 కోట్లు పెరగడంతో ఫారెక్స్ ప్రభావం పెరిగింది. మరోవైపు ఫలితాలు మెరుగ్గా ఉండనున్నాయనే నేపథ్యంలో సోమవారం బిఎస్ఇలో టాటా స్టీల్ కౌంటర్ 4 శాతం ఎగిసి 600 రూపాయలకు చేరుకుంది.

3.3 శాతానికి పరిమితమైన మహీంద్రా అండ్ మహీంద్రా లాభం



ముంబై: ఆటోమొబైల్ దిగ్గజం మహీంద్రా అండ్ మహీంద్రా చెర్మన్ ఆనంద్ మహీంద్ర వేతనం భారీగా పెరిగింది. గత ఏడాది తో పోలిస్తే మహీంద్రా జీతం 16.38 శాతం పెరిగింది. దీంతో ఆయన వార్షిక వేతనం దాదావు రూ.8 కోట్లకు చేరింది. 2016-17లో 7.67 కోట్ల రూపాయల జీతం అందుకోనున్నారనీ, అంతకుముందు ఆర్థిక సంవత్సరం నుంచి 16.38 శాతం పెరిగినట్లు కంపెనీ వార్షిక నివేదిక తెలిపింది. తమ మధ్యస్థ ఉద్యోగుల వేతనాలకంటే ఇది 108.27 శాతం ఎక్కువ అని పేర్కొంది

అదేవిధంగా మేనేజింగ్ డెరెక్టర్ పవన్ గోయెంక రూ. 7.6 కోట్ల వేతనం అందుకున్నారని తెలిపింది. ఉంది. 2016-17లో అమలుచేసిన ఈఎస్‌ఓపీ కారణంగా ఇది 15.86 శాతం పెరిగిందని పేర్కింది. ఉద్యోగుల మధ్యస్థ వేతనంతో పోలిస్తే గోయెంకా యొక్క వేతనం నిష్పత్తి 104.43. సంస్థ అందించిన నివేదిక ప్రకారం, 2016-17లో సంస్థ ఉద్యోగుల సగటు వేతనం రూ.7.08 లక్షలు. ఈ ఆర్థిక సంవత్సరంలో, ఉద్యోగుల సగటు వేతనం లో 0.43 శాతం పెరిగింది.

2016-17లో నిర్వహణాధికారుల కంటే వేరే ఉద్యోగుల వేతనాల్లో సగటు తగ్గుదల 1.46 శాతంగా ఉంది, అదే సంవత్సరంలో నిర్వహణ వేతనం తగ్గి 7.35 శాతంగా ఉంది. ఎం అండ్ ఎం గ్రూప్ సిఎఫ్ఓ, సిఐఓ వి.ఎస్. పార్థసారథిలకు రూ. 3.52 కోట్లు లభించాయని, గత ఏడాది నుంచి 19.74 శాతం మేర పెరిగిందని నివేదిక పేర్కొంది. ఎగ్జిక్యూటివ్ చెర్మన్ , మేనేజింగ్ డెరెక్టర్ వేతనాలను వారి వ్యక్తిగత పనితీరు, ద్రవ్యోల్బణం, వ్యాప్తిలో ఉన్న పరిశ్రమ పోకడలు, బెంచ్ మార్క్ నిర్ణయాల ఆధారంగా నిర్ణయించబడతాయని కంపెనీ తన రిపోర్టులో వెల్లడించింది. కాగా ఇటీవల ప్రకటించిన మహీంద్రా అండ్ మహీంద్రా జూన్ త్రైమాసిక ఫలితాలు నిరాశపరిచాయి. స్టాండ్ అలోన్ ప్రాతిపదికన కంపెనీ రూ.766 కోట్ల లాభాలను, 3.29 శాతం వృద్ధితో రూ.12,335 కోట్ల ఆదాయాన్ని నమోదు చేసింది.

ఫ్లిప్‌కార్ట్ 'ది బిగ్ ఫ్రీడమ్ సేల్': స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈ-కామర్స్ వెబ్సైట్లు పోటాపోటీగా ఆఫర్ల వర్షాన్ని కురిపిస్తున్నాయి. అమెజాన్ తరహాలోనే ఫ్లిప్కార్ట్ కూడా 'ద బిగ్ ఫ్రీడం సేల్' పేరుతో భారీగా డిస్కౌంట్లు ఇచ్చేందుకు సన్నాహాలు చేస్తోంది. ఇందుకు సంబంధించిన తేదీలను ఫ్లిప్కార్ట్ వెల్లడించింది. ఆగస్టు 9 నుంచి 11 వరకు ఈ బిగ్ ఫ్రీడం సేల్ కొనసాగుతుందని ప్రకటించింది. ఈ సేల్లో టీవీలు, ల్యాప్టాప్ల, టాబ్లెట్లు, మొబైల్ ఫోన్లపై భారీగా ధరలు తగ్గించనున్నట్లు పేర్కొంది.

బ్యాగేజ్ లేకుంటే డైరెక్ట్ చెకిన్

దేశంలో మొదటిసారి హైదరాబాద్ ఎయిర్‌పోర్టులో ప్రయోగం




న్యూఢిల్లీ: విమాన ప్రయాణంలో చెకిన్ బ్యాగేజీ లేకపోతే ఇక వరుసల్లో నిల్చోవాల్సిన అవసరం లేకుండా ఎక్స్ప్రెస్ సెక్యూరిటీ చెక్ విధానాన్ని రాజీవ్గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ ప్రవేశపెట్టింది. దేశంలో ఇలాంటి సదుపాయాన్ని ప్రవేశ పెట్టిన మొదటి అంతర్జాతీయ విమానాశ్రయం తమదేనని జీఎంఆర్ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ లిమిటెడ్ పేర్కొంది. దేశీయ ప్రయాణికుల కోసం సెక్యూరిటీ చెక్ సులభతరం చేయడానికే ఈ పద్ధతిని అమలుచేస్తున్నట్లు కంపెనీ తెలియజేసింది. ఈ విధానాన్ని సీఐఎస్ఎఫ్ డైరెక్టర్ జనరల్ ఓపీ సింగ్ చేతుల మీదుగా ప్రారంభించారు. ప్రస్తుత లెక్కల ప్రకారం ఈ విమానాశ్రయం గుండా ప్రతిరోజు 18,000 మంది దేశీయ ప్రయాణికులు వెళ్తుంటారు. వీరిలో 40 శాతం మందికి చెకిన్ బ్యాగేజీ ఉండదు. ఈ ఎక్స్ప్రెస్ సెక్యూరిటీ చెక్ వల్ల చెకిన్ బ్యాగేజీ లేని 40 శాతం మంది దేశీయ ప్రయాణికులు లాభపడనున్నారు.

22న దేశవ్యాప్త బ్యాంకుల సమ్మె

చెన్నై: బ్యాంకింగ్ రంగంలో సంస్కరణలకు నిరసనగా, ఇతర సమస్యల పరిష్కారం కోరుతూ దేశవ్యాప్తంగా బ్యాంకులు సమ్మె చేపట్టనున్నాయి. ఈ మేరకు ఈ నెల 22న దేశవ్యాప్త సమ్మె చేయతలపెట్టామని యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ (యూఎఫ్‌బీయూ) ప్రకటించింది. ఇప్పటికే సమ్మె నోటీసు అందజేశామని, 22న దేశవ్యాప్తంగా ఉన్న అన్ని బ్యాంకుల్లో సమ్మె నిర్వహిస్తామని ఆలిండియా బ్యాంక్ ఎంప్లాయీస్ అసోసియేషన్ (ఏఐబీఈఏ) ప్రధాన కార్యదర్శి సీహెచ్ వెంకటాచలం తెలిపారు. 9 యూనియన్లతో కూడిన యూఎఫ్‌బీయూ వేతనాలు, ఇతర సమస్యలను పరిష్కరించాలని ఇప్పటికే ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ (ఐబీఏ)ను కోరింది.


జియోకు షాక్ ఇచ్చిన ముంబై మెట్రోపాలిటన్ కోర్టు



న్యూఢిల్లీ: టెలికాం రంగంలో దూసుకుపోతున్న ముఖేష్ అంబానీకి చెందిన జియోకు ఎదురుదెబ్బ తగిలింది. వివరాల్లోకి వెళ్తే, తన ప్రత్యర్థి ఎయిర్ టెల్ పై ముంబై మెట్రోపాలిటన్ కోర్టులో జియో పిటిషన్ దాఖలు చేసింది. దేశంలోనే అత్యంత వేగవంతమైన నెట్ వర్క్ గా ఎయిర్ టెల్ తన వాణిజ్య ప్రకటనల్లో తప్పుడు ప్రచారం చేసుకుంటోందని... ఇది ముమ్మాటికీ కుట్రపూరితమని, వినియోగదారుల నమ్మకాన్ని వంచించడమే అని పిటిషన్ లో పేర్కొంది. ఎయిర్ టెల్ పై చర్యలు తీసుకోవాలని కోరింది. ఈ పిటిషన్ ను విచారించిన కోర్టు... జియో పిటిషన్ ను కొట్టి వేసింది. ఏ సంస్థ అయినా తమ వ్యాపారాలను విస్తరించుకునే క్రమంలో, తమకు నచ్చిన ఉత్తమమైన పద్ధతిలో ప్రకటనలు ఇవ్వొచ్చని ఈ సందర్భంగా కోర్టు తెలిపింది.


ఇంధనేతర ఆదాయాలపై దృష్టిసారించిన సౌదీ

టూరిజం, ఎకనామిక్ జోన్ల నిర్మాణంపై ఆసక్తి



న్యూఢిల్లీ: దశాబ్దాలుగా ముడి చమురు అమ్మకం ద్వారా ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి చేసుకుంటున్న సౌదీ అరేబియా తన రూటు మార్చింది. ఇంధనేతర ఆదాయాలపై దృఎష్టి సారించి ఆర్థిక వ్యవస్థను అభివృఎద్ది చేయడానికి ప్రయత్నిస్తోంది. అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు తగ్గడమే ఇందుకు ప్రధాన కారణమని ఆర్థిక విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇందులో భాగంగా టూరిజం, ఎకనామిక్ జోన్ల నిర్మాణంపై ఆసక్తి చూపిస్తోంది. ఇప్పటికే 'సౌదీ విజన్ 2030' పేరున భారీ వ్యయంతో రెండు ప్రత్యేక ఎకనామిక్ జోన్లను నిర్మిస్తున్నట్లు సౌదీ అరేబియా ప్రకటించింది. అలాగే టూరిజం అభివృద్ధి కోసం కొన్ని కొత్త ప్రాజెక్టులను కూడా అభివృద్ధి చేస్తున్నట్లు సౌదీ పేర్కొంది. వీటిలో ముఖ్యంగా ఎర్ర సముద్ర తీర ప్రాంత మార్గంలో టూరిజం సెక్టార్ల అభివృఎద్ధి, మక్కా సందర్శనకు వచ్చే వారి సౌకర్యార్థం అల్ ఫైజాలియా నిర్మాణం, రియాద్లో ప్రత్యేక ఎంటర్టైన్మెంట్ సిటీ వంటి ప్రాజెక్టులు చేపట్టనుంది. అలాగే ఆర్థిక రంగ అభివృఎద్ధిలో భాగంగా కింగ్ అబ్దుల్లా ఎకనామిక్ సిటీ, కింగ్ అబ్దుల్లా ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, నాలెడ్జ్ ఎకనామిక్ సిటీల నిర్మాణాన్ని చేపట్టనున్నట్లు తెలుస్తోంది.

హీరో నిఖిల్ జిమ్ బిజినెస్



హైదరాబాద్: తెలుగులో చాలా చురుకుగా కనిపించే యువ కథానాయకులలో నిఖిల్ కూడా ముందువరుసలో ఉంటాడు. కొత్తదనమున్న కథలను ఎంపిక చేసుకుంటూ .. చకచకా వాటిని పూర్తిచేస్తూ వరుస సక్సెస్‌లను తన ఖాతాలో వేసుకుంటూ నిఖిల్ తన ప్రత్యేకతను చాటుకుంటున్నాడు. అలాంటి నిఖిల్ ఒక వైపున సినిమాలపై నుంచి తన దృష్టిని మరల్చకుండానే మరో వైపున బిజినెస్ ను మొదలెట్టేశాడు. తాజాగా ఆయన సికింద్రాబాద్ లో ఒక జిమ్ సెంటర్ ను స్టార్ట్ చేశాడు. త్వరలోనే సిటీలో మరో ఆరు చోట్ల జిమ్ సెంటర్లను ఏర్పాటు చేసే ఆలోచనలో ఉన్నట్టు సమాచారం. ఇప్పటికే రకుల్ జిమ్ బిజినెస్ ను మొదలెట్టేసింది. నిఖిల్ కూడా జిమ్ బిజినెస్ నే ఎంచుకోవడం విశేషం. హీరోగా కష్టపడి నిలదొక్కుకున్నట్టుగానే, ఈ బిజినెస్ లోను నిఖిల్ రాణిస్తాడేమో చూడాలి.

అన్నా చెల్లెళ్ల అనుబంధాన్ని చాటుతున్న అక్కా చెల్లెళ్లు

ఆదిలాబాద్ : అతను ఓ వీర జవాను.. దేశ సేవకోసం వెళ్లి అకాల మరణం పొందాడు. అప్పటి నుంచి వీర జవాను అక్కాచెల్లెళ్లు తమ సోదరుడి విగ్రహాన్ని ఏర్పాటు చేసి.. ఏటా రాఖీ కడుతున్నారు. వివరాల్లోకి వెళ్తే..నిర్మల్ జిల్లా కేంద్రానికి చెందిన గంగన్న, లక్ష్మీబాయిలకు ముగ్గురు సంతానం. అందులో ఇద్దరు అక్కలు పెద్దవాళ్లు కాగా, వీరమరణం పొందిన కేశవ్ చిన్నవాడు. కేశవ్ ఇద్దరు అక్కలను ఆదిలాబాద్ జిల్లా తాంసి మండల కేంద్రానికి చెందిన అన్నదమ్ములైన వన్నెల గంగారెడ్డి, గంగాధర్‌లకు ఇచ్చి వివాహం జరిపించారు. వీరి తమ్ముడు కేశవ్ 2005లో మిలటరీలో చేరాడు. శ్రీనగర్ ప్రాంతంలో విధులు నిర్వహిస్తున్న సమయంలో వీరమరణం పొందగా, తమ్ముడి మృతదేహాన్ని ఆదిలాబాద్ జిల్లా తాంసిలో అంత్యక్రియలు నిర్వహించారు. వారి పొలంలోనే సోదరుడి విగ్రహాన్ని ఏర్పాటు చేసి గుడి నిర్మించారు. ప్రతీ సంవత్సరం రాఖీ పౌర్ణమి రోజున సోదరుడి విగ్రహానికి అక్కా చెల్లెల్లు వచ్చి రాఖీ కట్టి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అతను తమ మధ్య లేకున్నా తమ గుండెల్లో ఎప్పుడూ ఉంటాడంటుంటారు. ఈ అక్కా చెల్లెల్ల అనురాగం చూసి ప్రతీ ఒక్కరు ఆనందాన్ని వ్యక్తం చేస్తుంటారు. రాఖీ పౌర్ణమినాడు రాఖీ కట్టడమే కాకుండా ఆ వీర జవాను జయంతి, వర్ధంతిని కూడా నిర్వహించి నలుగురికి భోజనం పెడుతారు. తమ్ముడి జ్ఞాపకం ఎప్పుడూ ఉంటుంది.

విగ్రహానికి రాఖీకట్టి భక్తి చాటుకున్న అక్కలు

– రమ, అక్కయ్య, తాంసి, ఆదిలాబాద్ : తమ్ముడు మా నుంచి దూరం అయినప్పటికీ ప్రతిరోజూ జ్ఞాపకం చేసుకుంటాం. తమ్ముడు దేశానికి చేసిన సేవలను నిత్యం స్మరించుకుంటాం. వీరమరణం పొందిన మా తమ్ముడు అందరికీ ఆదర్శంగా ఉంటాడు.

బాధగా ఉన్నా.. గర్వంగా ఉంటుంది : రాజమణి, చెల్లెలు, తాంసి, ఆదిలాబాద్

మా తమ్ముడు మరణించిన బాధ కలచివేస్తున్నప్పటికీ దేశ సేవలో వీరమరణం పొందాడన్న గర్వం ఉంటుంది. రాఖీ కట్టడమే కాకుండా ఘనంగా జయంతి నిర్వహిస్తాం. వర్ధంతి ఘన నివాళి అర్పిస్తాం. యువత మా తమ్ముడిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలి.

ప్రభుత్వానికి కరవు పట్టదా?

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ

అనంతపురం, మేజర్‌న్యూస్ : ఓ పక్క రాష్ట్రంలో కరవు తాండవం చేస్తుంటే ప్రభుత్వ యంత్రాంగం మొత్తం నంద్యాల ఉపఎన్నికలపై దృషి సారించిందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ విమర్శించారు. గోదావరి, కృష్ణా డెల్టా మినహాయిస్తే రాష్ట్రంలో ఎక్కడా రైతులు కనీసం పంటలు వేసుకునే పరిస్థితి కూడా లేదన్నారు. ఇంత దుర్భర పరిస్థితుల్లో రైతులు అల్లాడిపోతుంటే ప్రభుత్వం ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టడం లేదని ఆరోపించారు. అనంతపురంలో నెలకొన్న కరవు పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలించి వాస్తవాలను సీఎం దృష్టికి తీసుకెళ్తామన్నారు

సభ చూసి భయంతో రోడ్లెక్కుతున్నారు

వైసీపీ నేత పార్థసారథి

విజయవాడ, మేజర్‌న్యూస్: వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నంద్యాలలో నిర్వహించిన బహిరంగ సభను చూసి భయంతో టీడీపీ నేతలు రోడ్లెక్కి ధర్నాలు చేస్తున్నారని ఆ పార్టీ నేత కె. పార్థ సారథి విమర్శించారు. సోమవారంనాడు ఆయన విలేకరులతో మాట్లాడుతూ కర్నూలుకు ఇచ్చిన 28 హామీలలో ఎన్ని చేసారో జగన్ అడిగినా సమాధానం కూడా చెప్పలేని పరిస్థితిలో మంత్రులు ఉన్నారని అన్నారు. రాజకీయ స్వార్ధం కోసం, ఓట్ల కోసం రూ. 1200 కోట్లను నంద్యాలకు కేటాయించారని చెప్పారు. సభ్యతా, సంస్కారం గురించి మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. టీడీపీ నేతలకు దమ్ము, నైతిక విలువలు ఉంటే ఫిరాయింపుదారుల చేత రాజీనామా చేయించాలని సవాల్ విసిరారు

అమర్‌నాథ్ దాడిలో ముగ్గురు ఉగ్రవాదుల అరెస్ట్

శ్రీనగర్ : జమ్మూ కాశ్మీర్‌లో అమర్‌నాథ్ యాత్రికులపై దాడులకు పాల్పడ్డ ఘటనలో ఉగ్రవాదులకు సాయపడ్డ అనుమానిత ఉగ్రవాదులను పోలీసులు అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. బిలాల్ అహ్మద్ రేషి, ఐజాజ్ వాగే, జమూర్ అహ్మద్ అనే ముగ్గురు అనుమానిత ఉగ్రవాదులను అరెస్టు చేశామన్నారు. ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబాకు చెందిన నలుగురు ఉగ్రవాదులకు వీరు ఆశ్రయం కల్పించారని చెప్పారు. ఆశ్రయం పొందిన ఉగ్రవాదులు అమర్‌నాథ్ యాత్ర ముగించుకుని వెళుతున్న యాత్రికుల బస్సుపై దాడికి పాల్పడ్డారు. అమర్‌నాథ్ యాత్ర ముగించుకుని వెళుతున్న యాత్రికుల బస్సుపై అనంతనాగ్ జిల్లాలో జూలై 10న విచక్షణారహితంగా కాల్పులకు పాల్పడ్డారు. ఈ సంఘటనలో ఆరుగురు భక్తులు మృతి చెందగా, చికిత్స పొందుతూ మరి ఇద్దరు యాత్రికులు చనిపోయారు.

విద్యార్థి మృతి విషయంలో స్కూల్ సిబ్బంది నిర్లక్ష్యం

మంత్రి గంటా శ్రీనివాసరావు



విశాఖపట్నం,సూర్యప్రతినిధి: స్కూల్లో విద్యార్థుల మధ్య జరిగిన గొడవపై స్పందించిన మంత్రి గంటా శ్రీనివాసరావు స్పందించారు. సోమవారం దానిపై సమీక్ష జరిపారు. ఘటనపై సమగ్ర విచారణ జరపాలని ఆదేశించారు. స్కూలు సిబ్బంది, ప్రిన్స్‌పాల్, విద్యార్థులు, పోలీసులు అందరినీ ఒకే వేదికపై కూర్చోబెట్టి మాట్లాడారు. చిన్నా అనే విద్యార్థి మృతి విషయంలో మాత్రం పాఠశాల సిబ్బంది నిర్లక్ష్యం పూర్తిగా ఉందని మంత్రి పేర్కొన్నారు. సోమవారం స్కులుకు 30 శాతం మంది విద్యార్థులే హాజరయ్యారు. స్కూల్లో మొత్తం 25 మంది విద్యార్థులే కనిపించడంతో మంత్రి సిబ్బందిపై మండిపడ్డారు. ఈ స్కూల్లోకి మాదక ద్రవ్యాలు వస్తున్నట్లు సమాచారం ఉందని, ప్రభుత్వ స్కూళ్లలోకి మాదక ద్రవ్యాలు రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని అధికారులకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు.

విద్యార్థి మృతిపై పూర్తి వివరాలు : ఇద్దరు విద్యార్థుల మధ్య జరిగిన గొడవ చిలికి చిలికి గానివానగా మారింది. ఓ నిండు ప్రాణాన్ని బలికొంది. విశాఖ మధురానగర్ కాలనీలో జీవీఎంసీ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల మధ్య తలెత్తిన స్వల్ప వివాదం విషాదాన్ని నింపింది. తల్లిదండ్రులకు గర్భశోకాన్ని మిగిల్చింది. శాంతిపురానికి చెందిన సిద్ధనాతి చిన్నా(15) మధురానగర్‌లోని జీవీఎంసీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్నాడు. సీతంపేటకు చెందిన 13 ఏళ్ల విద్యార్థి అదే పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్నాడు. వీరిద్దరు చిన్న విషయమై పాఠశాలలో పది రోజుల క్రితం గొడవ పడ్డారు. తర్వాత ఎక్కడ తారసపడినా ఒకరినొకరు దూషించుకోసాగారు. ఈ విషయం ఉపాధ్యాయుల దృష్టికి రావడంతో వారిని పిలిచి సర్ది చెప్పారు. అయినా వారు తీరు మార్చుకోకపోవడంతో వారి తల్లిదండ్రులకూ చెప్పారు. అయినా తీరు మారని ఆ విద్యార్థులు శనివారం మరోసారి పాఠశాల వద్ద గొడవపడ్డారు. తోటి విద్యార్థులు కలగజేసుకుని వారిని విడదీయడంతో గొడవ ఆగిపోయింది. మధ్యాహ్నం భోజనం కోసం ఇంటికి వెళ్తున్న సమయంలో ఎనిమిదో తరగతి చదువున్న విద్యార్థి తన సోదరుడికి ఫోన్‌చేసి, చిన్నాతో జరిగిన గొడవ గురించి చెప్పాడు. అతను తన స్నేహితుడిని వెంటబెట్టుకుని పాఠశాల వద్దకు వచ్చాడు. ముగ్గురూ కలిసి చిన్నాతో ఘర్షణకు దిగారు. దీంతో చిన్నా తన బంధువైన ఇంటర్ చదువుతున్న ఒక విద్యార్థికి కబురు చేశాడు.

కొద్దిసేపట్లో అతడూ అక్కడికి చేరుకున్నాడు. అనంతరం ఇరువర్గాల మధ్య జరిగిన ఘర్షణలో చిన్నా తలకు బలమైన గాయమైంది. దీంతో చిన్నాను కొట్టిన విద్యార్థులే సమీపంలోని ఆస్పత్రికి తీసుకెళ్లారు. చికిత్స పొందుతూ చిన్నా శనివారం అర్ధరాత్రి దాటిన తర్వాత మృతిచెందాడు. చిన్నా తండ్రి సిద్ధనాతి రాము పోలీసులకు ఫిర్యాదు చేయడంతో దాడి చేసి ముగ్గురినీ అదుపులో తీసుకుని విచారిస్తున్నారు. వీరంతా మైనర్లు కావడంతో జువెనైల్ హోంకు తరలించనున్నట్టు పోలీసులు తెలిపారు.

ఎమ్మెల్యేరోజా ఎల్లప్పుడూ వైసీపీలో ఉండాలి

పిఠాపురం ఎమ్మెల్యే వర్మ

తూర్పుగోదావరి,సూర్యప్రతినిధి: వైసీపీ ఎమ్మెల్యే రోజాపై పిఠాపురం ఎమ్మెల్యే వర్మ మండిపడ్డారు. రోజా మాట్లాడుతుంటే మహిళలు చెవులు మూసుకుంటున్నారని,వస్త్ర సంప్రదాయం గురించి మరొకరికి చెప్పే అర్హత రోజాకు లేదని ఆయన అన్నారు. వస్త్ర సంప్రదాయాలన్నింటినీ రోజా సినిమాల్లో చూపించేశారని వర్మ ఎద్దేవా చేశారు.రోజా సినిమాలు,జబర్దస్త్,రచ్చబండ, ప్రోగ్రాంలు కుటుంబ సభ్యులతో కలిసి చూస్తే వారే చెంప పగులగొడతారని ఆయన అన్నారు. రోజా ఎల్లప్పుడూ వైసీపీలో ఉండాలని కోరుకుంటున్నానని,రోజా వైసీపీలో ఉన్నంత కాలం ఆపార్టీ ప్రతిపక్షంలోనే ఉంటుందని ఎమ్మెల్యే వర్మ అన్నారు.

నంద్యాల ఉప ఎన్నిక సున్నితమైంది

ఈసీ భన్వర్ లాల్

హైదరాబాద్,సూర్యప్రతినిధి: నంద్యాల ఉప ఎన్నికను సున్నితమైందిగా భావిస్తున్నామని ఈసీ భన్వర్ లాల్ అన్నారు.సోమవారం ఆయన మాట్లాడుతూ నంద్యాల ఉప ఎన్నికకు భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు బాధ్యతను ఏపీఎస్పీ, కేంద్రా బలగాలకు అప్పగిస్తున్నట్లు తెలిపారు. ఏడు కంపెనీల కేంద్ర బలగాలు కావాలని కోరినట్లు తెలిపారు. స్థానిక పోలీసులకు ఇతర బాధ్యతలు అప్పగిస్తామని భన్వర్‌లాల్ అన్నారు.

బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో రక్షాబంధన్

హైదరాబాద్, మేజర్‌న్యూస్: మహిళా మోర్చా ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో సోమవారం ఉదయం రక్షాబంధన్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కె.లక్ష్మణ్, కేంద్ర కార్మిక, ఉపాధి కల్పానా శాఖమంత్రి బండారు దత్తాత్రేయ, బీజేపీ శాసనసభా పక్ష నేత కిషన్ రెడ్డి, ఎమ్మెల్సీ రాంచందర్‌రావు, ఎమ్మెల్యే చింతల రాంచంద్రారెడ్డి, నల్ల ఇంద్రసేనా రెడ్డి, టి.ఆచారి తదితరులకు మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు ఆకుల విజయ రాఖీలు కట్టారు.

మొదటి పేజీ తరువాయి

మత్తు బాగోతంలో మరింత మంది

హైదరాబాద్‌కు మత్తు పదార్థాలు సరఫరా చేసినట్టు విచారణలో వెల్లడైందని సమాచారం. తాను డ్రగ్స్ వాడుతున్నట్టు పోలీసులతో చెప్పినట్టు తెలిసింది. కమింగ దగ్గర వందల మంది డ్రగ్స్ వినియోగదారుల జాబితా ఉన్నట్టు సిట్ గుర్తించింది. సీనియర్ సాఫ్ట్‌వేర్ ఇన్‌స్టాలర్ నిపుణుడిగా పేరు పొందిన అతడు హైదరాబాద్ యువతిని పెళ్లి చేసుకుని ఇక్కడే స్థిర నివాసం ఏర్పచుకున్నాడు. ఇంటి నుంచే అతడు డ్రగ్స్ దందా సాగిస్తున్నట్టు సమాచారం. మూడు రోజుల కస్టడీ ముగియడంతో పోలీసులు అతడిని సోమవారం రంగారెడ్డి జిల్లా కోర్టులో హాజరుపరిచారు.

మొదటి పేజీ తరువాయి

చైనాకు అంత సీన్ లేదు

ఉంది. ఇక్కడ పది రూపాయల నుంచి వస్తువులు దొరుకుతాయి. దాంతో భారతీయులు ఈ వస్తువులను ఎగబడి కొంటారు. అయితే, డోక్లామ్ వివాదం నేపథ్యంలో భారత్‌ను మోకరిల్లేలా చేయాలని చైనా... చైనా తోక కత్తిరించాలని భారత్ తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి. ఈ నేపథ్యంలో గత వారం భారత్‌లోని గ్లాండ్ ఫార్మాను సొంతం చేసుకోవడం ద్వారా అమెరికా ఫార్మా రంగంలో కాలు మోపాలని భావించిన చైనా సంస్థ షాంఘై ఫోసన్ ఫార్మాస్యూటికల్ కంపెనీకి అనుమతులు నిరాకరించిన సంగతి తెలిసిందే. తాజాగా కుప్పలు తెప్పలుగా భారత విపణిలోకి వచ్చిపడుతున్న చైనా టైర్లపై యాంటీ డంపింగ్ డ్యూటీని విధించాలని భారత ప్రభుత్వం భావిస్తోంది. తక్కువ ధరకు చైనా టైర్లు లభిస్తుండడంతో దేశీయ కంపెనీలకు రక్షణ కల్పించే ఉద్దేశంతో చైనా టైర్ల దిగుమతులపై సుంకం విధించాలని నిర్ణయించింది. టన్నుకు 452.33 డాలర్ల (సుమారు 29 వేల రూపాయలు) సుంకం విధించే అవకాశం ఉంది. ఈ మేరకు వాణిజ్య మంత్రిత్వశాఖకు చెందిన పరిశోధన విభాగం డెరెక్టరేట్ జనరల్ ఆఫ్ యాంటీ డంపింగ్ అండ్ డ్యూటీస్ (డీజీఏడీ) నివేదిక తయారు చేస్తోంది. ఈ నివేదికలో చైనా టైర్ల దిగుమతుల కారణంగా దేశీయ టైర్ల కంపెనీలు ఎదుర్కొంటున్న సమస్యలు పొందుపరచనుంది. అంతే కాకుండా చాలా కాలంగా అపోలో టైర్స్, జేకే టైర్ ఇండస్ట్రీస్, సియట్ లిమిటెడ్ కోరుతున్నట్టు చైనా నుంచి దిగుమతి అయ్యే ట్యూబ్‌లెస్ టైర్లపై సుంకం విధించాలన్న డిమాండ్‌పై పోరాడుతున్న ఆటోమోటివ్ టైర్ మ్యానుఫ్యాక్చర్స్ అసోసియేషన్ (ఏటీఎంఏ) దరఖాస్తును కూడా పరిశీలించనుంది. ఈ నేపథ్యంలో చైనా నుంచి దిగుమతి అయ్యే టైర్లపై టన్నుకు 277.53 డాలర్ల నుంచి 452.33 డాలర్ల మధ్య సుంకం విధించాలని డీజీఏడీ సిఫారసు చేసింది. ఈ సందర్భంగా చైనా నుంచి దిగుమతి అవుతున్న టైర్ల వివరాలు తెలుపుతూ 2012-13 సంవత్సరాల్లో కేవలం 4,146 టన్నులు దిగుమతి కాగా, ఈ దిగుమతులు 2014 జూలై - 2015 జూన్ వరకు 52,092 టన్నులకు చేరిందని తెలిపింది. దీంతో ఈ నివేదికను అనుసరించి చైనా నుంచి దిగుమతి అయ్యే టైర్లపై సుంకం విధించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించినట్టు తెలుస్తోంది. దీంతో చైనాకు తొలి వాణిజ్య షాక్ ఇచ్చే అవకాశం కనిపిస్తోంది. చైనా ఇంకా దిగిరాని పక్షంలో భారత్ తదుపరి మరిన్ని వస్తువులను నిషేధించే అవకాశాలు కనిపిస్తున్నాయి.

ఉత్తర కొరియాకు కీలక సూచన చేసిన చైనా : తన మిత్ర దేశం ఉత్తర కొరియాకు చైనా కీలక సూచన చేసింది. ప్రస్తుత పరిస్థితుల్లో మంచి నిర్ణయం తీసుకుని ముందుకు సాగాల్సిన అవసరం ఉందని, క్షిపణి పరీక్షలు, న్యూక్లియర్ టెస్టులను ఆపేయాలని సూచించింది. ఆగ్నేయాసియా దేశాల భేటీలో ఉత్తర కొరియా విదేశాంగ శాఖ మంత్రి రి యాంగ్ హోతో భేటీ సందర్భంగా చైనా విదేశాంగ శాఖ మంత్రి వాంగ్ ఈ మేరకు సలహా ఇచ్చారు. తద్వారా, క్షిపణి పరీక్షల నేపథ్యంలో ఉత్తర కొరియాపై ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి విధించిన ఆంక్షలకు సంబంధించి చర్చలు జరపడానికి అవకాశం ఉంటుందని సూచించారు. రానున్న రోజుల్లో క్షిపణి పరీక్షలను నిర్వహించడం ద్వారా ఐక్యరాజ్య సమితి నిర్ణయాలను ధిక్కరించడం చేయరాదని వాంగ్ తెలిపారు. ఉద్రిక్తతలు పెరగకుండా వ్యవహరించాలని అమెరికా, ఉత్తర కొరియాలకు విన్నవిస్తున్నామని చెప్పారు.

కేసీఆర్ కొత్త నాటకం



ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2011లో కేసు నమోదు చేసిన సీబీఐ అధికారులు కేసీఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాత ఆయన్ని మూడుసార్లు విచారించారని తెలిపారు. నోట్లరద్దు, జీఎస్టీ బిల్లు, రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి ఎన్నికలు ఇలా ఏవి తీసుకున్నా బీజేపీ పాలిత రాష్ట్రాల సీఎంల కంటే ముందే తెలంగాణ ముఖ్యమంత్రి మద్దతు పలుతున్నారని అన్నారు. జీఎస్టీ విషయంలో కోర్టును ఆశ్రయిస్తామంటూ...ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలను ఏమార్చే ప్రయత్నం చేస్తున్నారని రేవంత్‌రెడ్డి విమర్శించారు. జీఎస్టీ నష్టాలపై అసెంబ్లీలో చర్చించకుండా బిల్లును ఆమోదించారని, సహారా, ఈఎస్ఐ కుంభకోణాల్లో సీబీఐ కేసుల నుంచి తప్పించుకునేందుకే కేంద్రానికి కేసీఆర్ మద్దతు ఇచ్చారని రేవంత్ అన్నారు. కేసు విషయాన్ని తాము బయట పెట్టడంతో.. కేసీఆర్ జీఎస్టీపై కొత్త డ్రామాకు తెరతీశారని రేవంత్‌రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. జీఎస్టీ అమలు రాష్ట్రంలోని నిర్మాణ రంగంతో పాటు ఇతర రంగాలపై ప్రతికూల ప్రభావం చూపుతుందని బిల్లుకు ఆమోదం తెలిపినప్పుడు కేసీఆర్‌కు తెలియదా? అని ప్రశ్నించారు. ప్రాజెక్టులు, ఇతర నిర్మాణాలపై 18శాతం జీఎస్టీ విధించడం వల్ల రాష్ట్రంపై తీవ్ర ప్రభావం చూపుతుందని ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్ చెప్పినా.. మరుసటి రోజు ఎలాంటి ప్రభావం చూపదని సీఎస్ ఎందుకు ప్రకటన జారీ చేశారని నిలదీశారు. తాము చేస్తున్న ఆరోపణలు నిజం కాదనుకుంటే కేసులు పెట్టుకోవచ్చని రేవంత్‌రెడ్డి సవాల్ చేశారు.

జీఎస్టీపై ఇప్పుడు ఎందుకు యూ టర్న్ తీసుకుంటున్నారు?

: ముఖ్యమంత్రి కే. చంద్రశేకరరావు ఏం ఆశించి మొదట జీఎస్టీకి మద్దతు ఇచ్చారని, ఇప్పుడు మళ్లీ ఎందుకు యూటర్న తీసుకున్నారని టీ టీడీపీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ప్రశ్నించారు. ప్రాజెక్టుల్లో కమిషన్ తగ్గుతుందని కేసీఆర్ ఆందోళన చెందుతున్నారని ఆయన విమర్శించారు. కల్లూరులో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణం నాసిరకంగా జరుగుతుందని, సమగ్ర విచారణ జరపాలని సండ్ర వీరయ్య డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ నేత వేం నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వెంకయ్య భావోద్వేగం



6.5లక్షల మంది మాత్రమే ఉన్నారని వెంకయ్యనాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి కామినేని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్వేగానికి లోనైన వెంకయ్య : నెల్లూరు, సూర్య ప్రధాన ప్రతినిధి : చిన్నతనంలోనే తల్లిని కోల్పోయిన తనకు భారతీయ జనతా పార్టీ (భాజపా) ఎంతో ఇచ్చిందని ఉప రాష్ట్రపతిగా ఎన్నికైన వెంకయ్యనాయుడు అన్నారు. ఉప రాష్ట్రపతిగా ఎన్నికైన సందర్భంగా సోమవారం సాయంత్రం నెల్లూరు వీఆర్ కళాశాల మైదానంలో నిర్వహించిన ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాన్య కుటుంబం నుంచి అంచెలంచెలుగా ఎదిగానని చెప్పారు. చిన్నతనంలోనే తల్లిని కోల్పోయిన తనకు పార్టీ అత్యున్నత పదవులిచ్చి ఉన్నతస్థానంలో నిలిపిందని గుర్తు చేసుకున్నారు. అలాంటి పార్టీని వీడడం బాధగా ఉందంటూ ఒకింత ఉద్విగ్నానికి గురయ్యారు. సభావేదికపై కంటతడి పెట్టారు.


ఆ ఇద్దరే నాకు మార్గదర్శకులు : తన జీవితంలో దుర్గాప్రసాద్, సోమయ్య అనే ఇద్దరు వ్యక్తులు మార్గదర్శకులుగా ఉన్నారని వెంకయ్య అన్నారు. సంఘం తనకు వ్యక్తిత్వాన్ని ఇస్తే ఏబీవీపీ తనకు నాయకత్వాన్ని నేర్పిందని, క్రమశిక్షణ, పట్టుదల, అంకితభావం అలవర్చిందన్నారు. ఉపాధ్యాయులు, నాయకులను పేరుపేరునా గుర్తుచేసుకున్నారు.

నెల్లూరులో వెంకయ్యకు జననీరాజనం : ఉపరాష్ట్రపతిగా ఎన్నికై తొలిసారి సొంత జిల్లా నెల్లూరుకు విచ్చేసిన తెలుగుతేజం వెంకయ్య నాయుడుకు ప్రజలు ఘనస్వాగతం పలికారు. తిరుపతి నుంచి హెలికాప్టర్‌లో పోలీసు కవాతు మైదానానికి చేరుకున్న ఆయనకు రాష్ట్రమంతలు నారాయణ, కామినేని శ్రీనివాస్, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, కలెక్టర్ ముత్యాల రాజు స్వాగతం పలికారు. పలువురు ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు పుష్పగుచ్ఛాలు ఇచ్చి శాలువాలతో అభినందించారు. అనంతరం పోలీసు కవాతు మైదానం నుంచి వీఆర్సీ కళాశాల వరకు నిర్వహించిన భారీ ర్యాలీలో అడుగడుగునా పూల వర్షం కురిపిస్తూ ప్రజలు సాదరస్వాగతం పలికారు. రోడ్డుకు ఇరువైపులా త్రివర్ణ రంగుల బెలూన్లు చేతపట్టి విద్యార్థులు అడుగడుగునా నేలు చల్లుతూ స్వాగతం పలికారు. 1500 మీటర్ల జాతీయ జెండాతో విద్యార్థులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. నగర వీధుల్లో దారిపొడువునా ప్రజలు వెంకయ్యకు నీరాజనాలు పలికారు. ర్యాలీ అనంతరం ఆత్మీయ అభినందన సభలో వెంకయ్య మాట్లాడారు.

నంద్యాల రసవత్తరం

చెందిన రెండు నామినేషన్లు చెల్లుతాయని తేల్చారు. దీంతో నంద్యాల నామినేషన్ల పరిశీలన ప్రక్రియ ఘట్టం ముగిసింది. వైకాపా అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డి దాఖలు చేసిన నామినేషన్ చెల్లదంటూ తెలుగుదేశం పార్టీ నేతలు రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు చేశారు. ఆయన నామినేషన్ పత్రాన్ని నోటరీ చేసిన న్యాయవాది రామతులసీ రెడ్డి లైసెన్స్ ముగియడంతో ఆ సంతకం చెల్లదని, శిల్పా నామినేషన్‌ను తిరస్కరించాలని కోరారు. దీంతో వైకాపా నేతలు కూడా తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి ఐటీ రిటర్న్‌కు సంబంధించిన పూర్తి వివరాలు నామినేషన్‌లో పేర్కొనలేదని, అందువల్ల ఆయన నామినేషన్‌ను తిరస్కరించాలని ఫిర్యాదు చేశారు. దీంతో ఆ రెండు నామినేషన్లను పక్కనబెట్టిన అధికారులు మిగతా వాటిని పరిశీలించారు. అనంతరం ఈ వ్యవహారంపై కొంత తర్జనభర్జన జరిగింది. దీంతో న్యాయనిపుణుల సలహా తీసుకున్న రిటర్నింగ్ అధికారి రెండు నామినేషన్లను ఆమోదిస్తున్నట్టు తెలిపారు. నామినేషన్లలో చిన్నచిన్న లోపాలు ఉన్న మాట వాస్తమే అయినప్పటికీ అవి సరిచేసుకోవచ్చన్నారు. పోటీచేస్తున్న అభ్యర్థి అఫిడవిట్‌లో అన్ని వివరాలు ఉన్నాయా? లేదా? అనేదే ముఖ్యమైన అంశమని, లాయర్ లైసెన్స్, రెన్యువల్ అంశాన్ని సెకండరీగా భావించారు. ఇందుకోసం పలువురు న్యాయ నిపుణుల సలహాలు, ఎన్నికల ప్రవర్తనా నియమావళి తదితర అంశాలను పరిశీలించి వారిద్దరి నామినేషన్లను ఆమోదించినట్టు తెలిపారు.

అమరావతి డ్రాఫ్ట్ డిక్లరేషన్ రెడీ



భవనాల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సుమిత దావ్రా, మహిళాభివృద్ధి, శిశుసంక్షేమ శాఖ కార్యదర్శి సునీత, పాఠశాల విద్య శాఖ కమిషనర్ సంధ్య రాణి, దేవాదాయ శాఖ కమిషనర్ అనురాధ, రిజిస్ట్రార్ మమత, మాజీ రిజిస్ట్రార్ విజయలక్ష్మి, సామాజిక శాస్త్రాల డీన్ కృష్ణ కుమారి, అకడమిక్ ప్రోగ్రామ్స్ అండ్ అడ్మినిస్ట్రేషన్ హెడ్ జానకి, రెక్టార్ ఉమ వెన్నం, ప్రపంచ బ్యాంక్ ఆరోగ్యం, సమతులాహారం టెక్నికల్ కన్సల్టెంట్ లక్ష్మీ దుర్గ, వివిధ కళాశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఎకరానికి నీరు

నుంచి పూర్తి సహకారం అందడంతో భారీ ప్రాజెక్టులు నిర్మిస్తున్నట్టు చెప్పారు. పురుషోత్తపట్నం ఎత్తిపోతల నిర్మాణ పనుల్ని సీఎం పరిశీలించారు. ఇక్కడ జరుగుతున్న పనుల ప్రగతిని అడిగి తెలుసుకున్నారు. ఆగస్టు 15 నాటికల్లా రెండు పైపుల ద్వారా ఏలేరు జలాశయానికి నీరందిస్తామన్నారు. సోమవారం తూర్పుగోదావరి జిల్లా సీతానగరానికి చేరుకున్న సీఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద కాసేపు పార్టీ నేతలతో మాటాల్డఆరు. రోడ్డు మార్గంలో పురుషోత్తపట్నం ఎత్తిపోతల నిర్మాణ స్థలానికి చేరుకున్నారు. ఫొటో ప్రదర్శనను అక్కడ తిలకించారు. పనులు జరుగుతున్న తీరును పరిశీలించారు. పంప్‌హౌస్, పైపులైన్ల పనులకు సంబంధించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడ ుతూ పట్టిసీమ ఎత్తిపోతల ద్వారా కృష్ణా డెల్టాలో 14లక్షల ఎకరాల్లో పంటలకు నీరిచ్చి అద్భుతమైన ఫలితాలను సాధించినట్టు చెప్పారు. పురుషోత్తపట్నం ఎత్తిపోతల బహుళ ప్రయోజనాలు కల్గిన భారీ నీటి పారుదల పథకమన్నారు. పట్టిసీమ, పురుషోత్తపట్నం నిర్మాణాలను అడ్డుకొనేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనుల్ని సీపీఐ జాతీయ నేత నారాయణ, లోక్‌సత్తా వ్యవస్థాపక అధ్యక్షుడు జయప్రకాశ్ నారాయణ సందర్శించి పనులు బాగా జరుగుతున్నాయని చెప్పారని సీఎం అన్నారు. ప్రతిఒక్కరూ మనస్ఫూర్తిగా ప్రాజెక్టులు పూర్తయ్యేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కొంతమంది కావాలని రైతుల్ని రెచ్చగొట్టినా వారుమాత్రం నీటి ప్రాజెక్టులు పూర్తయ్యేందుకు సహకరించారన్నారు. ఈ కార్యక్రమంలో సీఎం వెంట డిప్యూటీ సీఎం చినరాజప్ప, నీటిపారుదల శాఖ మంత్రి దేవినేని ఉమా, ఎంపీ మురళీ మోహన్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఉన్నారు.

పురుషోత్తపట్నం ఎత్తిపోతల పరిశీలన...

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సోమవారం పురుషోత్తపట్నం ఎత్తిపోతలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టిసీమ, పురుషోత్తపట్నం పథకాలు చేపట్టడం తన అదృష్టమని అన్నారు. ప్రాజెక్టులు రావటం ఇష్టంలేక కొంతమంది రైతులను రెచ్చగొడుతున్నారని వైసీపీని ఉద్దేశించి చంద్రబాబు అన్నారు. జూన్ మొదటి వారంలో ఖరీఫ్‌కు నీళ్లు ఇచ్చామని, 2019 నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేస్తామని సీఎం స్పష్టం చేశారు. ఈనెల 15న పురుషోత్తపట్నం లిఫ్ట్ నుంచి నీళ్లు ఇస్తామని హామీ ఇచ్చారు. విశాఖకు 10 టీఎంసీల నీళ్లు తరలిస్తామని సీఎం చంద్రబాబు చెప్పారు.

అన్నా చెల్లెళ్ల అనుబంధాన్ని చాటుతున్న అక్కా చెల్లెళ్లు

ఆదిలాబాద్: అతను ఓ వీర జవాను.. దేశ సేవకోసం వెళ్లి అకాల మరణం పొందాడు. అప్పటి నుంచి వీర జవాను అక్కాచెల్లెల్లు తమ సోదరుడి విగ్రహాన్ని ఏర్పాటు చేసి.. ఏటా రాఖీ కడుతున్నారు. వివరాల్లోకి వెళ్తే..నిర్మల్ జిల్లా కేంద్రానికి చెందిన గంగన్న, లక్ష్మీబాయిలకు ముగ్గురు సంతానం. అందులో ఇద్దరు అక్కలు పెద్దవాళ్లు కాగా, వీరమరణం పొందిన కేశవ్ చిన్నవాడు. కేశవ్ ఇద్దరు అక్కలను ఆదిలాబాద్ జిల్లా తాంసి మండల కేంద్రానికి చెందిన అన్నదమ్ములైన వన్నెల గంగారెడ్డి, గంగాధర్‌లకు ఇచ్చి వివాహం జరిపించారు. వీరి తమ్ముడు కేశవ్ 2005లో మిలటరీలో చేరాడు. శ్రీనగర్ ప్రాంతంలో విధులు నిర్వహిస్తున్న సమయంలో వీరమరణం పొందగా, తమ్ముడి మృతదేహాన్ని ఆదిలాబాద్ జిల్లా తాంసిలో అంత్యక్రియలు నిర్వహించారు. వారి పొలంలోనే సోదరుడి విగ్రహాన్ని ఏర్పాటు చేసి గుడి నిర్మించారు. ప్రతీ సంవత్సరం రాఖీ పౌర్ణిమ రోజున సోదరుడి విగ్రహానికి అక్కా చెల్లెల్లు వచ్చి రాఖీ కట్టి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. రాఖీ పౌర్ణమినాడు రాఖీ కట్టడమే కాకుండా ఆ వీర జవాను జయంతి, వర్ధంతిని కూడా నిర్వహించి నలుగురికి భోజనం పెడుతారు.

తమ్ముడి జ్ఞాపకం ఎప్పుడూ ఉంటుంది : రమ, అక్కయ్య, తాంసి, ఆదిలాబాద్

తమ్ముడు మా నుంచి దూరం అయినప్పటికీ ప్రతిరోజూ జ్ఞాపకం చేసుకుంటాం. తమ్ముడు దేశానికి చేసిన సేవలను నిత్యం స్మరించుకుంటాం. వీరమరణం పొందిన మా తమ్ముడు అందరికీ ఆదర్శం.

బాధగా ఉన్నా.. గర్వంగా ఉంటుంది : – రాజమణి, చెల్లెలు, తాంసి, ఆదిలాబాద్

మా తమ్ముడు మరణించిన బాధ కలచివేస్తున్నప్పటికీ దేశ సేవలో వీరమరణం పొందాడన్న గర్వం ఉంటుంది. రాఖీ కట్టడమే కాకుండా ఘనంగా జయంతి నిర్వహిస్తాం. వర్ధంతి ఘన నివాళి అర్పిస్తాం.



కరీంనగర్ నుంచే కేసిఆర్ పతనం

- కేసిఆర్ పచ్చి అబద్దాల కోరు
- మీరాకుమారి దయవల్ల కేసిఆర్ కుటుంబం అధికారంలోకి
- కమీషన్‌ల కోసమే మిషన్ భగీరథ
- అసమర్దతను కప్పిపుచ్చుకునేందుకే కాంగ్రెస్‌పై విమర్శలు
- వచ్చే ఎన్నికల్లో టీఆర్ఎస్ పార్టీని ప్రజలు తరిమికోడుతారు
- టిపిసిసి అధ్యక్షులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

కరీంనగర్ –సూర్య ప్రధానప్రతినిధి : రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ఇచ్చిన హామిలను నిలబెట్టుకొమ్మని మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్ దీక్ష చేస్తున్నాడని సన్నాసి దద్దమ్మ అయిన కేసిఆర్ ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ప్రజల పక్కదోవ పట్టించే విధంగా వ్యవహరిస్తున్నాడని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం కరీంనగర్‌లో మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్ మెడికల్ కాలేజీ ఏర్పాటును కోరుతూ చేస్తున్న ఆమరణ నిరాహార దీక్షను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రతిపక్షాలను సన్నాసి దద్దమ్మాల్లా అభివర్ణించడం దద్దమ్మలు చేసే పనేనని ఆయన ఎద్దేవ చేశారు. టీఆర్ఎస్, కేసిఆర్‌కు రాజకీయ చరిత్ర కరీంనగర్ నుండే ప్రారంభం అయిందని ప్రస్తుతం కేసిఆర్ పతనం కూడా కరీంనగర్ నుండే మొదైలందని జోస్యం చెప్పారు. అప్పటి లోక్‌సభ స్పీకర్ మీనాకుమారి దయవల్లే కేసిఆర్ కుటుంబానికి అధికారం దక్కిందని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం లోక్‌సభలో బిల్లు పాస్‌కావడానికి మీనాకుమారి ఎంతగానో కృషి చేశారని గుర్తు చేశారు. అలాంటి మహిళా నేరెళ్లకు వచ్చి కంటతడి పెడితే కేసిఆర్ వ్యంగ్యంగా విమర్శించడం మూర్ఖత్వం అన్నారు. కేసిఆర్ తెలంగాణ కోసం ఆమరణ నిరాహార చేపడితే డిసెంబర్ 7 రాత్రి మీనాకుమారికి ప్రస్తుత ఎంపి కవిత ఫోన్ చేసి తన తండ్రి ప్రాణాపాయ స్థితిలో ఉన్నాడని తెలంగాణపై నిర్ణయం తీసుకోమ్మని వేడుకోందా లేదా కవిత చెప్పాలని కోరారు. ఎన్నికల్లో ఓడిపోతామని అభద్రత భావంతో కేసిఆర్ మాట్లాడుతున్నాడని తెలిపారు. రూ. 40 వేల కోట్ల ప్రజాధనాన్ని మిషన్‌భగీరథ కోసం వృధా చేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. కమీషన్‌ల కోసమే ఈ మిషన్ భగీరథ చేపడుతున్నారని అన్నారు. కేటిఆర్ ఆర్థిక అభివృద్ది కోసమే రాష్ట్రంలో అనేక పథకాలను ప్రవేశపెట్టారని, ప్రజల కోసం కాదని తెలిపారు. రాష్ట్రంలోని విద్యుత్ అవుట్‌సోర్సింగ్, సింగరేణి డిసెండెంట్ల విషయంలో కోర్టుకు వెళ్లింది టీఆర్ఎస్ వాళ్ల, కాంగ్రెస్ వాళ్ల కేసిఆరే చెప్పాలని అన్నారు. కోర్టుకు వెళ్లింది టీఆర్ఎస్ వాళ్లైతే కాంగ్రెస్‌వాళ్లపైకి నెట్టుతున్న పనికి మాలిన ప్రభుత్వం టీఆర్ఎస్ ఏనని అన్నారు. ఓ పక్క జీవోలు జారీ చేస్తు మరో పక్క వారి రహస్య వ్యక్తులతో కోర్టులో కేసులు వేస్తు ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. ఎంత సన్నసులైతే,దద్దమ్మలైతే మూడెళ్ల నుంచి ఒక ఉద్యోగ ప్రకటన చేయలేదో అర్థం అవుతుందన్నారు. అసమర్దతను కప్పిపుచ్చుకునేందుకే కాంగ్రెస్‌పై విమర్శలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో టీఆర్ఎస్ పార్టీని ప్రజలు తరిమి కొడుతారని తెలిపారు. కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చాక కరీంనగర్‌లో మెడికల్ కాలేజీ మంజూరీ చేస్తుందని హామీ ఇచ్చారు. ఈ ఆమరణ నిరహార దీక్షకు రాష్ట్ర మాజీమంత్రి షబీర్ ఆలీ సంఘీభావం తెలిపి మాట్లాడుతూ ఆనాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి తెలంగాణ కావాలా, మెడికల్ కాలేజి కావాలా అని అడిగితే ముందుకు తెలం గాణ కావాల్లాన్న వ్యక్తి పొన్నం ప్రభాకర్ అన్నారు. తెలంగాణ పట్ల అణచిత వ్యాఖ్యలు చేసిన కిరణ్‌కుమార్‌రెడ్డిని గాలిలో కలిపేస్తామన్నా మొనగాడు పొన్నం అని గుర్తు చేశారు. తెలంగాణ తల్లి ఇచ్చిన తల్లి మీనాకుమారి వస్తే సభకు అనుమతి ఇవ్వకుండా మీనాకుమారి గీరాకుమారి అంటు వ్యంగ్యంగా మాట్లాడిన వ్యక్తి కేసిఆర్ అన్నారు. మూడు గంటలు ప్రెస్‌మీట్ పెట్టి కుక్కలాగా కుయ్యే కుయ్యేమని మొత్తుకుంటే మనమంతా నవ్వుకున్నామన్నారు. నేరెళ్లలో జరిగిన సంఘటనకు క్షమాపన చెప్పకుండా దళితులను కించపరిచే విధంగా మాట్లాడిన కేసిఆర్‌కు దళితులు తగిన గుణపాటం చెబుతారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నీతిఆయోగ్, జీఎస్టికి కేసిఆర్ మొదట మద్దతు ఇచ్చారని తెలిపారు. ప్రస్తుతం వీటిపై తాను రాజీలేని పోరాటం చేస్తానని ప్రజలను మరోసారి మోసం చేయడానికి ప్రయత్నిస్తున్నారని అన్నారు. ఊసరవెల్లి రాజకీయాలకు కేసిఆర్ పెట్టింది పేరని తెలిపారు. చెంప పెల్లుమని గువ్వ గుయ్యుమనే కేసిఆర్ డైలాగ్ అమలు అయ్యే రోజులు దగ్గరపడ్డాయని తెలి



పారు. కరీంనగర్‌లో మెడికల్ కాలేజి ఏర్పాటు చేస్తామని హామి ఇచ్చి, సిద్దిపేటలో ఏర్పాటు చేయడం వెనుకాల ఉన్న మతలబు ఏమిటో కేసిఆర్ చెప్పాలని కోరారు. ఈ దీక్షలో సిఎల్పి ఉపపక్ష నేత జీవన్‌రెడ్డి, టి. కాంగ్రెస్ మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు నేరెళ్ల శారద, కాంగ్రెస్‌పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు కటుకం మృత్యుంజయం, మల్లు రవి, సత్యనారాయణ, ఆరెపల్లి మోహన్, ఉమ్మడి జిల్లానుంచి వచ్చిన కాంగ్రెస్ శ్రేణులు, ప్రజలు తదితరులు పాల్గోన్నారు.

పొన్నం సుగర్ లెవల్స్ పడిపోతున్నాయి..

కరీంనగర్‌లో ప్రభుత్వ మెడికల్ కళాశాల కోసం మాజి ఎంపి పొన్నం ప్రభాకర్ చేపట్టిన ఆమరణ నిరహార దీక్ష సోమవారానికి మూడో రోజుకు చేరింది. పొన్నం ఆరోగ్యంక్రమేణా క్షీణిస్తుంది. జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధాకారి డాక్టర్ రాజేశం ఆయనకు వైద్య పరిక్షలు చేసి షుగర్ లెవల్స్ పడిపోయాయని, నీళ్లు తాగుతుండాలని, దీక్ష విరమించుకోవాలని సూచించారు. లేకుంటే మూత్రపిండాలు, గుండెపై ప్రభావం చూపుతుందన్నారు. వైద్యపరీక్షల నివేదికను ఉన్నతాధికారులకు పంపుతామని డాక్టర్ రాజేశం తెలిపారు. ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇచ్చే వరకు దీక్ష విరమించేది లేదని పొన్నం స్పష్టం చేశారు.

ప్రగతిభవన్‌లో ఘనంగా రాఖీ పౌర్ణమి



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి : ప్రగతి భవన్ లో రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్యమంత్రి కేసీఆర్ సోదరీమణులు విమల, సకల, జయ, లక్ష్మిబాయి, వినోదలు ప్రగతి భవన్‌లో సీఎం కేసీఆర్‌కు రాఖీ కట్టి అన్నాచెల్లెళ్ల అనుబంధాన్ని చాటారు. రాఖీ కట్టిన అక్కకు సీఎం పాదాబివందనం చేశారు. అనంతరం సీఎం దంపతులు ఆమెకు పట్టుచీర బహూకరించారు. వీరితో పాటు టీఆర్ఎస్‌పార్టీకి చెందిన ఎమ్మెల్యే గొంగడి సునీత, కరీంనగర్ జడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమ సీఎంకు రాఖీ కట్టారు. సీఎం మనుమడు హిమాన్షుకు కేసీఆర్ దంపుత సమక్షంలో చెల్లి రాఖీ కట్టారు. రాఖీ కట్టిన చెల్లికి పట్టువస్త్రాలను బహూకరించారు.

కేటీఆర్‌కు రాఖీ కట్టిన కవిత



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః రక్షా బంధన్ పండుగ సందర్భంగా రాష్ట్ర పురపాలక,చేనేత,జౌళి,ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి కె.తారక రామారావుకు ఆయన సోదరి కవిత రాఖీ కట్టారు. సిస్టర్ ఫర్ ఛేంజ్‌కు పిలుపునిచ్చిన కవిత కేటీఆర్‌కు రాఖీ కట్టిన అనంతరం హెల్మెట్‌ను బహుకరించారు. అనంతరం కేటీఆర్ తన సోదరికి చేనేత చీరను బహుమతిగా ఇచ్చారు. ఈరోజు రక్షా బంధన్‌ని పురస్కరించుకుని అక్కాచెలెళ్లు తమ సోదరులకు రాఖీలు కడుతూ ఎంతో ఉత్సాహంగా వేడుక చేసుకుంటున్నారు. ఇందుకు సెలబ్రిటీలు మినహాయింపుకాదు. రాఖీ సందర్భంగా రాష్ట్ర ఐటీ పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ తన ట్విటర్ ఖాతాలో ఓ వీడియో పోస్ట్‌చేశారు. ఈ వీడియో షోషల్‌మీడియాలోహల్‌చల్ చేస్తున్నది. ఓ చిట్టితల్లి పాఠశాల నుంచి వచ్చే తన అన్న కోసం రోడ్డుపై ఎదురు చూస్తుంటుంది. అన్న స్కూల్ బస్సు వచ్చి ఆగగానే పరిగెత్తుకుంటూ వెళ్లి తన అన్నను హత్తుకుంటుంది. కేటీఆర్ ఈ వీడియోను షేర్ చేస్తూ.. అన్నాచెల్లెళ్ల అనుబంధం ఇంత కంటే గొప్పగా ఉండదు. నా ప్రియమైన సోదరి కవితకు, ఇతర సోదరీమణులకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు అని ట్వీట్ చేశారు.

మహిళా సంక్షేమానికి పెద్దపీట



నిర్మల్: మహిళల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్ పేర్కొన్నారు. నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్ మండల కేంద్రంలో రూ.32లక్షల వ్యయంతో నిర్మించిన మండల సమాఖ్య భవనాన్ని మంత్రు లు ఈటెల, ఇంద్రకరణ్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వరిధాన్యం కొనుగోళ్లలో ఐకేపీ సంఘాల పాత్ర ఎంతో కీలకమని, ఐకేపీ సంఘాలు లేకపోతే ధాన్యం కోనుగోళ్లు సాధ్యమయ్యేది కాదన్నారు. రాష్ట్రంలో ఐకేపీ ఆధ్వర్యంలోనే 75 శాతం ధాన్యాన్ని కొనుగోలు చేశారని తెలిపారు. డ్వాక్రా రుణాలు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి ఆర్థికాభివృద్ధి సాధించాలన్నారు. మహిళల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం చేయూతనిస్తోందని వివరించారు. ప్రతి ఎకరాకు నీరం దించేందుకే ముఖ్యమంత్రి కేసీఆర్ జలయజ్ఞాన్ని చేపట్టారన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో విద్యుత్ సరిగా అందక రైతన్నలు ఆత్మహత్యలకు పాల్పడ్డారని... వాటిని నివారించేందుకే నిరంతర విద్యుత్‌ను సరఫరా చేస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు

ఇది ఏ రకం ప్రజాస్వామ్యం

నియంత్రత్వపోకడలకు పోతున్న ప్రభుత్వం : ముద్రగడ

కాకినాడ, సూర్య ప్రతినిధి : కాపు నేత ముద్రగడ పద్మనాభం'ఛలో అమరావతి' పాదయాత్రకు సోఎమవారం మరోసారి పోలీసులు బ్రేక్ వేసారు. ఈనెల రెండవ తేదీ గురువారం తో ముద్రగడ గృహనిర్భంధం ముగియడంతో పద్మనాభం తిరిగి తన పాదయాత్రను తన మద్ధతు దార్లుతో ప్రారంభించిన నేపథ్యంలో తిరిగి పోలీసులు ముద్రగడ పాదయాత్ర ను అడ్డుకున్నారు. అయితే ప్రతీరోజు ఇంటి వద్ద నుండి తాను అమరావతి పాదయాత్ర ను కొనసాగిస్తానని చెప్పిన ముద్రగడ పద్మనాభం తిరిగి సోమవారం కూడా దీనిని కొనసాగించేందుకు ప్రయత్నించారు. ఇప్పటి వరకూ కొనసాగిస్తున్న పాదయాత్రలో వినూత్న రీతిలో కంచాలపై గరిటలతో వాయిస్తూ, అలాగే చెవిలో పువ్వులు పెట్టుకుని పాదయాత్ర కు ఉపక్రమిస్తున్న ముద్రగడ పద్మనాభం మాత్రం సోమవారం ఉదయం నల్లరిబ్బన్లును ధరించి తన పాదయాత్రను కొనసాగించే ప్రయత్నించడంతో పాదయాత్ర కు అనుమతి లేదని అడ్డుకున్నారు. దీనిపై ముద్రగడ పద్మనాభం తీవ్ర ఆగ్రహం వ్యక్తంజేసారు. ఇది ప్రజాస్వామ్యమా? నియంతృత్వమా? అంటూ సూటిగా ప్రశ్నించారు. అయితే జాతీయ రహదారిపె నిర్వహించే పాదయాత్రకు అనుమతి లేకుండా ఏవిధంగా నిర్వహిస్తామని, అదే జరిగితే ఒక వేళ నియంత్రణ లేకుండా జరిగే పాదయాత్ర వల్ల అనేక సమస్యలు ఏర్పడతాయని పోలీసులు భయపడుతున్నారు. తుని సంఘటన నేపథ్యంలో ముద్రగడ పద్మనాభం అనుమతి కోరి, నిబంధనలకు లోబడి మాత్రమే చేయాలని వారు చెబుతున్నారు. అయితే ఈ పాదయాత్ర ఏపిసోడ్ ఏన్నాళ్ళు కొనసాగుతుందో అన్ని రోజులు పోలీసులు ముద్రగడ ఇంటి వద్ద ఉంచి మిగిలిన సిబ్బందిని క్రమంగా తగ్గిస్తూ వస్తున్నట్లు హోం మంత్రి చినరాజప్ప ఇప్పటికే స్పష్టంజేసారు. ముద్రగడ పద్మనాభం పాదయాత్రకు అనుమతి ఇవ్వాలనికోరుతూ కిర్లంపూడిలో కాపు యువత అర్ధనగ్నప్రదర్శన నిర్వహించగా,పి.గన్నవరంలో కాపులు రోడ్డు పై వంటావార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనికి కాపు జెఎసి నాయకులు నల్లావిష్ణుమూర్తి, కల్వకొలను తాతాజీలు నాయకత్వం వహించారు.


పాదయాత్ర కోసం రోడ్డెక్కిన కాపులు..

ముద్రగడ పాదయాత్ర కొనసాగించాలని కోరుతూ జిల్లా వ్యాప్తంగా సోమవారం నిరసనలు కొనసాగాయి. కిర్లంపూడిలో కాపు యువత అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించి, పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. మలికిపురంలో వంటా–వార్పు రోడ్డుపైనే చేసి అక్కడే కుటుంబ సభ్యులతో సహా భోజనాలు చేశారు. ఈ కార్యక్రమానికి కాపు జెఎసి నాయకుడు నల్లా విష్ణుమూర్తి, కల్వకొలను తాతాజీ నాయకత్వం వహించారు. పెద్దాపురంలో ముద్రగడ పాదయాత్ర కోరుతూ జవ్వాది మణికంఠ అనే యువకుడు రిలే నిరాహార దీక్ష చేశాడు.

ఇంటికో పోలీస్‌ను పెట్టి కాపులను బందిస్తారా...?

– బొత్స

ఇచ్చిన హామీ కోసం పాదయాత్ర చేస్తానంటే అనుమతి ఇవ్వకుండా ఇంటికో పోలీస్‌ను పెట్టి కాపులను బంధించడం అన్యాయమని వైఎస్సార్ సీపీ




సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ ప్రశ్నించారు. సోమవారం వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు కురసాల కన్నబాబు, కాకినాడ పార్లమెంటు నియోజకవర్గ వైసీపీ నాయకులు చలమలశెట్టి సునీల్‌తో కలిసి ముద్రగడను కిర్లంపూడిలో బొత్స కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హామీలిచ్చి మరిచిపోయిన వ్యక్తిపై వైఎస్.జగన్ ఆగ్రహం వ్యక్తం చేయడంలో తప్పులేదని, నంద్యాలలో వ్యాఖ్యానాలను ఉద్దేశించి పేర్కొన్నారు. కేవలం తన ప్రచారం కోసం పుష్కరాల్లో 29 మంది ప్రాణాలు పోవడానికి కారణమైన చంద్రబాబు నాయుడుపై జరిగిన ఎంక్వేరీలో ఏం వచ్చిందో తెలియజేయాలని ఆయన ప్రశ్నించారు.

విద్య, వైద్య రంగాలకు అత్యున్నత వసతులు



సూర్యాపేట ప్రతినిధి, మేజర్‌న్యూస్ : తెలంగాణ ప్రభుత్వం విద్య, వైద్యరంగాలను బలోపేతం చేసేం దుకు కృత నిశ్చయంతో వున్నదని రాష్ట్ర విద్యుత్, ఎస్సీ అభివృద్ధి శాఖ జి. జగదీష్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం సూర్యా పేట జూనియర్ కళాశాలలో రూ. 1 కోటి వ్యయం తో నిర్మించినఅదనపు తరగతి గదులను మంత్రి జి. జగదీష్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ కె. సురేంద్రమోహన్, మార్కెట్ కమిటి చైర్మన్ వై. వెంకటేశ్వర్లుతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం నిరుపే దలకు నాణ్యమైన విద్యను అందించేందుకు భారీగా నిధులు వెచ్చిస్తుందని అన్నారు. గతంలో ప్రవేటు విద్యా సంస్థలను ప్రోత్సహించే వారిని, అలాగే ప్రభుత్వ ఆసుపత్రులపై కూడా ప్రజలకు నమ్మకం వుండేదికాదని గుర్తుచేశారు. విద్యాసంస్దలనుపై ప్రజలకు నమ్మకం కల్పించేం దుకు ఉపాధ్యా యులు మరింత కష్టపడి పనిచేయాలన్నారు. విద్యా సంస్థ లలో అత్యున్నత వసతుల కల్పిస్తున్నమని అన్నారు. జూనియర్ కళాశాల ఆవరణ లోని పాత భవానాన్ని తొలగించి క్రీడా మైదానంగా అభివృద్ధి చేస్తామని చెప్పా రు. విద్యా ర్థులకు చదువుతోపాటు ఆటలు ముఖ్యమేనని అన్నారు. క్రీడల ప్రోత్సహించి జిల్లా, రాష్ట్ర స్థాయిలో పాల్గొనేవిధంగా తయారు చేయాలన్నారు. అంతముందు హరితహారంలో భాగంగా కళాశాల ఆవరణలో మొక్కను నాటి నీరు పోశారు. రాఖీ పండుగ సందర్భంగా జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ యు. శోభారాణి మంత్రి వర్యులకు రాఖీ కట్టి, హెల్మెట్‌ను ఇచ్చారు. ఈకార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఇండియాకు వెంకయ్య కొత్త అర్థం



బెంగళూరుః మొన్నటి మొన్న ఏపీజేఏకె అంటే.. ఎనీథింగ్ ఈజ్ పాజిబుల్ విత్ జస్ట్ యాటిట్యూడ్ అండ్ కర్మ కొత్త అర్థం చెప్పిన నూతన ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన వెంకయ్యనాయుడు నేడు మరో పదానికి కొత్త అర్థం చెప్పారు. ఉపరాష్ట్రపతిగా విజయం సాధించిన తర్వాత ఆయన బెంగళూరులో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండియాకి కొత్త అర్థాన్ని వివరించారు. ఐ-సమగ్ర(ఇంటిగ్రేటెడ్), ఎన్-జాతీయ(నేషనల్), డి-అభివృద్ది(డెవలప్‌మెంట్), ఐ-ప్రభావం(ఇంపాక్టింగ్), ఏ-ప్రజలందరూ సమానమే(ఆల్ సిటిజన్స్ ఈక్వల్లీ) అని చెప్పుకొచ్చారు. శనివారం జరిగిన ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో వెంకయ్యనాయుడు భారీ విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈనెల 11న ఆయన ఉపరాష్ట్రపతిగా ప్రమాణస్వీకారం చేయనున్నారు.

రాజ్‌భవన్‌లో రక్షాబంధన్ వేడుకలు



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః రాజ్‌భవన్‌లో రక్షాబంధన్ వేడుకలు ఉత్సాహంగా జరిగాయి. గవర్నర్ నరసింహన్‌కు రాఖీలు కట్టేందుకు వివిధ ప్రాంతాల నుంచి మహిళలు, విద్యార్థినులు తరలివచ్చారు. రాఖీలు కట్టిన వారందరికీ గవర్నర్ దీవెనలు అందించారు. అన్నా చెల్లెళ్లు, అక్కాతమ్ముళ్లు ఒకరికొకరు తోడుగా, అండగా ఉండాలని గవర్నర్ పిలువునిచ్చారు. ఈ సందర్భంగా తెలుగు రాష్ట్రాల ప్రజలకు గవర్నర్ రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు.

ప్రాజెక్టులు కట్టింది మేము... సున్నం వేసింది వారు

- కాంగ్రెస్‌హాయంలోనే ప్రాజెక్టుల నిర్మాణం
- కెసిఆర్, కెటిఆర్ దయా దాక్షిణ్యాలపై ఉన్న వారికి పోలీసు బాధితులను పరామర్శించేంత ధైర్యం లేదు
- సిఎల్పీ ఉపనేత టి.జీవన్‌రెడ్డి

కరీంనగర్–సూర్యప్రధానప్రతినిధి : టిఆర్ఎస్ నాయకులు ఎన్ని వేశాలు వేసి ఎన్ని మాయ మాటలు మాట్లాడినా జగిత్యాల ప్రజలను మాయచేయలేరని సిఎల్పీ ఉపనేత టి.జీవన్‌రెడ్డి అన్నారు. సోమవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన ప్రాజెక్ట్‌లకు టిఆర్ఎస్ ప్రభుత్వం సున్నం వేసి మే కట్టాం అని చెప్పుకోవడం సిగ్గుచేటని జీవన్‌రెడ్డి విమర్శించారు. రాష్ట్రంలో ఉన్న ప్రాజెక్టులన్నీ కాంగ్రెస్ హయాంలో కట్టినవేనని టిఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక ఎన్ని ప్రాజెక్ట్ లు నిర్మించారో చూపించాలని అన్నారు. తమ

ప్రభుత్వం ఎస్సారెస్పీ ప్రాజెక్ట్ నిర్మించిందని రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్న సమయంలో రైతులకు ఉచిత విద్యుత్ అందించడం వల్లే రైతులకు ప్రయోజనం కలిగి ఎస్సారెస్పీ ఆయకట్టు రైతులు ఆర్థిక పరిపుష్టి సాధించారని ఆయన అన్నారు. కల్లోలిత ప్రాంతాన్ని కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జనజీవనస్రవంతి లో కలిపి ఆర్థిక, సామాజిక పురోగతి సాధించామని, ప్రశాంతంగా ఉన్న సిరిసిల్ల ప్రాంతాన్ని టిఆర్ఎస్ నాయకులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం పోలీసు బలగాలతో అప్రకటిత కల్లోలిత ప్రాంతంగా ప్రకటిస్తున్నారని ఆయన ఆరోపించారు. టిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడి

మూడున్నరేళ్లు పూర్తవుతుండగా రాష్ట్ర వ్యాప్తంగా ఏ ఒక్క పనిని సక్రమంగా పూర్తి చేశారో ప్రజలకు చూపించాలని అన్నారు. పని చేయని ప్రజా



ప్రనిదులను విదేశాల్లో ఉరి తీస్తారని ఎంపి వినోద్ చేసిన వ్యాఖ్యలకు బదులుగా జీవన్‌రెడ్డి స్పందించారు.

ఎంపి వినోద్ ప్రాతినిధ్యం వహిస్తున్న కొడిమ్యాల మండలం పోతారం పెద్ద చెరువు లో నీరు లేక ఆ ప్రాంతం మొత్తం కరువు వాతావరణం ఏర్పడిందని అలాంటిది, ఇన్ని సంవత్సరాలలో ఎంపి వినోద్ ఏ ఒక్కనాడు కూడా ఆ మండలాన్ని సందర్శించి అక్కడి స్థితిగతులు పట్టించుకున్న దాఖలాలు లేవని విమర్శించారు. మరి ఎవరిని ఉరి తీయాలో ఎంపి యే తెలపాలని అన్నారు. నీ నియోజకవర్గంలో దళితులపై పోలీసులు జరిపిన దమనకాండను, అరాచకాన్ని

ఏనాడైనా నీవు ఖండించావా అని ఎంపి వినోద్ ను జీవన్‌రెడ్డి ప్రశ్నించారు.

కనీసం బాధితులను పరామర్శించే ధైర్యం లేకుండా నీవు ఎంపి గా ఎలా కొనసాగుతావ్ అని, ముఖ్యమంత్రి, కెటిఆర్ దయా దాక్షిణ్యాలపై ఉన్న వారికి అంత ధైర్యం ఉండదని జీవన్‌రెడ్డి ఘాటు వాఖ్యలు చేశారు. రాష్ట్రంలో

కాంగ్రెస్ ఏం ప్రాజెక్టులు నిర్మిచిందని ప్రజలను తప్పు దోవ పట్టిస్తున్న టిఆర్ఎస్ నాయకులు శ్రీరాంసాగర్ ప్రాజెక్టు, ఎల్ఎండి, మిడ్‌మానేర్ ప్రాజెక్టులను, వరద కాలువను ఎవరు నిర్మించారో తెలపాలని సవాల్ విసిరారు.

చిన్నపాటి వరద తాకిడికి తెగిన మిడ్ మానేర్ కట్ట నిర్మించింది టిఆర్ఎస్ పార్టీ కాంట్రాక్టన్ కాదా అని, మానాల కాకతీయ కెనాల్ తెగిపోవడానికి ప్రభుత్వం కారణం కాదా అని ప్రశ్నించారు. ఎస్సారెస్పీ ద్వారా నేడు రెండు లక్షల ఎకరాల అయకట్టుకు నీరందుతోందని దాని ఆధునీకరణ పేరుతో ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాలతో వీలుగాని ప్రతిపాదనలతో ప్రాజెక్టు మరమ్మత్తులను ప్రారంభిస్తోందని జీవన్‌రెడ్డి విమర్శించారు. ఎస్సారెస్పీ కి డి–లింక్ చేసి రేవెళ్ల వద్ద పైప్‌లైన్ ఏర్పాటు చేస్తే పెద్దపల్లి జిల్లా మొత్తం సాగునీరు, ఇతర అవసరాలకు నీరందే అవకాశం ఉందన్నారు. ఈ సమావేశంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు బండ శంకర్, నాయకులు బింగి రవి, తోపారపు రజనీకాంత్, ఎంపిపి మానసనరేష్‌గౌడ్, వైస్ ఎంపిపి గంగం మహేష్ తదితరులు ఉన్నారు.

అన్నా చెల్లెలి అనుబంధం రాఖీ పండగ

ఘనంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలో రక్ష బంధన్ వేడుకలు



సూర్యాపేట, మేజర్ న్యూస్ : అన్నా చెల్లెలు అనుబంధానికి ప్రతీక... రాఖీ పండగ ఈ పండగను సోమవారం జిల్లా కేంద్రంలో ఎక్కడ చూసి నా రాఖీ పండగ వాతావరణం కనిపించింది. చెల్లెలు తమ అన్నాలకు రాఖీలు కట్టి పండగను ఘనంగా జరుపు కున్నారు. పట్టణాల నుంచి పల్లెలకు మహిళలు తమ సోదరులకు నుద్దిటిన బోట్టుపెట్టి స్వీట్లు తినిపించి రాఖీలు కట్టి ఆశీర్వచనాలు పొందారు. పట్టణంలో మహిళలు కోలహంగా కనిపించారు. రాష్ట్ర విద్యుత్, ఎస్సీ అభివృద్ధిశాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డికి మున్సిపల్ చైర్‌పర్సన్ గండూరి ప్రవళికప్రకాశ్, బ్రహ్మకుమారిలు రాఖీలు కట్టి పండగ శుభాకాంక్షలు తెలి పారు. కాంగ్రెస్ పార్టీ మాజీ రాంరెడ్డి దామోదర్ రెడ్డి, తెలుగు దేశం పార్టీ



సూర్యాపేట జిల్లా కన్వీనర్ పటేల్ రమేష్ రెడ్డి, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వరరావులకి మహిళ నాయకులు, కార్యకర్త లు మహిళలు, మహిళ కౌన్సిలర్లు రాఖీ కట్టి పండగ ను ఘనంగా జరుపుకున్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా భారీగా ఇన్నోవేషన్ ల్యాబ్‌లు

ఇన్నోవేషన్ సొసైటీ సీఈఓ ప్రొఫెసర్ వల్లి కుమారి

విశాఖపట్నం, సూర్య ప్రధాన ప్రతినిధి : విద్యార్థుల్లో సృజనను వెలికి తీయడానికి రాష్ట్ర ఇన్నోవేషన్ సొసైటీ విస్తృతంగా చేపడుతున్న కార్యక్రమాలు మంచి ఫలితాలిస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా ఉన్న వివిధ పాఠశాలలు, కళాశాలలు ఇన్నోవేషన్ లాబొరేటరీలు ఏర్పాటు చేయడానికి పెద్ద ఎత్తున ముందుకు వస్తున్నాయని ఏపీ ఇన్నోవేషన్ సొసైటీ సీఈఓ ప్రొఫెసర్ వల్లికుమారి వెల్లడించారు. నీతిఆయోగ్ సభ్యులతో కలిసి ఆమె ఈ రోజు విశాఖపట్నం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో పాఠశాలలు, కళాశాలల ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఉన్నత విద్యామండలి, రాష్ట్ర పాఠశాల విద్యా శాఖ అధికారులు సమన్వయంతో సమావేశం జరిగింది. విశ్వవిద్యాలయాలు, పాఠశాలలు నెలాఖరులోగా ఇన్నోవేషన్ ల్యాబ్‌లు ఏర్పాటు చేసుకోడానికి దరఖాస్తు చేసుకోవాలని ప్రొఫసర్ వల్లికుమారి సూచించారు. ఈ కార్యక్రమంలో నీతిఆయోగ్‌తో కలిసి రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తున్నామని ఆమె వెల్లడించారు. ల్యాబ్‌లు ఏర్పాటు చేసుకునేందుకు పాఠశాలలకు ఐదేళ్లకు 10 లక్షల రూపాయలు, విశ్వవిద్యాలయాలకు 10 కోట్ల రూపాయలు కేంద్రం సమకూరుస్తుంది. గత ఏడాది 32 పాఠశాల్లల్లోనూ, ఒక యూనివర్సిటీలోని ఇన్నోవేషన్ ల్యాబ్‌లు ఏర్పాటు చేశారు. వాటిని ఈ ఏడాది భారీ స్థాయిలో పెంచడానికి ప్రణాళికలు రూపొందించారు. పాఠశాలల్లో 1500 చదరపు అడుగులు, విశ్వ విద్యాలయాల్లో 10వేల చదరపు అడుగులలో ల్యాబ్ ను ఏర్పాటు చేయాలి. వీటికి రిజిస్ట్రేషన్ కావడానికి గడువులోగా అన్ని విద్య సంస్థలు ముందుకు రావాలని ప్రొఫ సర్ వల్లికుమారి తెలిపారు. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ఈ కొత్త ఆవిష్క రణలపై తరచు సమీక్షలు చేస్తూ అధిక మొత్తంలో ల్యాబ్‌లు రాష్ట్రంలో ఏర్పాటు చేయడానికి ప్రోత్సహిస్తున్నారని ప్రొఫసర్ వల్లి కుమారి తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో నీతి ఆయోగ్ కు చెందిన అరణబ్ కుమార్, అయేషా, పాఠశాల విద్య కమీషనర్ సంధ్యారాణి, ఎస్సీఆర్టీ డైరెక్టర్ రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.



ఏపిలో త్వరలో చేనేత సంక్షేమ బోర్డు

- **చంద్రన్న కానుకగా చౌకధరల దుకాణాల ద్వారా చీర, దోవతి**
- **చేనేత వస్త్రాలు భారత జాతీయ వారసత్వ సంపద**
- **బిసి సంక్షేమ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**

విజయవాడ, సూర్య బ్యూరో : చేనేత కార్మికులను పూర్తిస్థాయిలో ఆదుకునేందుకు చంద్రన్న కానుకగా చౌకధరల దుకాణాల ద్వారా చీర, దోవతి అందించే ఆలోచన ముఖ్యమంత్రి చేస్తున్నట్లు బీసి సంక్షేమ శాఖమంత్రి కింజరావు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. రాష్ట్రంలో త్వరలోనే "చేనత సంక్షేమ బోర్డు" ఏర్పాటు చేయడం జరుగుతుందని వెల్లడించారు. స్థానిక తుమ్మలపల్లి కళా క్షేత్రం ఆవరణలో సోమవారం జాతీయ చేనేత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ అమరావతి రాజధాని ప్రాంతంలో అంగరంగా వైభవంగా జాతీయ చేనేత దినోత్సవాన్ని ఒక వేడుకగా ఘనంగా నిర్వహించుకున్నామన్నారు. చేనేత వస్త్రాలు భారత జాతీయ వారసత్వ సంపదని చేనేత కార్మికులను కాపాడవలసిన బాధ్యత మనపై ఉందన్నారు. గ్రామీణ ప్రాంతం నుంచి వ్యక్తింగా వారి ఇబ్బందులు, వారి బాధలు తనకు తెలుసన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రతి సమా వేశంలోను చేనేత ఉత్పత్తుల మార్కెటింగ్ విధానాలపై అనునిత్యం చర్చిస్తూ ఫలితాలను విశ్లేషణ చేస్తారన్నారు. చేనేత కార్మికులు కేవలం చేనేత వృత్తినే నమ్ముకుని మాత్రమే వృత్తి చేస్తారు తప్ప మరో వృత్తి చేసుకోవాలన్నారు. ఈ వర్గాలను బాగుచేయాలనే ఎవరికి ఆలోచన లేదని కేవలం కల్లబొల్లి మాటలను మాట్లాడుతూ చేనేత కార్మికులను మభ్యపెడతారన్నారు. చంద్రబాబు నాయకత్వంలోని ప్రభుత్వం చేనేత కార్మికుల సంక్షేమాన్ని ఆ కుటుంబాల అన్ని



విధాలా ఆదుకోవాలనే సంకల్పం ఉన్న వ్యక్తిగా నిరంతంర వారి సంక్షేమానికే ఆలోచిస్తున్నామన్నారు. రు. 100 కోట్లు వెచ్చించి చేనేత కార్మికుల రుణమాఫీ కార్యక్రమాన్ని చేపట్టి ఇప్పటికే రు.75 కోట్లు విడుదల చేశామన్నారు. ఇంకా కొందరు వాస్తవ లబ్ధిదారులకు రుణమాఫీ ఫలాలు చేరాల్సి వుందన్నారు. అటువంటి వారి వివరాలు క్షేత్ర స్థాయిలో గ్రామస్థాయిలో సేకరించాలని అప్కో అసిస్టెంట్ల డైరక్టర్లను మంత్రి అదేశించారు. వాస్తవంగా రుణమాఫీ కావాల్సిన చేనేత కార్మికుల వివరాలను అధికారులకు అందజేయాలని మంత్రి తెలియజేశారు. చేనేత సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయడం ద్వారా చేనేత కార్మికు లను వారి కుటుంబాలను ఆదుకునే ఆలోచన చేస్తున్నామని, కార్యక్రమ రూపకల్పన జరుగుతుందన్నారు. రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం ద్వారా 34 చేనేత క్లస్టర్లు పని చేస్తున్నాయని వీటికి అదనంగా మరో 70 క్లస్టర్లను ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని కోరడం జరిగిందని అచ్చెన్నాయుడు తెలిపారు. చేనేత కార్మికుల కుటుంబాల సంక్షేమాన్ని దృష్టిలో వుంచుకుని నెలకు వెయ్యి రూపాయలు చొప్పున 50 ఏళ్ల వయసుకే చేనేత కార్మికుల ఫించన్లను అందిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 75 వేల మందికి చేనేత ఫించన్లు అందిస్తున్నామని మరో 25 వేలు మంజూరు చేయాలని నూరు శాతం చేనేత పింఛన్ల అందించ గలుగుతామని ముఖ్యమంత్రికి తెలియజేసిన వెంటనే సహృదయంతో మంజూరుకు అంగీకరించారన్నారు. రాష్ట్రంలో 2 లక్షల 50వేల చేనేత కుటుంబాలు ఉన్నాయని వారిలో లక్షా 20 వేల కుటుంబాలు సొసైటీల్లో చేరారని మిగిలిన లక్షా 30 వేల కుటుంబాలను కూడా చేర్పించే ఆలోచన చేస్తున్నామన్నారు. చేనేత ఉత్పత్తులకు దేశ, విదేశాలలో ఎంతో ఆదరణ వుందని ఆ దిశలో ప్రదర్శనలు, ప్రచార కార్యక్రమాలు పెద్దఎత్తున చేపట్టి మార్కెటింగ్ సదుపాయాలను గణనీయంగా పెంచాల్సి వుందన్నారు. ఆప్కో రంగాన్ని మరింత పటిష్ట పరచడానికి చేసేందుకు డిసెంబరు నాటికి చేనేత కార్మికులు నేసిన అందుబాటులో వున్న వస్త్రాలను రాష్ట్ర స్థాయిలో ఒక పూల్‌ను ఏర్పాటు చేసి సేకరించడం ద్వారా చంద్రన్న కానుకగా చౌక దరల దుకాణాల ద్వారా చీర, దోవతి అందించే ఆలోచన చేస్తున్నట్లు మంత్రి ప్రకటించారు.

చేనేత, వస్త్ర శాఖ కార్యదర్శి ఐ. శ్రీనివాస శ్రీ నరేష్ కార్యక్రమానికి అధ్యక్షత వహిస్తూ ఆప్కో సంస్థ చేనేత కార్మికుల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తుందని అందుకోసం నిరంతరం నిబద్దతతో కూడి పనిచేస్తామని పేర్కొన్నారు. ఆప్కో చైర్మన్ గజ్జల శ్రీను మాట్లాడుతూ చేనేత కార్మికుల ఉత్పత్తులపై కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన 5 శాతం జిఎస్‌టి రద్దు చేయాలని తద్వారా వారి సంక్షేమానికి చూయూత నివ్వాలని కోరతామన్నారు. పార్లమెంటు సభ్యులు నిమ్మల కిష్టప్ప మాట్లాడుతూ దేశంలో వ్యవసాయం రంగం తర్వాత చేనేత వృత్తే ప్రధానమైన జీవనాధారం అన్నారు. చేనేత మగ్గంపై నేసే ఉత్పత్తులు, యంత్రీకరణ విధానంలో చేసే ఉత్పత్తుల కంటే 30 శాతం అధిక వ్యయంతో కూడుకున్నవన్నారు. చేనేత కార్మికుల వృత్తిని కాపాడే బాధ్యతను ప్రభుత్వమే తీసుకోవాలన్నారు. జిల్లా పరిషత్ చైర్మన్ గద్దె అనురాధ మాట్లాడుతూ చేనేత వృత్తిలో నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపట్టాల్సి వుందన్నారు. చేనేత వస్త్రాల నుండి వచ్చే వ్యర్థాలను ప్రక్షాళన చేసే నైపుణ్యంతో కూడిన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించాలని ఆమె సూచించారు. మహిళా సహాకారం ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ పంచుమర్తి అనురాధ మాట్లాడుతూ చేనేత కార్మికులను పూర్తిస్థాయిలో ఆదుకునేందుకు నిబద్దతతో పనిచేసే ప్రభుత్వం మాదేనని ఆమె అన్నారు. ఎమ్ఎల్‌సి సునీత మాట్లాడుతూ చేనేత వస్త్రాలను ప్రజలు, ముఖ్యంగా యువత విరివిరిగా ధరించడం ద్వారాచేనేత కార్మికుల అండగా నిలవాలన్నారు. చేనేత క్లస్టర్లలో నిజమైన చేనేత కార్మికులు ఉండడం లేదని ఆ దిశలో అసలు వ్యక్తులు వుండేలాగా చొరవ చూపాల్సి వుంటుందన్నారు. జిఎస్‌టి అమలు ములిగే నక్క తాటిపండు పడిన చందాన ఉందన్నారు. పొన్నూరి చైర్ పర్సన్ హేమలత మాట్లాడుతూ చేనేత పరిశ్రమ కేవలం వృత్తేకాదని ఉపాధి మార్గమని అన్నారు. మంగళగిరి చైర్ పర్సన్ గంజి చిరంజీవులు మాట్లాడుతూ దేశీయంగా అత్యధిక విదేశీ మారక ద్రవ్యం వచ్చే వృత్తులలో చేనేత ఉత్పత్తులు అగ్రస్థానంలో వుండేవని అన్నారు. అంతకుముందు సభాప్రాంగణంలో ఏర్పాటు చేసిన చేనేత ఉత్పత్తుల ప్రదర్శనను తిలకించిన మంత్రి చేనేత మగ్గంపై నేస్తున్న వస్త్రాల ప్రదర్శనను తిలకించారు. సభానంతరం చేనేత వృత్తిలో ఉత్తమ ప్రతిభ, అవార్డులు పొందిన చేనేత కార్మికులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో 13 జిల్లాల నుంచి వచ్చిన చేనేత సంఘాల ప్రతినిధులు చేనేత కార్మికులు, వారి కుటుంబ సభ్యులు పెద్దఎత్తున విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



విలేజ్ మాల్స్ ఏర్పాట్లపై వారం రోజుల్లో నిర్ణయం

- **విజయవాడలో రేషన్ షాపుల ఆకస్మిక తనిఖీ**
- **రాష్ట్రంలో ప్రీప్యాకెడ్ ఉండటానికి వీలు లేదు**
- **పౌరసరఫరా శాఖ మంత్రి పత్తిపాటి పుల్లారావు**

విజయవాడ, సూర్య బ్యూరో : నగర ప్రాంతాలలో, మండల కేంద్రాల్లో విలేజ్ మాల్స్ ఏర్పాట్లపై వారం రోజుల్లో నిర్ణయం తీసుకుంటామని తదనంతరం ప్రజల స్పందనను బట్టి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రాంతాలలో ఏర్పాటు చేస్తామని పౌర సరఫరాలు, ధరలు నియంత్రణ, వినియోగదారుల వ్యవహారాల మంత్రి పత్తిపాటి పుల్లారావు చెప్పారు. సోమవారం ఉదయం విజయవాడ నగరంలో రేషన్ షాపులను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పాత్రికేయులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం రేషన్ షాపులలో వృద్ధులకు బయోమెట్రిక్ ద్వారా వేలిముద్రలు పడని వారికి ఫోటోలు తీసుకుని రేషన్ అందించే ఏర్పాట్లు చేయాలని ఆదేశించారన్నారు. ముఖ్యమంత్రి ఆదేశానుసారం నగరంలోని ఏలూరు రోడ్డుల్లో ఉన్న 226 వ షావులో ముందుగా తనిఖీలు చేశారు. రేషన్ షావుకు వచ్చిన ప్రజలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రేషన్ సక్రమంగా డీలర్లు అందిస్తున్నారా లేదా అని అక్కడికి వచ్చిన వృద్దురాలు తేలు రాములమ్మ, రామచంద్ర రావులను అడిగారు. తూకంలో ఏమైనా మోసాలు జరుగుతున్నాయా లేదా అని అడగటంతో పాటు తూనికలు , కొలతలు శాఖ వారిచే పరిశీలింపచేశారు. బియ్యంకు డబ్బులు ఎక్కువ తీసుకుని డీలర్లు ఇస్తున్నారా అని మంత్రి ఆరా తీశారు. ఎవరయినా వినియోగదారులు బియ్యం తీసుకోకుండా డబ్బులు తీసుకుంటున్నారా అని డీలర్లు ప్రేమలతను అడిగితెలుసుకున్నారు. రేషన్ షావుల ద్వారా బియ్యం, గోధుమపిండి ఇస్తున్నారని కార్డు దారులు మంత్రికి తెలియజేశారు. రేషన్ షావుకు తనిఖీకి వచ్చిన మంత్రికి స్థానిక కార్పొరేటర్ కంచెర్ల శేషారాణి రాఖీ కట్టగా మంత్రి ఆమెకు అన్నగా 5 వందల రూపాయలు బహుమానం అందించారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా మంత్రి రాష్ట్ర మహిళా లోకానికి రాఖీ



శుభాకాంక్షలు ఈ సందర్భంగా తెలియజేశారు. రేషన్ షావులకు రాలేని బెడ్‌రీడెన్‌లో ఉన్న 15 మందికి ప్రతినెల రేషన్ అందిస్తున్నట్లు స్థానిక కార్పొరేటర్, రేషన్ డీలర్లు మంత్రికి తెలియజేశారు. స్థానిక విఆర్‌వొలు అథెంటికేషన్‌తో రేషన్ సరుకులు అందించాలని డీలర్లు తెలియజేశారు. రాష్ట్రంలో ఉన్న కోటి 42 లక్షల కార్డు దారులకు రేషన్ సక్రమంగా అందించడమే ధ్యేయంగా పనిచేస్తున్నామన్నారు. విలేజ్ మాల్స్ కు సంబంధించి వారం రోజుల్లో నిర్ణయం తీసుకుంటామని సప్లయ్ సెలక్ట్ ఛానెల్ పూర్తిగా నిరోధించాలని తెలిపారు. ఎక్కడయినా సప్లయి ఛానల్‌లు ఉన్నట్లయితే 1100 ఫోన్ చేసి తెలియజేయాలన్నారు. రాష్ట్రంలో ఫ్రీ ప్యాకెడ్ ఉండటానికి వీలులేదని అందుకు ఆరు నెలల ముందుగానే తెలియజేయడం జరిగిందన్నారు. ఇలా నిబంధనలు పాటించని గుంటూరు లోని ఒక మాల్‌ను సీలు చేయడం జరిగిందన్నారు. విలేజ్‌మాల్స్ కు సంబంధించి బిగ్‌బజార్ , రిలయన్స్ మాల్‌లు లాంటి ఎనిమిది కంపెనీలకు ఆఫర్ లెటర్స్ అందించామని వారు అభిప్రాయాలు తెలియ జేయాల్సివుందన్నారు. విలేజ్‌మాల్స్ వల్ల వినియోగదారులకు మార్కెట్లో వస్తువులకన్నా 20 శాతం ధరల తక్కువగా వుంటాయని 60 శాతం బెనిఫిసియర్‌కు లబ్ధిచేకూరుతుందని 40 శాతం డీలర్లుకు ఆదాయం లభిస్తుందన్నారు. ఏలూరు రోడ్ నుంచి కృష్ణలంకలోని రాణిగారి తోటలో వున్న 288 వ షావు తనిఖీకి వెళ్లారు. ఇక్కడ రేషన్ షావులో ఇస్తున్న సరుకుల వివరాలు తదితరమైనవి పరిశీలించారు. స్థానిక ప్రజలను రేషన్ డిపోల ద్వారా ఇంకా ఏమేమి సరుకులు ఇవ్వచ్చో సూచనలను ఇవ్వమని అడిగారు. ఎక్కువ మంది సరుకులు పెంచడంతో పాటు రేషన్ షావును ఎక్కువ సమయం పాటు తెరచి వుంచేలాగా చర్యలు తీసుకోవాలని కోరారు. రేషన్ షావుల ద్వారా అందించే సరుకులు నాణ్యంగానే ఉంటున్నాయని మంత్రికి స్థానికులు తెలిపారు. ఆకస్మిక తనిఖీలలో మంత్రి వెంట పౌర సరఫరాల శాఖ సంచాలకులు రవి బాబు, డియస్‌వొ జి. నాగేశ్వరరావు, ఎఎస్‌వొ ఉదయభాస్కర్, స్థానిక కార్పొ రేటర్లు , అధికార్లు తదితరులు పాల్గొన్నారు.

పోలవరంలో 518 మంది ఇంజనీర్లకు నియామకపత్రాలు

- **దేశంలోనే మొదటిసారిగా ప్రాజెక్టు ప్రాంతంలో**
- **518 మంది అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లకు నియామక పత్రాలు**
- **వీరిలో 190 మంది మహిళా ఇంజనీర్లు ఉండటం విశేషం**
- **రాష్టాభివృద్ధికి పాటుపడాలని యువ ఇంజనీర్లకు చంద్రబాబు పిలుపు**

ఏలూరు, బ్యూరో మేజర్‌న్యూస్ ః ఇటీవల ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ద్వారా ఎంపిక కాబడిన 518 మంది అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లకు సోమవారం మధ్యాహ్నం పోలవరం ప్రాజెక్టు ప్రాంతంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నియామక పత్రాలు అందించారు. నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టు ప్రాంతంలో నూతనంగా ఎంపికకాబడిన ఇంజనీర్లకు నియామక పత్రాలు అందించి చంద్రబాబు చరిత్రను సృష్టించారు. వీరిలో 190 మంది మహిళా ఇంజనీర్లు ఉండటం విశేషం అని చంద్రబాబు మాట్లాడుతూ వారిని ప్రత్యేక ఆయన అభినందించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో శ్రీకాకుళం నుండి కర్నూలు వరకూ ఉన్న 25 నీటి పారుదల ప్రాజెక్టును 3 నెలలో పూర్తిచేస్తామని అన్నారు. అలాగే రాష్ట్ర సాగునీటి చరిత్రలో ఒక నూతన అధ్యాయానికి నాంది పలికామన్నారు. రాష్ట్ర ప్రజలకు నీటి భద్రత కల్పిస్తూ, కరువు రహిత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని నిర్మించడమే ధ్యేయంగా ప్రభుత్వం అనేక నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందన్నారు. అందులో భాగంగానే ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ద్వారా ఎంపిక కాబడిన 518 మంది అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లకు ఉద్యోగ నియామకపత్రాలను ప్రాజెక్టు ప్రాంతంలోనే అందించామన్నారు. రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు నిర్మాణ స్థలంలో ఇంజనీరుగా ఉద్యోగ నియామక పత్రాలు పొందడం అదృష్టంగా భావించాలన్నారు. రాష్ట్రంలో నీటి భద్రత కల్పించేందుకు యువ ఇంజనీర్లు కృషి చేయాలన్నారు. అలాగే చంద్రబాబు మాట్లాడుతూ ఈరోజు నియామకం కాబడిన యువ ఇంజనీర్లకు ఒక నెలపాటు తరగతులు నిర్వహిస్తామని మరొక నెలాపాటు క్షేత్రస్థాయిలో శిక్షణ అందిస్తామన్నారు. వీరంతా రాష్ట్రాన్ని సశ్యామలంచేసే దిశగా ముందుకు వెళ్ళాలని హితవుపలికారు. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ద్వారా ఒక్క పైసా కూడా అవినీతి లేకుండా నియామకాలు చేసామన్నారు. రాష్ట్రాన్ని 2050 నాటికి ప్రపంచంలోనే అత్యుత్తమైన రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు విజన్ను రూపొందించామన్నారు. దీనిని సాకారం చేసేందుకు యువ ఇంజనీర్లు ఒక పవిత్ర ఆశయంతో ముందుకు వెళ్ళాలన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రగతికి చిహ్నం కావాలని అన్నారు. ప్రపంచంలో ఎక్కడచూసినా



నీటికోసం యుద్ధాలు, విభేదాలు, అలజడులు జరుగుతున్నాయన్నారు. ఇటీవల మనదేశంలోనే కావేరి జలాల విషయంలో చెన్నై, బెంగుళూరు నగరాలలో ఎంతో ఆందోళన వచ్చిందన్నారు. ఇటువంటి పరిస్థితి మన రాష్ట్రానికి ఏర్పడకుండా నీటీ భద్రత కోసం యువ ఇంజనీర్లు కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు. తద్వారా ప్రగతి సాధన సులభతరం అవుతుందన్నారు.

భారతదేశం గర్వించదగ్గ వ్యక్తి కె విశ్వనాథ్

- **తెలుగు వారి ఖ్యాతిని చాటి చెప్పిన మహోన్నతుడు**
- **ఆయన ప్రేరణలో మంచి చిత్రాలు తీయాలి**
- **సినీ పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట**
- **కళా తపస్వి డా కె విశ్వనాథ్ స్వర్ణ కంకణంతో ఆత్మీయ సత్కారం సభలో మంత్రి శిద్ధా రాఘవరావు**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : భారతదేశం గర్వించదగ్గ వ్యక్తి కె విశ్వనాథ్ అని రాష్ట్ర మంత్రి శిద్ధా రాఘవరావు కొనియాడారు. అక్కినేని కళాపరిషత్ ఒంగోలు వారి ఆధ్వర్యంలో దాదా సాహెబ్ ఫాల్కె అవార్డు గ్రహీత, సినీ దర్శకులు, కళా తపస్వీ డా కాశీ నాధుని విశ్వనాథ్ స్వర్ణ కంకణంతో ఆత్మీయ సత్కారం వైభవంగా జరిగింది. వ్యాఖ్యాతగా పొన్నూరి వెంకట శ్రీనివాసులు, సభా



నిర్వహకులు కళ్లగుంట కృష్ణయ్య, సయ్యద్ ఇస్మాయిల్ వ్యవహరించారు. అనంతరం కె విశ్వనాథ్‌కి స్వర్ణ కంకణంతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి శిద్ధా రాఘవరావు మాట్లాడుతూ భారతదేశం గర్వించదగ్గ వ్యక్తి కె విశ్వనాథ్ అన్నారు. ఆయన సినీ ప్రయాణం ఆదర్శం అన్నారు. ఆయన సంగీత, సాహిత్యాన్ని పెద్ద పీట వేశారన్నారు. ఈ కార్యక్రమంలో స్వర్ణ కంకణం దాత శిద్ధా పాండు రంగారావు, సినీ నటులు గిరిబాబు, అధ్యాత్మిక విశ్లేషకులు గొట్టిపాటి సత్యవాణి, నగర డీఎస్పీ గుంటుపల్లి శ్రీనివాసరావు, అంజనీ గ్రానైట్ అధినేత చల్లా శ్రీనివాసరావు, సూదనగుంట కోటేశ్వరరావు, డా. మన్నె రవీంద్ర, డా మాచిరాజు రామ చంద్రరావు, పారిశ్రామికవేత్త మండవ శ్రీనివాసరావు, ఆంధ్రబ్యాంక్ ఒంగోలు డీజీఎం కెఎస్‌పివి రమణమూర్తి, పేర్ ఇంజనీరింగ్ అధినేత మద్దిశెట్టి శ్రీధర్, పారిశ్రామికవేత్త శిద్ధా వెంకటేశ్వరరావు, పేర్నమిట్ల ఆంధ్రాబ్యాంకు మేనేజర్ నిర్మల్ సాగర్ కళాకారులు, కళాభిమానులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు. ముందుగా గాయనీ గాయకులు పాడిన గీతాలు ప్రేక్షకులను అలరించాయి. అక్కినేని కళాపరిషత్ కమిటీ సభ్యులు కళ్లగుంట శ్రీనివాసరావు, చిన్నయ్య, ఎన్నూరి నాగేశ్వరరావు, నారాయణ, అంకబాబు, నాగేశ్వరరావు కార్యక్రమాలను పర్యవేక్షించారు.

మహిళా ఉద్యోగుల సమస్యల పరిష్కారమే లక్ష్యం



విజయవాడ, సూర్య బ్యూరో : ఆడ బడుచుల దీవెనలతో మహిళా ఉద్యోగుల సమస్యలను పరిష్కారమే లక్ష్యంగా కృషి చేస్తానని ఎపి ఎన్‌జీవో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు అశోక్ బాబు తెలిపారు. రాఖీ పౌర్ణమిని పురస్కరించుకుని స్థానిక గాంధీనగర్‌లోని ఎపి ఎన జీవో హోంలో సోమవారం మహిళా ఉద్యోగులు ఎపి ఎన్‌జీవో అసోసియేషన్ రాష్ట్ర అద్యక్షులు పి. అశోక్‌బాబుకు కోశాధికారి వీరేంద్రబాబుకు రాఖీలను కట్టి మిఠాయిలను తినిపించారు. ఈ సందర్భంగా అశోక్‌బాబు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా వివిధ శాఖలలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగుల ఆశీర్వచనాలతో తాము ఎపి ఎన్‌జీవో రాష్ట్ర అధ్యక్షుని స్థాయికి ఎదిగానునన్నారు. మహిళా ఉద్యోగుల రుణం తీర్చుకోలేనిదని వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించగలిగితే కొంతమేరైయినా రుణమును తీర్చుకోగలుగుతానని ఈ విషయంలో తనవంతుగా నిర్విరామంగా కృషిచేస్తానని తెలువుతూ అశోక్‌బాబు మహిళా ఉద్యోగినులను ఆశీర్వదించారు. అశోక్‌బాబుకు రాఖీ కట్టిన వారిలో ఎపి ఎన్‌జీవో అసోసియేషన్ పశ్చిమ కృష్ణా మహిళా జాయింట్ సెక్రటరి ఎమ్.సుజాత, సిటి జాయింట్ సెక్రటరి హేమకళ్యాణి, కె. విజయలక్ష్మి, డిఎన్‌వి అమ్మాజేశ్వరి, డి. సుగుణ, క్షమాబేగం మహిళా ఉద్యోగినులు పాల్గొన్నారు.

వైఎస్ జగన్‌పై డీజీపీకి ఫిర్యాదు



విజయవాడ, సూర్య క్రైమ్ ప్రతినిధి : నంద్యాల ఉపఎన్నికల సందర్భంగా వైకాపా నిర్వహించిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబుపై వైకాపా అధినేత జగన్‌చేసిన అనుచిత వ్యాఖ్యలపై వెంటనే చర్యలు తీసుకోవాలని తెలుగు దేశం పార్టీ ఎమ్మెల్సీలు బుద్దా వెంకన్న, బచ్చుల అర్జునుడు, హౌసింగ్ కార్పోరేషన్ ఛైర్మన్ వర్ల రామయ్య సోమవారం డీజీపా సాంబశివరావును కలిసి వినతిపత్రం అందించారు. అనంతరం వర్ల రామయ్య మీడియాతో మాట్లాడుతూ జగన్‌పై సస్పెక్ట్ షీట్ తెరవాలని డీజీపీకి విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. జగన్ చేసిన వ్యాఖ్యలు అతడి మనస్తత్వానికి నిదర్శనమని విమర్శించారు.

జగన్ అరాచకాలకు పెట్టింది పేరు



అబ్కారీ మంత్రి కె.ఎస్ జవహర్


అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రతిపక్ష నేత జగన్‌పై మంత్రి జవహర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సోమవారం అమరావతిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ అరాచకాలకు జగన్ పెట్టింది పేరని విమర్శించారు. నంద్యాలలో జగన్ ఫ్యాక్షన్ రాజకీయాలు చేయాలని అనుకుంటున్నారని మండపడ్డారు. మహిళలపై ఎమ్మెల్యే రోజా వ్యాఖ్యలు అభ్యంతకరంగా ఉన్నాయని, శిల్పా మోహన్‌రెడ్డి కులాలను విభజించి ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. శిల్పా బ్రదర్స్ పార్టీ ఫిరాయింపులకు బ్రాండ్ అంబాసిడర్‌లా తయారయ్యారని ఎద్దేవా చేశారు. నంద్యాలలో టిడిపి పార్టీ భారీ అధిక్యంతో గెలుపొందడం ఖాయమని మంత్రి ధీమా వ్యక్తం చేశారు.

లబ్ధిదారులకు ఫించన్లు అందజేసిన ఎమ్మెల్యే



నరసాపురం, మేజర్‌న్యూస్ : హ్యాపీ ఆంధ్రప్రదేశ్ నిర్మాణమే లక్ష్యంగా టిడిపి ప్రభుత్వం పరిపాలన అందిస్తుందని నరసాపురం ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు అన్నారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎన్టీఆర్ బరోసా పథకం ద్వారా మండలానికి నూతనంగా మంజూరైన 450 మంది లబ్ధిదారులుకు ఫించన్లు అందజేసారు. ఈ సందర్భముగా ఎమ్మెల్యే మాధవ నాయుడు మాట్లాడుతూ పేదరికం లేని సమాజం నిర్మించాలనే లక్ష్మం తో తెలుగుదేశం ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా ద్వారా అర్హులైన వారికి పెన్షన్లు అందిస్తుందన్నారు. వృద్దులకు, వితంతువులకు, చేనేత, గీత కార్మికులకు ఫించన్లు అందుతాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 46 లక్షల మంది ఫించన్లు మంజూరుకు రూ.456 కోట్లు కేటాయించాన్నారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ కర్నేని కన్నమ్మనాయుడు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

అందరిలో ఒక్కరిగా ఉంటా..



రాజమహేంద్రవరం, సూర్య ప్రతినిధి : ప్రజల ఆదరణ ఉన్నంత వరకు వారిలో ఒక్కడిగా ఉంటూ వారి అవస రాలన్ని తీర్చేం దుకు వారికి అండగా ఉంటానని ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు భరోసా ఇచ్చారు. తూర్పు గోదావరి జిల్లా సీతానగరం మండలం పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకంను పరిశీలించడానికి సోమ వారం సీతానగరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో హెలికాప్టర్‌లో ఉదయం 11 గంటలకు సిఎం చేరుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి రాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రి, హోంశాఖామంత్రి నిమ్మకాయల చినరాజప్ప, ఇరి గేషన్ శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, తూర్పుగోదావరి జిల్లా ఇన్ చార్జ్ మంత్రి, విద్యుత్ శాఖామంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు, తూర్పు గోదావరి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి విద్యుత్ శాఖమంత్రి కళా వెంకట్రావు సీఎంకు స్వాగతం పలికారు.

ఏపీ భవన్‌లో జన్మభూమి - మావూరు



న్యూఢిల్లీ, సూర్య ప్రధాన ప్రతినిధి : దేశ రాజధాని ఢిల్లీలో నివాసముంటున్న తెలుగు వారి సామాజిక, ఆర్థిక సమస్యలు, వారి స్వగ్రామాల్లో అపరిష్కృ తంగా వున్న తమ సమస్యల పరిష్కారానికి న్యూఢిల్లీలోని ఆంధ్రపదేశ్ భవన్‌లో రెసిడెంట్ కమీషనర్, ప్రవీణ్ ప్రకాష్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జన్మ భూమి మా వూరు కార్యక్రమానికి ఢిల్లీలోని తెలుగు ప్రజలు విశేష స్పందన కనపరి చారు. కృష్ణా జిల్లా పెడనకు చెంది ఢిల్లీలో నివాసముంటున్న బట్టు శ్యామల కుమారి నిరుద్యోగి అయిన తనకు ఉపాధి అవకాశం కల్పించాలని కోరారు. కడప జిల్లా ఫాతిమా మెడికల్ కళాశాల విద్యార్థులు తమ సమస్య పరిష్కారానికి తగు సహాయ సహకారన్నందించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలు వివిధ సమస్యల పరిష్కారాన్ని కోరుతూ రెసిడెంట్ కమీషనర్‌కు వినతి పత్రాలను సమర్పించు కున్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికగా ప్రజావాణి జన్మ భూమి – మావూ రు కార్యక్రమాన్ని న్యూఢిల్లీలోని ఆంధ్రప్రదేశ్ భవన్ రెసిడెంట్ కమీషనర్ ప్రవీణ్‌ప్రకాష్ సోమవారం సాయంత్రం ప్రారంభించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు స్ఫూర్తితో ఏపీ భవన్ రెసిడెంట్ కమీషనర్ కార్యాలయంలో ప్రతిష్టాత్మకంగా జన్మభూమి–మావూరు కార్యక్రమాన్ని నేటినుంచి ప్రతి సోమ వారం సాయంత్రం 5 గంటల నుంచి 6 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఢిల్లీలో నివాసముంటున్న ఆంధ్రప్రదేశ్ తెలుగు ప్రజలు తమ సమస్య లను నేరుగా, ఫోన్ ద్వారా కూడా రెసిడెంట్ కమీషనర్ దృష్టికి తీసుకు రావచ్చునని అత్యవసర పరిస్థితులలో 011-23382031 / 9871115754 నెంబర్లలో సంప్రదించ వచ్చని కమీషనర్ ప్రవీణ్ ప్రకాష్ వివరించారు.



కలర్స్

LIFE IS A RAINBOW

సూర్య

హుద్ హుద్ తుఫాను దెబ్బకు విలవిల్లాడిన విశాఖపట్నం నగరం అతి తక్కువ కాలంలోనే కోలుకొని ప్రపంచం అంతా ఔరా అనిపించేటట్లు చేయటం మనం అంతా చూశాం. రెక్కలు తొడిగిన పచ్చదనం, స్వచ్ఛ భారత్ పథకంలో భాగంగా భారత దేశంలోని నగరాలన్నింటిలోకెల్లా పరిశుభ్రమైన నగరంగా నిలవడం ఆంధ్ర రాష్ట్రానికే గర్వకారణం. సుందర, ప్రశాంత వాల్తేరు నగరానికి ఎన్నో ప్రశస్తులుండగా, ఇపుడది తూర్పు తీరంలోనే అద్భుత పర్యాటక నగరంగా వృద్ధి చెందుతోంది.
తెలుగు రాష్ట్రాలతో పాటు పక్కనున్న ఒడిశా, బెంగాల్, జార్ఖండ్ మరియు చత్తీస్‌గఢ్ రాష్ట్రాల పర్యాటకులతో కాస్మోపాలిటన్ పర్యాటక కేంద్రంగా విరాజిల్లుతోంది.



విశాఖ సిగలో మరో మణిహారం

తుపలోన్ విమానం మ్యూజియం

కుర్సురా జలాంతర్గామి మ్యూజియంకు తోడుగా ఏర్పాటు

కైలాసగిరి, డాల్ఫిన్స్ నోస్, సింహాచలం, రిషికొండ, భీమిలితో పాటు భారతదేశంలోనే సుందర బీచ్‌గా పేరెన్నికగన్న రామకృష్ణ బీచ్‌ని సకుటుంబంగా వీక్షించి, సేదదీరే పర్యాటకులకు మరో కనువిందుతో నగరం ముస్తాబవుతోంది. ఇటీవలే భారతీయ వాయుసేన నుండి విరమణ చేసిన టుపలోవ్ టివి-40 రకానికి చెందిన భారీ విమానం, విశాఖ పర్యాటక సిగలో చేరబోతోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు చొరవతో ఈసంవత్సరం మార్చి 27న డి కమిషన్ చేయబడిన టుపలోన్ టివి-142, భారీ విమానం రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో పర్యాటకులకు కనువిందు చేయటానికి మ్యూజియంగా రూపుదిద్దుకోబోతోంది. ముఖ్య మంత్రి పట్టుదలతో రక్షణ శాఖని ఒప్పించి ఈ భారీ విమానం భావిత రాలకు ప్రేరణగా నిలవటానికి సామాన్య ప్రజలకు విమాన ......రంగాల మీద అవగాహన కల్పించే ఉద్దేశ్యంతోను, విశాఖ పర్యాటకానికి మరో ఊతమిచ్చేందుకుగాను ఈ విమానాన్ని త్వరలోనే రామకృష్ణ బీచ్‌లో, కుర్సురా జలాంతర్గామి మ్యూజియం పక్కన శాశ్వతంగా నిలపబోతు న్నారు. భారత తీరప్రాంత గస్తీ కోసం 1988 లో ఏర్పాటు చేయబడ్డ దళంలోని ఈ విమానం భారీ రకానికి చెందినది. 1987 లో అప్పటి సోవియట్ యూనియన్ నుంచి కొనుగోలు చేయబడ్డ ఈ విమానం ప్రపంచంలోని గస్తీ విమానాల్లోకంటే అతి పెద్దది. దూర సముద్రంలోని యుద్ధ నౌకలను శత్రు జలాంతర్గాములను ఇట్టే పసిగట్టి వాటి ని నాశనం చేయగల ఈ విమానం ఒకసారి ఎగిరితే 13-14 గంటల పాటు ఏకబిగిన సముద్రాలను జల్లెడపట్టి, శత్రు జలాంతర్గాములను నాశనం చేయగల క్షిపణి వ్యవస్థను కలిగి ఉన్నది. జలాంతర్గామి యుద్ధ సామర్థ్యం గల వ్యవస్థతో భారత దేశ తీరాన్ని 29 సంవత్సరాల పాటు కంటికి రెప్పలా కాపాడిన ఈ విమానం కాలం తీరిన కారణంగా.....సర్వీసు నుండి విరమించింది భారత వాయుసేన. తమిళనాడులోని రాజాళి వాయుసేన

> కుర్సురా జలాంతర్గామి మ్యూజియం, టుపలోవ్ విమాన మ్యూజియం మరియు ఖాఖీ విరాట్ మ్యూజియంలతో విశాఖపట్నం నగరం విశ్వవిఖ్యాతమయ్యే ప్రక్రియకు శ్రీకారం చుట్టిన రాష్ట్ర ప్రభుత్వాన్ని అభినందించి తీరాల్సిందే. ప్రస్తుతం అమెరికాలోని వర్జీనియా రాష్ట్రంలోని నార్‌ఫోక్‌లో రక్షణ రంగానికి సంబంధించిన ప్రదర్శనశాల ఉంది.

స్థావరంగా సేవలందించిన ఈ విమానం మార్చి 27, 2017 నాడు సర్వీసు నుండి విరమించారు. ఇపుడు ఈ విమాన స్థానంలో బోయింగ్, పొయిస్ ఒన్ పి1, విమానాన్ని రంగంలోకి దించింది వాయుసేన. టుపలోన్ విమానం సర్వీసు విరమణ విషయాన్ని ముందుగానే తెలుసుకున్న చంద్రబాబు తన దూరదృష్టితో రక్షణ శాఖను సంప్రదించటం, ఆ విమానాన్ని మ్యూజియంగా చేయటంలోని ఔచిత్యాన్ని రక్షణశాఖ అధికారులకు వివరించటం, వారిని ఒప్పించి విశాఖకు రప్పించటం వెనుక ముఖ్య మంత్రి చాకచక్యం, చొరవ రక్షణ శాఖ అధికారులనే అబ్బురపరిచింది. భారతదేశంలో 29 రాష్ట్రాల ప్రభుత్వాలకు తట్టని ఆలోచనను అతి వేగంగా ఆచరించిన ముఖ్యమంత్రిని, పర్యాటక శాఖ అధికారులను అభినందించాల్సిందే. సర్వీసు నుండి విరమించిన పది రోజు లకే, ఏప్రిల్ 7వ తేదీ 2017 నాడు వాయుసేన అధికారులు విశాఖప ట్నంలోని ఖాఖీ ఈఉఎఅ స్థావరంలో కేంద్ర మంత్రి అశోక్‌గజపతి రాజు, ఇతర జలసేన అధికారుల సమక్షంలో ముఖ్య మంత్రి చంద్రబాబుకు అప్పగించారు. నాలుగు మెగా టర్బోప్రాప్ ఇంజన్లతో కూడిన ఈ రాక్షస విమానాన్ని నేర్పుతో సుశిక్షితు లైన సాంకేతిక నిపుణుల సాయంతో చిన్నభాగాలుగా విడగొట్టి, రామ కృష్ణ బీచ్ తీరానికి చేర్చి, తిరిగి అన్ని భాగాలు బిగించి పూర్తి విమానాన్ని యథాత థంగా నిలుపుతారు. అక్టో బర్ నాటికి పూర్తి మ్యూజియంగా తీర్చి దిద్దే ప్రక్రియ కోసం ప్రభుత్వం తీవ్రంగా శ్రమిస్తోంది. దాదాపు మూడు కోట్ల రూపాయల తక్కువ వ్య యంతో ఇలాంటి మహత్తరమైన కళాఖం డాన్ని ఏర్పాటు చేయటం ప్రభుత్వ ఘనత గానే చెప్పుకో వాలి. ఒక్కో ఇంజన్‌లో ఆరు బ్లేడులుండి టర్బోపోప్, ఒక్క బ్లేడు 18 అడు గులు..... విడగొట్టిన భాగాల్ని పెద్ద ట్రక్కుల ద్వారా బీచ్ ఫ్రంట్‌కు తరలించే ప్రక్రియ ప్రారంభమయింది. దసరానాటికి కుర్సురా జలాంతర్గామి మ్యూజియం పక్కన విశాఖ వాసులకు అన్ని రాష్ట్రాల పర్యాటకులకు కనువిందు చేయనున్న టుపలోవ్ విమానానికి సాహో!




బుద్ధ వాహక నౌకపై రాష్ట్ర ప్రభుత్వం కన్ను

టుపలోవ్ విమాన ఉదంతానికి ముందే రాష్ట్ర ప్రభుత్వం రక్షణరంగ వస్తువులతో కూడిన మ్యూజియం ఏర్పాటు చేయాలన్న ఆలోచనను కార్యరూపం లోకి తెచ్చింది. నవంబరు 2016 లో సర్వీసు విరమణ పొందిన విమాన వాహక నౌకాఖీ విరాట్‌ను మ్యూజియం గాను, విలాస వంతమైన హోటల్‌గా తీర్చిదిద్దే ఉద్దే శ్యంతో, రక్షణశాఖతో సంప్ర దింపులు మొదలుపెట్టింది. 30 సంవత్సరాల పాటు దేశానికి సేవలందించిన విరాట్ యుద్ధ వాహక నౌక ప్రస్తుతం కొచ్చిన్‌లోని నావల్ డాక్ యార్డులో సేదదీరింది. విరాట్ నౌకను మ్యూ జియం మరియు లక్సరీ హోటల్‌గా తీర్చిదిద్ది పర్యా టకులకు కనువిందు చేసే ఉద్దేశ్యంతో చంద్రబాబు రక్షణ మంత్రిత్వ శాఖతో తీవ్ర సంప్రదింపులు జరుపుచున్నారు. రక్షణశాఖ వ్యక్తం చేసిన అంశాలను, అభ్యంతరాలను పరిశీలించి, వారిని సంతృప్తిపరిచే విధంగా ప్రాజెక్ట్ రిపోర్టు తయారు చేయటానికిగాను, రాష్ట్ర ప్రభుత్వం ప్రఖ్యాత కన్స ల్టెంట్‌ను నియమించుకొంది. సమగ్ర ప్రాజెక్టు రిపోర్టు ఆధారంగా చంద్రబాబు చొరవతో రెండు నెలల్లో ఈ అంశంపై నిర్ణయం వెలుడే అవకాశముంది. విరాట్ యుద్ధ వాహక నౌక విశాఖ తీరంలో నిలిచేట ట్లయితే ప్రపంచంలో అరు దైన నగరంగా విశాఖ ఖ్యాతికెక్కే అవకాశం ఉంది. కుర్సురా జలాంతర్గామి మ్యూజియం, టుపలోవ్ విమాన మ్యూజియం మరియు ఖాఖీ విరా ట్ మ్యూజియంలతో విశాఖపట్నం నగరం విశ్వవిఖ్యా తమయ్యే ప్రక్రియకు శ్రీకారం చుట్టిన రాష్ట్ర ప్రభుత్వాన్ని అభినం దించి తీరాల్సిందే. ప్రస్తుతం అమెరికాలోని వర్జీనియా రాష్ట్రంలోని నార్ ఫోక్‌లో రక్షణ రంగానికి సంబం ధించిన ప్రదర్శనశాల ఉంది. ఇప్పుడు అక్కడికంటే ఎక్కువ హంగు లతో విశాఖ అవతరించే అవకాశం ఉంది. కమాన్ మీ కుటుంబంతో విశాఖ తిరగటా నికి ఇప్పటి నుండే ప్లాన్ చేసుకోండి.

- వంకాయలపాటి రాంబాబు,
9603461500







నువ్వులతో మహిళల ఆరోగ్యం పదిలం

నువ్వులు అంటే తెలియనివారు భారతదేశంలో ఎవరూ ఉండరు. ఇది శుభానికి, అశుభానికి వాడతారు. పితృతర్పణం, కర్మకాండలకు నల్ల నువ్వులకు ప్రాముఖ్యత ఇస్తారు. నల్ల నువ్వులు శుద్ధిచేసి, పొట్టు తీస్తే తెల్లనువ్వులు. ఇది శుభానికి వాడతారు. ఇది చాలా రుచిగా వుంటుంది. రకరకాల పిండివంటల్లో నువ్వులు కారంపొడిగాను ఆహారంగా తీసుకుంటాం. ముఖ్యంగా మహిళలలో తరచుగా వచ్చే ఐరన్ లోప అనారో గ్యాలకు నువ్వులే మంచి టానిక్...మహిళలలో ఉండే నిస్సత్తువను పోగొట్టి వారిని తేజో వంతులుగా చేయడంలో నువ్వులకు మించినది వేరొకటి లేదు....

నువ్వులు పురుషులలో వీర్యవృద్ధిని, కలుగచేస్తాయి. అందుకే మన పూర్వీ కులు, కొత్త అలుళ్ళను చూసి 'ఏ అత్తగారి ఇంట అల్లం-నువ్వుల పొడి-రుచి, వదిలి రానివ్వడం లేదా" అని చలోక్తిగా, తమాషాగా అంటారు. మనం దైవ దీపారాధనకు స్వచ్ఛ మైన నువ్వుల నూనె దేవాలయం, ఇండ్లలో వాడుతుంటారు. కానీ నేడు నాగరిక, స్పీడ్ యుగంలో బజారులో విక్రయించే కల్తీ దీపారాధన నూనె వాడుకోవడం అలవాటుగా మారింది.

పౌష్టికాహారం: ప్రతి వందగ్రాముల నువ్వుల నూనెలో తేమ 5.3 గ్రాములు, కొవ్వు 43.3 ఖనిజాలు5.2 గ్రా, రాగి 2.29 గ్రా, 2.9 మిల్లిగ్రాము పీచు పదార్థ ములు గల పౌష్టిక ఆహారం ఇది. అందుకే మహిళలు దీన్ని ఎక్కువగా వాడాలని మన పెద్దలు అన్నారు. ఆ కారణం చేతనే అమ్మాయిలు రసజ్వల అయినప్పుడు శనగపప్పు, బెల్లం, కొబ్బరి కలిపి చిమ్మిరి ఇచ్చేటప్పుడు నువ్వులు, బెల్లం కలిపి చిమ్మిరి ఇచ్చేవారు. ఇది బాలికలకు శక్తిని, శరీర దృఢత్వం కలుగచేస్తుంది.

ఎముకల బలహీనతను పోగొడుతుంది: వ్యాధి నివారణలో నువ్వులు ఎంతో మేలు చేస్తుంది. అందుకే ఆయుర్వేదంలో నువ్వుల విశిష్టతను వర్ణించారు. కీళ్ళనొప్పులకు వాతం, ఎముకల బలహీనత ఉన్నవారికి, శిరోజాలు ఎదగడానికి, నోటిపూత, గొంతు నొప్పి వ్యాధులకు నువ్వులు ఎంతో ఉప యోగిస్తారని ఆయుర్వేద వైద్యశాస్త్రం చెబుతుంది. చిన్న పిల్లలకు, టీనేజీ అమ్మాయిలకు, నువ్వులు-బెల్లం కలిపి ఉండలుగా ఇస్తే అలసటరాదు. చురుగ్గా ఉంటారు. పిల్లలకు, పెద్దలకు నులిపురుగుల సమస్య ఉంటే, నువ్వులు వేయించిన వాము బాగా పొడిచేసి బెల్లంతో కలిపి రాత్రివేళ 1 టీస్పూన్ తింటే చాలు. నువ్వుల పొడి, శొంఠి, సైంధవ లవణం కలిపిన పొడి బాలింతలకు ఇస్తే-ఆరోగ్యానికి ఆరోగ్యం, మందుఖర్చులు ఉండవు.

బాలింతలకు: బాలింతలకు తల్లిపాలు బాగా పడతాయి, బహిష్టు నొప్పి సమయంలో స్పూన్ నువ్వులపొడి, 1 స్పూన్ శొంఠిపొడి, చిటికెడు ఇంగువ కలిపి మాత్రగా చేసి ఒకపూట తింటే నొప్పి తగ్గుతుంది. ఆయుర్వేద డాక్టర్ సలహా ప్రకారం నువ్వులు అహారంగా తీసు కుంటే పెద్దపెద్ద ఆస్పత్రి వైద్యుల చుట్టూ తిరిగే శ్రమ తగ్గుతుంది. నువ్వులు వేడి గుణాన్నీ, ఉష్ణశక్తినీ కలిగి ఉండడం వల్ల చలి కాలం, వర్షా కాలంలో ఎక్కువగా ఉపయోగిస్తారు. నువ్వుల నూనెను గాయాలకు పూతగా రాయడం వల్ల ఉపశమనం కలుగుతుంది. మొలలు (పైల్స్) వ్యాధిలో, అతిసార వ్యాధిలో నువ్వులను ఉపయోగిస్తారు. ఆడవారి ఋతుసంబంధ విషయాలలో ఇది బాగా పని చేస్తుంది.

నల్లనువ్వుల్లో ప్రొటీన్లు: నువ్వు గింజలలో కార్బోహైడ్రేట్లు, ప్రొటీన్లు లభిస్తాయి. నల్ల నువ్వులలో మాత్రం ప్రొటీన్లు ఎక్కువగా ఉండి, కార్బోహైడ్రేట్లు తక్కువగా ఉంటాయి. నువ్వుల నూనె కొవ్వును కరిగిస్తుంది. బాలింతల్లో చనుబాలు పెరగడానికి నువ్వులను ఎక్కువగా ఉపయోగిస్తారు. అన్నం బాగా జీర్ణం కావడానికి కూడా నువ్వులు ఉపయోగపడతాయి. కేశ వృద్ధికి నువ్వుల నూనె పని చేస్తుంది. నువ్వు పువ్వులను నెయ్యి, తేనెలను కలిపి తల మీద లేపనంగా పెడితే బట్ట తలపై కూడా జుట్టు బాగా వస్తుంది. రక్త విరేచనాలకు నువ్వులను మేకపాలతో కలిపి సేవిస్తే మంచి ఫలితం కనిపిస్తుంది. బాగా మరుగుతున్న నీటిలో నువ్వుల ఆకులను వేసి, దాని ద్వారా వచ్చే ఆవిరిని పీలిస్తే అతిసారం తగ్గుతుంది.



మహేష్ స్పైడర్ కు ఓవర్సీస్ లో భారీ రేటు!

బ్రహ్మోత్సవం డిసాస్టర్ తరువాత సూపర్ స్టార్ మహేష్ బాబు టాగూర్ మధు సమర్పణలో ఎన్ వీ ఆర్ సినిమా ఎల్ ఎల్ పి, రిలయన్స్ ఎంటర్టైన్మెంట్ పతాకాలపై ఏ ఆర్ మురుగదాస్ దర్శకత్వంలో ఎన్ వి ప్రసాద్ నిర్మిస్తున్న భారీ చెప్త్రం స్పైడర్. ఈ చిత్రం శరవేగంగా ఒక ప్రక్క చిత్రీకరణను, మరో ప్రక్క నిర్మాంతర కార్య క్రమాలను జరువుకుంటోంది. ఇదిలా ఉంటె సూపర్ స్టార్ మహేష్, ఎ ఆ మురుగుదాస్ సినిమా కావడం తో ఈ చిత్రం పై భారీ అంచనాలు నెలకొన్నాయి. బిజినెస్ విషయం లో క్రేజ్ పీక్స్ లో ఉంది, ఈ సూపర్ స్టార్ కు ఓవర్సీస్ లో మంచి మార్కెట్ ఉండటం, మురుగుదాస్ వంటి దర్శకుడు ఈ చిత్రాన్ని తెరకెక్కించడం తో ఓవర్ సీస్ మార్కెట్లో కొద్దా స్పైడర్ బిజినెస్ విషయం తన మార్క్ చూపిస్తోంది తెలుగు వర్షన్ 15 కోట్ల రూపాయలకు అమ్ముడైతే, తమిళ్ వర్షన్ ఓవర్ సీస్ హక్కులు 8కోట్లకు అమ్ముడయ్యాయని అంటున్నారు సినీ వర్గాలు.



నా ఇమేజ్ ను పెంచే చిత్రం లై

హీరో నితిన్



'అఆ' వంటి సూపర్‌హిట్ మూవీ తర్వాత యూత్‌స్టార్ నితిన్ నటిస్తోన్న చిత్రం 'లై'. 'అందాల రాక్షసి', కృష్ణగాడి వీర ప్రేమగాథ' చిత్రాల దర్శకుడు హను రాఘవపూడి దర్శకత్వంలో మేఘా ఆకాష్ హీరోయిన్‌గా వెంకట్ బోయిన్‌పల్లి సమర్పణలో 14 రీల్స్ ఎంటర్‌టైన్‌మెంట్ ప్రై.లి. పతాకంపై టేస్ట్‌ఫుల్ ప్రొడ్యూసర్స్ రామ్ ఆచంట, గోపీ ఆచంట, అనీల్ సుంకర నిర్మించిన స్టైలిష్ యాక్షన్ ఎంటర్‌టైనర్ చిత్రం 'లై'. ఈ చిత్రం ఆగస్ట్ 11న వరల్డ్‌వైడ్‌గా అత్యధిక స్క్రీన్‌లలో భారీగా రిలీజ్ అవుతుంది. ఈ సందర్భంగా యూత్‌స్టార్ నితిన్ విలేకరులతో ముచ్చటించారు. ఆ విశేషాలు మీకోసం..

ప్ర: 'అఆ' తర్వాత ఇంత గ్యాప్ తీసుకోవడానికి కారణం ?

జ: జూన్ 2న ఆ సినిమా రిలీజ్ అయ్యింది. అంత మంచి హిట్ తర్వాత ఏ సినిమా చెయ్యాలి? ఎలాంటి కథను ఎంచుకోవాలి అని కొంచెం డైలమాలో పడ్డాను. ఆ టైమ్‌లో త్రివిక్రమ్‌గారికి కాల్ చేశాను. నెక్స్‌ట్ రెగ్యులర్ మూవీ కాకుండా కొంచెం డిఫరెంట్ సినిమా చెయ్యమని సలహా ఇచ్చారు. చాలా కథలు విన్నాను. ఏదీ నచ్చలేదు. హను రాఘవపూడి అరగంట పాటు ఈ కథ చెప్పాడు. ఫస్ట్ సిట్టింగ్‌లోనే ఈ కథ ఓకే చేశాను.

ప్ర : 'లై' సినిమా ఎలా వుంటుంది?

జ: రెగ్యులర్ మూవీలా కాకుండా లవ్, ఎమోషన్, స్టైలిష్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా 'లై' సినిమా వుంటుంది. హీరో, హీరోయిన్ మధ్య వచ్చే లవ్ ట్రాక్ చాలా కొత్తగా వుంటుంది. వారి మధ్య వచ్చే చిన్న చిన్న అబద్ధాలు ఇంట్రెస్టింగ్‌గా వుంటాయి.

ప్ర: మెయిన్ 'లై' కాన్సెప్ట్ ఏమిటి?

జ: ఒక ఆవారాగా తిరిగే కుర్రాడు యు.ఎస్. వెళ్ళి బాగా డబ్బున్న అందమైన అమ్మాయిని పెళ్లాడి డాలర్స్ సంపాదించుకోవాలని అనుకుంటాడు. అలా యు.ఎస్. వెళ్లి ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నాడు? అనేది మెయిన్ కాన్సెప్ట్. సినిమా స్టార్టింగ్ నుండి ఇంట్రెస్టింగ్‌గా, చాలా థ్రిల్లింగ్‌గా వుంటుంది.

ప్ర: అర్జున్‌గారితో వర్క్ చేయడం ఎలా అన్పించింది?

జ: శ్రీ ఆంజనేయం తర్వాత అర్జున్‌గారితో వర్క్ చేయడం చాలా హ్యాపీగా వుంది. ఫస్ట్‌టైమ్ ఆయన విలన్‌గా యాక్ట్ చేశారు. వెరీ స్టైలిష్‌గా ఆయన క్యారెక్టర్ వుంటుంది. ఆయన లేకపోతే ఈ సినిమా ఇంత బాగా వచ్చి వుండేది కాదు. మా ఇద్దరి మధ్య జరిగే గేమ్ చాలా థ్రిల్లింగ్‌గా వుంటుంది. ఎత్తుకి పై ఎత్తులు వేసుకుంటూ ఇద్దరి క్యారెక్టర్స్ పోటా పోటీగా వుంటాయి. 'శ్రీ ఆంజనేయం' టైమ్‌లో అర్జున్‌గారు ఎలా ఉన్నారో ఇప్పటికీ అలాగే వున్నారు. ఆయన్ని చూసి నేను చాలా విషయాలు నేర్చుకున్నాను.

ప్ర: 14 రీల్స్ మేకింగ్ వేల్యూస్ ఎలా ఉన్నాయి?

జ: నా మార్కెట్‌ని దృష్టిలో పెట్టుకొని కథకు ఎంత ఖర్చు పెట్టాలో అంత ఖర్చు పెట్టి ఈ సినిమాని హాలీవుడ్ స్థాయిలో నిర్మించారు. ఫస్ట్ మా నిర్మాతలు రామ్, గోపీ, అనీల్‌గారికి థాంక్స్. ఈ సినిమా ఎక్కువ శాతం యు.ఎస్‌లో షూటింగ్ జరిగింది. ఎవరూ చేయనటువంటి కాస్ట్‌లీ లొకేషన్స్‌లో షూటింగ్ జరిపారు.

ప్ర: యాక్షన్ పార్ట్ ఎంతవరకు వుంటుంది?

జ: యాక్షన్ సీన్స్ కోసం బ్యాంకాక్ వెళ్లి కొంత ట్రైనింగ్ తీసుకున్నాను. కిచ్చ మాస్టర్ ఫెంటాస్టిక్ యాక్షన్ సీన్స్ కంపోజ్ చేశారు. ముఖ్యంగా క్లైమాక్స్‌లో వచ్చే ఫైట్ చాలా హైలైట్‌గా వుంటుంది. ఈ ఫైట్‌లో అర్జున్‌గారు డూప్ లేకుండా రియలిస్టిక్‌గా చేశారు.

ప్ర: ఈ సినిమా మీ కెరీర్‌కి ఎంతవరకు ప్లస్ అవుతుంది?

జ: డెఫినెట్‌గా 'లై' సినిమా ఒక కొత్త ఇమేజ్‌ని తెస్తుంది. అలాగే నా కెరీర్‌లో ఒక మెమొరబుల్ మూవీగా నిలుస్తుందని నమ్ముతున్నాను.

ప్ర: హిట్, ఫ్లావులను మీరు ఏవిధంగా స్వీకరిస్తారు?

జ: 'జయం', 'దిల్', 'సై' వరుసగా నేను హిట్స్ ఇచ్చాను. ఫస్ట్ ఆడియన్స్ హీరోగా నన్ను యాక్సెప్ట్ చేశారు. ఆ తర్వాత హిట్, ఫ్లాప్‌లు వచ్చాయి. ఎప్పుడూ మంచి సినిమా చెయ్యాలని తాపత్రయపడుతుంటాను. ఫస్ట్ నుండి యాక్టింగ్, డ్యాన్స్, ఫైట్స్ బాగా కసితో చెయ్యాలని ఇంట్రెస్ట్ ఎక్కువ వుంటుంది. సంవత్సరానికి చేసే ఒక్క సినిమా అయినా ఆడియన్స్‌కి నచ్చేలా వుండాలని పక్కా ప్లానింగ్‌తో చేస్తాను. హిట్, ఫ్లావులు అనేవి ఎవరికైనా వస్తాయి. ఏ సినిమాకి అయినా కష్టపడి ఇష్టంతో పని చేస్తాం. హిట్, ఫ్లావులు అనేవి ఆడియన్స్ చేతిలో వుంటుంది.

ప్ర: మీరు కథ విన్నప్పుడు స్క్రీన్‌పై చూసుకున్నప్పుడు ఎలా అన్పించింది?

జ:హను నాకు కథ చెప్పినప్పుడు ఎలాగైతే ఫీలయ్యానో, సినిమా చూసి నప్పుడు కూడా అదే ఫీలింగ్ కలిగింది. చెప్పిన దాని కన్నా హండ్రెడ్ పర్సెంట్ స్ట్రాంగ్‌గా ఈ సినిమా తీశాడు. ఒక ఎమోషన్‌తో, మంచి స్టైలిష్ సినిమా చూశాం అనే ఫీలింగ్‌తో ఆడియన్స్ బయటికి వస్తారు.

ప్ర: మణిశర్మ మ్యూజిక్ సినిమాకి ఎంతవరకు ప్లస్ అయ్యింది?

జ: చాలామందిని అనుకుని ఫైనల్‌గా మణిశర్మగారిని ఓకే చేశాం. ఆయన ఒక లెజెండరీ పర్సన్. ఈ సినిమాకి ప్రాణం పెట్టి మ్యూజిక్ చేశారు. ముఖ్యంగా ఇలాంటి సినిమాకి రీ-రికార్డింగ్ చాలా ఇంపార్టెంట్. మణిశర్మగారు రీరికార్డింగ్ చేయటంలో దిట్ట. ఈ సినిమాకి ఆయన రీరికార్డింగ్ ఎక్స్‌ట్రార్డినరీగా చేశారు. 'లగ్గం టైమ్', 'సన్‌షైన్', 'బొమ్మోట' సాంగ్స్ ఆల్‌రెడీ సూపర్‌హిట్ అయ్యాయి. హాలీవుడ్ రేంజ్‌లో మంచి మ్యూజిక్ ఇచ్చారు. 'లై'తో మళ్లీ మణిశర్మగారు మంచి ఫామ్‌లోకి వచ్చారు.

ప్ర: ఈ సినిమాలో మీ ఇన్‌వాల్వ్‌మెంట్ ఎంతవరకు వుంది?

జ: హను, నేను వన్ ఇయర్ నుండి ట్రావెల్ అవుతున్నాం. ఫస్ట్ సార్.. సార్ అని పిలుచుకునేవాళ్లం. షూటింగ్ మధ్యలో పేర్లు పెట్టి పిలుచుకున్నాం. ఇప్పుడు ఏరా.. పోరా అనుకుంటున్నాం. అంతలా మా ఇద్దరి మధ్య బాండింగ్ కుదిరింది. ఎలాంటి సినిమా అయినా చేయగల సత్తా హనుకి వుంది అని స్ట్రాంగ్ ఫీలింగ్. ఈ సినిమాతో మేమిద్దరం చాలా క్లోజ్ అయ్యాం అంటూ ముగించారు.



ఈ సినిమా తృప్తినిస్తుంది నేనే రాజు నేనే మంత్రి నిర్మాతలు

రానా దగ్గుబాటి తాజా చిత్రం నేనే రాజు నేనే మంత్రి భారీ అంచనాల నడుమ ఈ నెల 11వ తేదీన విడుదలవుతున్న సంగతి తెలిసిందే. ఈ సందర్బంగా చిత్ర నిర్మాతలు సురేష్ బాబు, భరత్ చౌదరి, కిరణ్ రెడ్డిలు మీడియాతో సమావేశమయ్యి మాట్లాడారు. ఈ సంద ర్బంగా మాట్లాడిన సురేష్ బాబు సినిమా అన్ని విధాలుగా చాలా బాగా వచ్చిందని, ఈ కథ తనకు, రానాకు బాగా నచ్చిన కథని అంటూ ఈ సినిమా ఎలా ఆడుతుందో చెప్పలేనుగానీ ఒక మంచి సినిమా తీసిన సంతృాఎప్తి అయితే మిగిలింది అన్నారు. అలాగే చిత్ర నిర్మాణంలో భాగస్వామ్యం వహించిన సంస్థ బ్లూ ప్లానేట్ నిర్మాతలు మాట్లాడుతూ ఈ సినిమా రానా కేరీర్ ను మరో మెట్టు పైకి తీసుకెళుతుందని, ఇప్పుడే రానా బిజినెస్ పరంగా తండ్రి సురేష్ బాబును మించిపోయారని, ఆయన వలనే సినిమా హిందీ, తెలుగు హక్కులు, శాటిలైట్ హక్కులు ఫ్యాన్సీ రేటుకు అమ్ముడయ్యాయని అన్నారు. తేజ దర్శకత్వం వహించిన ఈ పొలిటికల్ అండ్ ఫ్యామిలీ ఎంటర్టైనర్లో రానాకు జోడీగా కాజల్ అగర్వాల్ నటించింది.



ఈ భామ కూడా కాదట !

అత్యంత భారీ బడ్జెట్ తోదర్శకుడు సి. సుందర్ నిర్మిస్తోన్న సంఘమిత్ర చిత్రానికి హీరోయిన్ ల విషయం లో తడబాటు పడుతూనే ఉన్నారు. ముందు ఈ సినిమాలో శృాఎతి హాసన్ నటిస్తోందని వచ్చిన వార్త ఈ మధ్యనే అవాస్తవమని తేలిపోయింది, అప్పటి నుండి ఆమె స్థానంలో ఎవరెవరో హీరోయిన్ల పేర్లు వినబడ్డా హన్సిక పేరు మాత్రం బలంగా వినబడింది. దీంతో అంతా ఆమె కన్ఫర్మ్ అనుకున్నారు. కానీ తాజా సమాచారం ప్రకారం ఆమె ఈ సినిమాలో నటించడంలేదని ఖచ్చితంగా తేలిపోయింది. హన్సిక సన్నిహిత వర్గాలు, సంఘమిత్ర ప్రాజెక్ట్ కు సంబందించిన వ్యక్తుల ద్వారా ఈ విషయం తెలుస్తోంది. దీంతో బాహుబలికి సమానమైన ప్రాజెక్ట్ అని ప్రచారంలో ఉన్న ఈ సినిమాలో మెయిన్ లీడ్ ఎవరు చేస్తారనేదానిపై సస్పెన్స్ ఇంకా అలానే ఉంది. కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ లో లాంచ్ జరువుకున్న ఈ చిత్రం లో జయం రవి, ఆర్యలు పలు కీలక పాత్రలు చేస్తుండగా ఏ.ఆర్ రెహమాన్ సంగీతం అందించనున్నారు.



లై ప్రీ రిలీజ్ వేడుక

యూత్‌స్టార్ నితిన్ హీరోగా వెంకట్ బోయనపల్లి సమర్పణలో 14 రీల్స్ ఎంటర్‌టైన్‌మెంట్ ప్రై. లిమిటెడ్ పతాకంపై హను రాఘవపూడి దర్శకత్వంలో రామ్ ఆచంట, గోపీ ఆచంట, అనీల్ సుంకర నిర్మిస్తున్న భారీ చిత్రం 'లై' (లవ్, ఇంటెలిజెన్స్, ఎన్‌మిటి). ఈ చిత్రం ఆగస్ట్ 11న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. ఈ సినిమా ప్రీ రిలీజ్ ఫంక్షన్ శ్నివారం హైద్రాబాద్‌లోజ్రిగింది. ఈ కార్ర్క్మంలో త్రివిక్రమ్, సుకుమార్, నితిన్, మేఘా ఆకాష్, శ్రీకాంత్, నాగ్జ్, జెమిని కిర్ణ్, సుధాక్ర్‌రెడ్డి, సునీల్, త్రుణ్ ఆద్ర్శ్, సంతోష్ శ్రీనివాస్, పూర్ణిమ్, యువ్రాజ్ త్దిత్రులు పాల్గొన్నారు. సుకుమార్ థియేట్రిక్ల్ ట్రైల్ర్‌ను, బిగ్ సీడీని, ఆడియో సీడీల్ను త్రివిక్ర్మ్ శ్రీనివాస్ విడుద్ల చేశారు. ప్యాష్నేట్ నిర్మాత్లు త్రివిక్ర్మ్ శ్రీనివాస్ మాట్లాడుతూ నిర్మాత్లతో ఇంత్కు ముందు ప్నిచేయలేదు. కానీ వారంటే నాకు చాలా ఇష్టం. ఎందుకంటే వీళ్లా సినిమాను ప్రేమించి తీసే నిర్మాత్లు త్క్కువ్. లై సినిమా ఆడితే ఇలాంటి మంచి సినిమాలు చేయాల్నే ధైర్యం నిర్మాత్ల్కు క్లుగుతుంది. క్రింద ప్డ ప్ర్తిసారి అంత్కంటే బ్లంగా పైకి లేచే నిర్మాత్లు. లై సినిమా 14 రీల్స్ బ్యాన్ర్ గౌర్వాన్ని పెంచుతుంది. ట్రైల్ర్ చూసిన త్ర్వాత సినిమా పెద్ద హిట్ అవుతుంద్నంలో సందేహం లేదు. సినిమా పేరే అబ్ధం(లై) కానీ సినిమాను ఎంక్రేజ్ చేయ్డానికి వ్చ్చిన వారంద్రూ నిజంగా మంచి హృాఎద్యం ఉన్నార్వే. ఎంటైర్ యూనిట్‌కు ఆల్ ది బెస్ట్ అన్నారు. మ్ణిశ్ర్మ్గారు చాలా మంచి మ్యూజిక్ ఇచ్చారు. ఆయ్న మ్యూజిక్ లెజెండ్. రీ రికార్డింగ్ ఇంట్ర్నేష్న్ల్ రేంజ్‌లో ఉంటుంది. నిర్మాత్లు ఎంతో ప్యాష్నేట్. 75 రోజుల పాటు అమెరికాలో షూట్ చేయించారు. ఇప్ప్టి వ్ర్క్ సౌత్‌లో ఏ సినిమా అన్ని రోజులు అక్డ షూటింగ్ జ్రువుకోలేదు.నా హృాఎద్యానికి ద్గ్గిన సినిమా 'లై'. ఈ సినిమా అవుట్‌వుట్ ఇంత బాగా రావ్డానికి టీమ్ ప్డ క్ష్ట్మే కార్ణం. హ్ను రాఘ్వ్పూడి, నేను ఈ సినిమా జ్ర్నీలో చాలా క్లోజ్ అయ్యాం. యు.ఎస్‌లో లాంగ్ షెడ్యూల్‌లో 40 రోజుల పాటు ఏ అసిస్టెంట్ డైరెక్ట్ర్ లేకుండా ప్నిచేశాడు. సినిమా అంటే త్న్కు పిచ్చి. హ్ను భ్విష్య్త్‌లో పెద్ద డైరెక్ట్ర్ అవుతాడని హీరో నితిన్ తెలిపారు. ఇక ఈ చిత్ర దర్శకుడు హ్ను రాఘ్వ్పూడి మాట్లాడుతూ నేను సినిమాను న్మ్మిన దానికంటే నితిన్ ఎక్కువ న్మ్మాడు. హై పీక్ర్‌లో కూడా చాలా క్ష్ట్ప్డాడు. కొత్త నితిన్‌ను ఈ సినిమాలో చూస్తారు. మేఘా ఆకాష్ చాలా క్ష్ట్ప్డింది. మ్ణిశ్ర్మ్గారు ఎక్స్ట్రార్డిన్రీ మ్యూజిక్ ఇచ్చారు. ఆయ్న ఆర్.ఆర్ సినిమాకు పెద్ద ప్ల్స్ అవుతుంది. కథను నమ్మిన అర్జున్‌గారికి నాకృాఎతజ్ఞతలని తెలియచేసారు.



ప్రతిక్షణం ప్లాటినం డిస్క్ వేడుక

శ్రీ భాగ్యలక్ష్మి మూవీ మేకర్స్ పతాకంపై జి.మల్లిఖార్జునరెడ్డి నిర్మించిన చిత్రం 'ప్రతిక్షణం'. నాగేంద్రప్రసాద్ దర్శకుడు. మనీష్‌బాబు, తేజస్విని హీరోహీరోయిన్లు. ఈ సినిమా ఆగస్టు 18న విడుదల కానుంది. ఈ సందర్భంగా ప్రీ రిలీజ్ మరియు ప్లాటినం డిస్క్ వేడుకను సోమవారం హైదరాబాద్ ప్రసాద్‌ల్యాబ్స్‌లో నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ డ్రగ్ కంట్రోల్ సంస్థ డైరెక్టర్ అమృాఎతరావు, పద్మిని, లయన్ సాయివెంకట్, తుమ్మలపల్లి రామసత్యనారా యణ, నిర్మాత జి.మల్లిఖార్జునరెడ్డి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్స్ దేవారెడ్డి, ఓంనాథ్‌రెడ్డి, రఘురామ్, ఆర్ట్ డైరెక్టర్ రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిథి రాజ్ కందుకూరి మాట్లాడుతూ క్యాచీ టైటిల్. క్షణం సినిమా ఎంత పెద్ద హిట్ సాధించిందో ఈ సినిమా అంత కంటే పెద్ద హిట్ కావాలని ౨. నిర్మాత మల్లిఖార్జునరెడ్డి, టీమ్‌కు అభినందనలు అన్నారు. నిర్మాత జి.మల్లిఖార్జునరెడ్డి మాట్లాడుతూ 'ప్రతిక్షణం సినిమా చలలూసే ప్రేక్షకులు థ్రిల్ అవుతారు. సినిమాను ఆగస్టు 18న విడుదల చేస్తున్నాం. తప్పకుండా అందరికీ నచ్చే సినిమా అవుతుందన్నారు. తుమ్మలపల్లి రామసత్యనారాయణ మాట్లాడుతూ పాటలు, ట్రైలర్ చూస్తుంటే నిర్మాతగారు ఎంత ప్యాషన్‌తో సినిమా చేశారో అర్థం అవుతుంది. సినిమా మంచి సక్సెస్ అవుతుంది. సినిమాను ఆగస్టు 18న 100 థియేటర్స్‌లో విడుదల చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నాం అన్నారు. మనీష్‌బాబు, తేజస్విని, అర్చన, విజయసాయి, వైవా హర్ష, సుదర్శన్‌రెడ్డి తదితరులు నటించిన ఈ చిత్రానికి సంగీతం: రఘురాం, ఛాయాగ్రహణం: కళ్యాణ్‌సమీ, ఎడిటింగ్: శివ వై.ప్రసాద్, ఆర్ట్: రవిచంద్ర, నిర్మాత: జి.మల్లిఖార్జునరెడ్డి, కథ, స్క్రీన్‌ప్లే, మాటలు, దర్శకత్వం: నాగేంద్రప్రసాద్.



నాకు మనసున్నది గీతావిష్కరణ

సోనిటీమ్ సమర్పణలో సాయి హాసిని ప్రొడక్షన్ పతాకం పై సుజయ్,తనిష్క్,చంద్రకాంత్,ర్క్ష్మి హీరో హీరోయిన్లు గా సోని ప్రధాన పాత్రలో నాకు మనసున్నది ,అనే ఈ చిత్రాన్ని నూతన నిర్మాత దేవశంకర్ గౌడ్ నిర్మించగా. రాజశేఖర్ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు.ఈ చిత్రం ఆడియోలాంచ్ ఆదివారం సాయంత్రం ప్రసాద్ లాబ్‌లో జరిగింది. ముఖ్యఅతిథిలుగా ప్రతాని రామకృాష్ణగౌడ్, సాయి వెంకట్,సినీనటుడు బానుచందర్, సినీనటి కవిత, తుమ్మ లపల్లి రామసత్యనారాయణ గార్లు విచ్చేశారు. ట్రైలర్‌ను ప్రతాని రామకృాష్ణ గౌడ్, బిగ్ సి డి ని కవిత ,సీడీ బానుచందర్ విడు దల చేసి చిత్ర యూనిట్ కు అందజేసారు.ఈ కార్యక్రమం అనంతరం దర్శకనిర్మాతలు, ఈ గీతావిష్కరణ కు విచ్చేసిన అతిథులు అందరి కీ అభినందనలను మరియు కృాతజ్ఞతలను తెలియజేసారు. ఇంకా ఈ చిత్రం లో అప్పారావు, సూర్య,సతీష్,నవ్వుల వినోద్, యర్రంశెట్టి వీరన్న,నట నరసింహా, బేబీ హాసిని, నవ్య,ఐరెన్లెగ్ ప్రసాద్, లక్ష్మి,రాజు తదితరులు నటిస్తున్నారు.

చెట్లకు రాఖీలు కట్టిన సీఎం, డిప్యూటీ సీఎం




పాట్నా : బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్, ఉప ముఖ్యమంత్రి సుశీల్ కుమార్ రక్షా బంధన్‌ను వినూత్నంగా, కొంత సందేశాత్మకంగా జరుపుకున్నారు. వారిద్దరు పాట్నాలో మొక్కలకు రాఖీలు కడుతూ సందడిగా కనిపించారు. తాము చెట్లకు రాఖీ కట్టిన ఉద్దేశం ప్రజలు వాటిని సంరక్షించాలని పిలుపు ఇవ్వడమేనని ఈ సందర్భంగా చెప్పారు. రాష్ట్రాన్ని హరిత రాష్ట్రంగా అభివృద్ధి చేయాలని ఈ సందర్భంగా పిలుపు ఇస్తున్నట్లు తెలిపారు. ఎప్పటి వలె తెల్లటి కుర్తా పైజామాలో వచ్చిన నితీష్ కుమార్ 'మొక్కలను సంరక్షించాలని చెప్పేందుకు ఇది (మొక్కలకు రాఖీ కట్టడం) ఒక సంకేతం. హరితవనం పెంచాలని చెప్పడం దీని ఉద్దేశం. ఇది పర్యావరణానికి అత్యంత ముఖ్యమైనది' అని అన్నారు. 2001 నుంచి తాను రాఖీలు చెట్లకు కడుతున్నానని తెలిపారు. తన సందేశాన్ని చాలా మంది స్ఫూర్తిగా తీసుకున్నారని, తమ రాష్ట్రంలో గ్రీనరీ కూడా బాగా పెరిగిందని తెలిపారు. ప్రకృతిని, పర్యావరణాన్ని రక్షించాల్సిన బాధ్యత ప్రజలపైనే ఉందని నితీష్ అన్నారు.

నంబర్ గేమ్‌లో పటేల్ నెగ్గేనా?

అహ్మదాబాద్‌లో దిగగానే మరో రిసార్టుకు గుజరాత్ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు

అహ్మదాబాద్ : గుజరాత్ రాజ్యసభ ఎన్నికల పోలింగ్ మరికొన్ని గంటల్లో జరగనున్న క్రమంలో కాంగ్రెస్ నుంచి బరిలో నిలిచిన సోనియా గాంధీ రాజకీయ సలహాదారు అహ్మద్ పటేల్ విజయంపై ఉత్కంఠ నెలకొంది. గుజరాత్ నుంచి ముగ్గురు అభ్యర్థులు ఎన్నిక కానుండగా తగినంత సంఖ్యా బలం ఉండడంతో బీజేపీ నుంచి అమిత్ షా, స్మృతీ ఇరానీ సులభంగా విజయం సాధించనున్నారు. మూడో అభ్యర్థిగా అహ్మద్ పటేల్ ఎన్నికపై కాంగ్రెస్‌లో కలవరం వ్యక్తమవుతున్నది. ఇద్దరు సభ్యులు ఉన్న ఎన్‌సీపీ మద్దతుపై ధీమాగా ఉన్న కాంగ్రెస్‌కు ఆ పార్టీ నేత ప్రఫుల్ పటేల్ ఎవరికి మద్దతు ఇవ్వాలో తామింకా నిర్ణయం తీసుకోలేదని ప్రకటించడంతో కాంగ్రెస్‌కు గట్టి షాక్ తగిలినట్లైంది. సీనియర్ నేత శంకర్‌సిన్హ్ వాఘేలా మద్దతుదారులు రాజీనామా చేయడంతో కాంగ్రెస్ శిబిరంలో ప్రస్తుతం 44 మంది ఎమ్మెల్యేలే ఉన్నారు. అహ్మద్ పటేల్ గెలవాలంటే ఆ పార్టీకి 45 మంది ఎమ్మెల్యేల మద్దతు అవసరం. మరో వైపు పార్టీ ఎమ్మెల్యేలు కొందరు ప్రత్యర్థికి వోటు వేస్తారనే వార్తలూ కాంగ్రెస్ క్యాంప్‌లో కలకలం రేపుతున్నాయి. అహ్మద్ పటేల్ నెగ్గాలంటే ఎన్సీపీ మద్దతు అనివార్యం. మరి రాజకీయ వ్యూహాల్లో ఆరితేరిన పటేల్ గెలుపు కోసం ఎలాంటి కసరత్తు చేస్తారన్నది ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది. మరో వైపు గుజరాత్ రాజ్యసభ ఎన్నికల్లో తన గెలుపు ఖాయమని కాంగ్రెస్ సీనియర్ నేత అహ్మద్ పటేల్ అన్నారు. పార్టీ ఎమ్మెల్యేలపై తనకు పూర్తి నమ్మకం ఉందని, క్రాస్ వోటింగ్‌కు ఆస్కారమే లేదని చెప్పారు. కాంగ్రెస్‌కు మెజారిటీ ఉందని తెలిసి మూడో అభ్యర్థిని బరిలో దించడం బీజేపీ దుర్నీతికి నిదర్శనమని అహ్మద్ పటేల్ విమర్శించారు. రాజ్యసభ ఎన్నికల్లో గెలుపు కోసం అడ్డదారులు తొక్కుతూ, తమ ఎమ్మెల్యేలకు ప్రలోభాలు పెట్టి వారిని లోబరచుకునే ప్రయత్నాలను బీజేపీ చేస్తున్నదని ఆరోపిస్తూ 43 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలను దాదాపు రెండు వారాల పాటు కర్నాటకలో దాచిన కాంగ్రెస్ ఇప్పుడు వారిని మరో రిసార్టుకు తీసుకువెళ్లింది. మంగళవారం రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో, సోమవారం తెల్లవారు జామున 4.30 గంటలకు అందరు ఎమ్మెల్యేలనూ అహ్మదాబాద్ చేర్చిన కాంగ్రెస్ వారిని 77 కిలో మీటర్ల దూరంలోని నీర్జానంద్ రిసార్టుకు తీసుకువెళ్లింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేత అహ్మద్ పటేల్ మాట్లాడుతూ, విజయంపై తమకు నమ్మకం ఉందని, ఎమ్మెల్యేలంతా తమ వైపే ఉన్నారని అన్నారు. సోమవారం ఉదయం 9 గంటల సమయంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలను కలుసుకున్న ఆ పార్టీ రాష్ట్రాధ్యక్షుడు భరత్ సిన్హ్ సోలంకీ కలుసుకుని రాజ్యసభ ఎన్నికలపై చర్చించారు. కాగా, గత నెలలో



ఆరుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయింపులకు పాల్పడటంతో, మిగిలిన వారిని కాపాడుకునేందుకు కాంగ్రెస్ పార్టీ క్యాంపు రాజకీయాలకు తెర లేపిన సంగతి తెలిసిందే.

వెయ్యి కోట్ల 'మహాభారతం'లో కమలహాసన్?



చెన్నై : వివిధ భాషల్లో 'మహాభారతం' సినిమాను తెరకెక్కించడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. 1000 కోట్ల బడ్జెట్‌తో ఈ సినిమాను రూపొందించడానికి చకచకా ఏర్పాట్లు పూర్తవుతున్నాయి. ప్రముఖ వ్యాపార వేత్త బిఆర్ శెట్టి నిర్మిస్తున్న ఈ సినిమాకు శ్రీ కుమార్ మీనన్ దర్శకుడిగా వ్యవహరించనున్నాడు. బహు భాషల్లో ఈ సినిమా తెరకెక్కనుంది కనుక ఆయా భాషలకు చెందిన నటీనటులను ఎంపిక చేసే పనిలో ఉన్నారు. ఇప్పటికే భీముడిగా మోహన్ లాల్ ఉను తీసుకున్నారు. మరికొన్ని పాత్రల కోసం అమితాబ్, హృతిక్ రోషన్, నాగార్జున, సూర్యలను సంప్రదించినట్టుగా సమాచారం. ఇక మరొక కీలకమైన పాత్ర కోసం కమల్‌ను తీసుకోనున్నారనే టాక్ వినిపిస్తోంది. మరిక కమల్ ఏమంటాడో చూడాలి. ఈ భారీ సినిమాకు ఎ.ఆర్. రెహ్మాన్ సంగీతాన్ని సమకూర్చుతున్నాడు.

రాత్రి వేళ మహిళలకు బయట ఏం పని?

హర్యానా బీజేపీ ఉపాధ్యక్షుడి సంచలన వ్యాఖ్యలు



చండీగఢ్ : హర్యానా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సుభాష్ బరాలా కుమారుడు వికాస్ బరాలా తన స్నేహితుడితో కలసి మద్యం మత్తులో ఐఏఎస్ అధికారి కుమార్తెను అటకాయించి వేధించిన సంగతి తెలిసిందే. దీనిపై ప్రతిపక్షాలు బీజేపీని దుమ్మెత్తిపోస్తున్నాయి. బీజేపీ ఈ కేసును నీరుగార్చే ప్రయత్నంలో ఉందని ఆరోపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఆ పార్టీ సీనియర్ నేత, ఆ రాష్ట్ర బీజేపీ ఉపాధ్యక్షుడు రఘువీర్ భట్టీ సంచలన వ్యఖ్యలు చేశారు. రాత్రి వేళల్లో ఓ మహిళను బయటకు ఎందుకు పంపించారు అని ఆయన ప్రశ్నించారు. తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని ఆయన సుద్దులు చెప్పారు. వారిని రాత్రి వేళలో బయట తిరిగేందుకు అనుమతించకూడదని ఆయన సలహా ఇచ్చారు. చీకటి పడక ముందే పిల్లలు ఇంటికి చేరుకోవాలని ఆయన హితవు పలికారు. రాత్రి బయట ఎందుకు గడుపుతారు అంటూ స్త్రీల స్వేచ్ఛను ప్రశ్నించారు. ఈ వ్యాఖ్యలపై పెను దుమారం రేగుతోంది.

వ్యూహం మార్చిన పాక్ మాజీ ప్రధాని

- రోడ్ షోకు సిద్ధమవుతున్న షరీఫ్
- కాశ్మీర్‌పై మాట్లాడుకుందామా?
- ఇండియాకు పాక్ కొత్త ప్రభుత్వం ఆఫర్

ఇస్లామాబాద్ : అవినీతి అరోపణలతో ప్రధాని పదవిని కోల్పోయిన నవాజ్ షరీఫ్ ప్రజలకు దగ్గరయ్యేందుకు ప్రణాళికలు రచిస్తున్నారు. ప్రజల్లో తనకు ఉన్న బలం ఏపాటిదో తెలుసుకునేందుకు రోడ్ షో నిర్వహించాలని నిర్ణయించుకున్నట్టు తెలుస్తోంది. అంతా అనుకున్నట్టు జరిగితే వచ్చే వారమే ఆయన రోడ్ షో ప్రారంభం అవుతుంది. ఇస్లామాబాద్, లాహోర్ మధ్య ఆయన రోడ్ షో జరగనున్నట్టు తెలుస్తోంది. నిజానికి సుప్రీం కోర్టు తనపై అనర్హత వేటు వేసిన వెంటనే నవాజ్ రోడ్ షో నిర్వహించాలని భావించారు. అయితే, న్యాయవ్యవస్థతో అనవసర ఘర్షణ వల్ల ఇబ్బందులు తలెత్తే ప్రమాదం ఉందని భావించి వెనక్కు తగ్గారు. అంతే కాక రోడ్ షో వల్ల భద్రతా పరమైన సమస్యలు కూడా ఉంటాయని భావించి ఆ ఆలోచనను విరమించుకున్నారు. పదవి



కోల్పోయిన తరువాత అధికారిక నివాసాన్ని ఖాళీ చేసి ముర్రే వెళ్లిపోయిన షరీఫ్ ఇటీవల ఇస్లామాబాద్ వచ్చారు. అభిమానులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. వారి అభిమానాన్ని చూసిన షరీఫ్‌లో మళ్లీ రోడ్ షో ఆలోచన మొగ్గ తొడిగినట్టు చెబుతున్నారు. ఇండియా, పాకిస్తాన్ మధ్య శాంతి నెలకొనాలంటే, కాశ్మీర్ అంశమే కీలకమని, ఈ విషయంలో చర్చల ద్వారా సమస్య పరిష్కారానికి కృషి చేయాల్సి ఉందని పాక్ కొత్త ప్రభుత్వం అభిప్రాయపడింది. 'మా సరిహద్దులను ఎలా కాపాడుకోవాలో మాకు తెలుసు. కాశ్మీర్ సమస్య పరిష్కృతమైతేనే ఇరు దేశాల మధ్య శాంతి నెలకొంటుంది. ఈ దిశగా భారత్‌ను చర్చలకు ఆహ్వానిస్తున్నాం' అని పాక్ విదేశాంగ శాఖ మంత్రి ఖవాజా ఆసిఫ్ సియాల్‌కోట్‌లో మీడియాతో మాట్లాడుతూ చెప్పారు. పాక్'ం గతంలో రక్షణ శాఖ మంత్రిగా కూడా పని చేసిన ఆసిఫ్ ఈ విషయంలో భారత్ స్పందించనంత వరకూ తాము ఏమీ చేయలేమని అన్నారు. ఉద్రిక్తతలు తగ్గించాలన్నదే తమ అభిమతమని, కానీ, ఇండియా అలా కోరుకోవడం లేదని ఖావాజా ఆరోపించినట్టు 'ఎక్స్‌ప్రెస్ న్యూస్' పేర్కొంది. ఇండియా, ఆఫ్ఘనిస్తాన్‌లతో స్నేహపూర్వక సంబంధాలనే తాము కోరుకుంటున్నామని, ఈ ప్రయత్నాలను విజయవంతం చేసేందుకు తమ వంతు కృషి చేస్తున్నామని చెప్పారు. ఉగ్రవాదంపై తాము సుదీర్ఘ కాలంగా పోరాటం సాగిస్తున్నామని, ఈ పోరాటంలో తమ దేశ సైన్యం ఎన్నో త్యాగాలను చేసిందని ఆయన చెప్పారు.

అమర్‌నాథ్ దాడి ఘటనలో ముగ్గురు ఉగ్రవాదుల అరెస్ట్



శ్రీనగర్ : జమ్మూ కాశ్మీర్‌లో అమర్‌నాథ్ యాత్రికులపై దాడులకు పాల్పడ్డ ఘటనలో ఉగ్రవా దులకు సాయపడ్డ అనుమానిత ఉగ్రవాదులను పోలీసులు అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. బిలాల్ అహ్మద్ రేషి, ఐజాజ్ వాగే, జమూర్ అహ్మద్ అనే ముగ్గురు అనుమానిత ఉగ్రవాదులను అరెస్టు చేశామన్నారు. ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబాకు చెందిన నలుగురు ఉగ్రవాదులకు వీరు ఆశ్రయం కల్పించారని చెప్పారు. ఆశ్రయం పొందిన ఉగ్రవాదులు అమర్‌నాథ్ యాత్ర ముగించుకుని వెళుతున్న యాత్రికుల బస్సుపై దాడికి పాల్పడ్డారు. అమర్‌నాథ్ యాత్ర ముగించుకుని వెళుతున్న యాత్రికుల బస్సుపై అనంతనాగ్ జిల్లాలో జూలై 10న విచక్షణా రహితంగా కాల్పులకు పాల్పడ్డారు. ఈ సంఘటనలో ఆరుగురు భక్తులు మృతి చెందగా, చికిత్స పొందుతూ మరి ఇద్దరు యాత్రికులు చనిపోయారు.

సినిమా చూస్తూ సుష్మాకు ట్వీట్లు



పుణె : ఓ వ్యక్తి షారుఖ్ ఖాన్ నటించిన 'జబ్ హ్యారీ మెట్ సెజల్' చిత్రం చూస్తూ థియేటర్ నుంచే కేంద్ర మంత్రి సుష్మా స్వరాజ్‌కు ట్వీట్ పెట్టాడు. పుణెకి చెందిన విశాల్ సూర్య వంశి అనే యువకుడు స్థానిక జియాన్ థియేటర్‌లో సినిమా చూడడానికి వెళ్లాడు. ఏమైందో ఏమో కానీ ఒక్కసారిగా థియేటర్ నుంచే 'సుష్మా మేడమ్! నేను జబ్ హ్యారీ మెట్ సెజల్ సినిమా చూస్తున్నాను. వీలైనంత త్వరగా నన్ను కాపాడండి' అని ట్వీట్ చేశాడు. అయితే, తనకు వచ్చిన సమస్య ఏమిటో మాత్రం వివరించలేదు. విశాల్ చేసిన ట్వీట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ ట్వీట్‌కు కొద్దిసేపట్లోనే 2000కు పైగా లైకులు, 1266 రీట్వీట్లు వచ్చాయి.

ఆమిర్ ఖాన్ దంపతులకు స్వైన్‌ఫ్లూ


సత్యమేవ జయతే వాటర్ కప్ అవార్డ్స్‌కు దూరం



ముంబయి : బాలీవుడ్ సూపర్ స్టార్ ఆమిర్ ఖాన్, ఆయన సతీమణి కిరణ్ రావు స్వైన్‌ఫ్లూతో బాధ పడుతున్నారు. ఈ విషయాన్ని వారే స్వయంగా వెల్లడించారు. ఆదివారం పుణెలో పానీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సత్యమేవ జయతే వాటర్ కప్ అవార్డ్స్ ఫంక్షన్‌కు ఈ కారణంగానే హాజరు కాలేకపోయానని వివరణ ఇచ్చాడు. అయితే, ఈ కార్యక్రమానికి ఆయన హాజరు కాలేకపోయినప్పటికీ తన స్నేహితుడు షారూఖ్‌ను పంపించాడు. ఆదివారం స్నేహితుల దినోత్సవం కావడంతో తన బదులు కార్యక్రమానికి హాజరు కావాల్సిందిగా మిత్రుడు షారూఖ్‌ను అడిగానని, అందుకు ఆయన అంగీకరించాడని ఆమిర్ తెలియజేశాడు. తనకు వచ్చిన స్వైన్‌ఫ్లూను ఇతరులకు అంటించి, వారిని ఇబ్బంది పెట్టడం ఇష్టం లేకే ఫంక్షన్‌కు రాలేదని వివరించాడు. ఈ మేరకు ఓ వీడియో సందేశంలో పేర్కొన్నాడు. కాగా, ఈ అవార్డ్స్ ఫంక్షన్‌కు మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్, నీతా అంబానీ, రాజీవ్ బజాజ్ తదితర ప్రముఖులు హాజరయ్యారు. ప్రస్తుతం ఇంటిలోనే చికిత్స పొందుతున్న ఆమిర్‌కు వారం పాటు చికిత్స అవసరమని వైద్యులు తెలిపారు.

రంగంలోకి దిగిన రజనీకాంత్

రాజకీయాల్లోకి రావడం ఖాయం



చెన్నై : సూపర్ స్టార్ రజనీకాంత్ రాజకీయ రంగ ప్రవేశం ఖరారైపోయినట్టుగా తెలుస్తోంది. కొత్త పార్టీ ఏర్పా టు సన్నాహకాల్లో భాగంగా రజనీ స్వయంగా రంగంలోకి దిగారని, పార్టీ ఏర్పాటుకు సన్నాహకాలు శరవేగంగా సాగుతున్నాయని సమాచారం. కొత్త పార్టీపై న్యాయ నిపుణులతో రజనీకాంత్ చర్చలు సాగిస్తున్నారని ఆయనకు అత్యంత సన్నిహిత వర్గాలు వెల్లడించాయి. రాష్ట్ర, జాతీయ స్థాయి సిద్ధాంతాల రూపకల్పనపై కసరత్తు సాగుతోందని వారు వెల్లడించారు. అతి త్వరలోనే కొత్త పార్టీపై ఎన్నికల కమిషన్ కు రజనీకాంత్ దరఖాస్తు చేస్తారని తెలిపారు. ప్రస్తుతం ఆయన హీరోగా నటిస్తున్న 'కాలా' ద్వారా అభిమానులకు ఆయన రాజకీయ సందేశం ఇవ్వనున్నారని పేర్కొన్నారు. ఇక 'కాలా' షూటింగ్ నిమిత్తం బిజీగా ఉంటూనే, వివిధ సంఘాలతో ఆయన సమావేశాలు కొనసాగిస్తున్నారని, అతి త్వరలోనే అభిమానులు ఎదురుచూస్తున్న ప్రకటన వెలువడుతుందని తెలిపారు.

భారత్‌ది బలహీన ఆర్థిక వ్యవస్థ : చైనా

- చైనీయులను బెంబేలెత్తించిన కోతి
- గ్రామంలో బీభత్సం : వణికిపోయిన ప్రజలు

బీజింగ్ : సరిహద్దులో వివాదం నేపథ్యంలో భారత్‌తో దూకుడు పనికిరాదని గ్రహించిన చైనా సరి కొత్త ఎత్తులకు తెర తీసింది. అందుకు కొత్త మార్గాన్ని ఎంచుకుంది. భారత్ ఆర్థిక వ్యవస్థ బలహీనమైనదని, కేంద్రం ప్రవేశపెట్టిన పెద్ద నోట్ల చలామణీ రద్దు, జీఎస్టీ చర్యలతో భారత్ వృద్ధి మందగించిందంటూ కొత్త పల్లవి అందుకుంది. ఈ మేరకు చైనా ప్రభుత్వ పత్రిక 'గ్లోబల్ టైమ్స్' ఓ సంపాదకీయం వెలువరించింది. జూలైలో తీసుకువచ్చిన వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) సంస్కరణ వ్యాపారాభివృద్ధిపై ఎంత మాత్రం ప్రభావం చూపలేకపోయిందని సంపాదకీయంలో పేర్కొంది. అంతే కాక అతిపెద్ద సంస్కరణ ప్రభావం ఆర్థిక మందగమనంపై ఎంత కాలం ప్రభావం చూపుతుందోనన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయని, కొత్త పన్ను చట్టం పట్ల వ్యాపారుల్లో గందరగోళం నెలకొందని తెలిపింది. వ్యాపార కార్యకలాపాలు జూన్‌తో పోలిస్తే జూలైలో తగ్గాయని నిక్కీ ఇండియా సర్వీస్ వెలువరించిన లెక్కల ఆధారంగా లెక్కలు కట్టింది. భారత వృద్ధి రేటు తగ్గుదలకు కొత్తగా తీసుకువచ్చిన పన్నుల విధానం సత్వర కారణం కాదని, బలహీన ఆర్థిక వ్యవస్థే కారణమని పేర్కొంది. విద్యుత్, మౌలిక, ఉక్కు రంగాల్లో నిరర్థక ఆస్తులు పెరిగిపోవడంతో కొత్తగా రుణాలు ఇచ్చేందుకు బ్యాంకులు సన్నద్ధంగా లేవని, దీంతో దేశీయ కంపెనీల పెట్టుబడుల వృద్ధిలో తగ్గుదల కనిపించిందని పేర్కొంది. 2016-17 ఆర్థిక సంవత్సరంలో ఈ రేటు 25 ఏళ్ల కనిష్ఠమని 'గ్లోబల్ టైమ్స్' పేర్కొంది. ఇటీవల ఆర్‌బిఐ ప్రకటించిన వడ్డీ రేట్ల తగ్గింపు ఆర్థిక వ్యవస్థ పుంజుకునేందుకు ఊతమివ్వవచ్చని తన సంపాదకీయంలో అభిప్రాయపడింది. అసలే కోతి.. ఆ పై కల్లు తాగింది.. అన్నది సామెత. మరి చైనా కోతి కల్లు తాగిందో లేదో తెలియదు కానీ వారిని మాత్రం బెంబేలెత్తించింది. బయటకు రావాలంటేనే భయప డేంతలా వణుకు పుట్టించింది. కొన్ని గంటల పాటు గ్రామంలో హల్‌చల్ చేసింది. దానిని చూసి ప్రజలు భయంతో వణికిపోయారంటే అది సృష్టించిన బీభత్సకాండ ఏపాటిదో అర్థం చేసుకోవచ్చు. నైరుతి చైనాలోని గంగ్‌ష్వన్ దులాంగ్ అటానమస్ కౌంటీలోని గలబో గ్రామంలో చోటు చేసుకుంది ఘటన. కనిపించిన



వారిని కనిపించినట్టు కొరికిపడేసింది మర్కటం. కాళ్ల పిక్కలు, చెవులు కొరికేసింది. ఇళ్లలోకి చొరబడి నానా హంగామా చేసింది. పండ్లు, ఆహార పదార్థాలను ఎత్తుకువెళ్లింది. వారి పెంపుడు జంతువులపై దాడి చేసి గాయపరిచింది. వాటి మేతను కూడా లాక్కువెళ్లింది. కోతి దాడిలో గాయపడిన వారు ఆసుపత్రులకు పరుగెత్తి రేబిస్ టీకాలు ఇప్పించుకున్నారు. అస్సాం మకాఖ్ అనే అరుదైన జాతికి చెందిన ఈ కోతిపై ఫిర్యాదు అందడంతో రంగంలోకి దిగిన పోలీసులు గ్రామంలో కాపు కాసి మత్తుమందు ఇచ్చి పట్టుకున్నారు. అనంతరం జూలో అప్పగించారు. దీంతో గ్రామస్థులు ఊపిరి పీల్చుకున్నారు.

వెంకయ్య నాయుడిపై ట్వీట్ చేసి తిట్లు తిన్న కన్నడ నటుడు



బెంగళూరు : మరి నాలుగు రోజుల్లో ఉప రాష్ట్రపతిగా బాధ్యతలు స్వీకరించనున్న ముప్పవరపు వెంకయ్య నాయుడిపై తన ట్విట్టర్ ఖాతాలో వ్యాఖ్యలు చేసిన కన్నడ నటుడు జగ్గేష్‌పై విమర్శలు వెల్లువెత్తాయి. ఆయన చేసిన వ్యాఖ్యలు కన్నడిగులను అవమానించేలా ఉన్నాయని ఆరోపిస్తూ, నెటిజన్లు తిట్ల వర్షానికి దిగడంతో జగ్గేష్ తన ట్వీట్‌ను తొలగించాల్సి వచ్చింది. కర్నాటకకు చెందని వ్యక్తిని రాష్ట్రం నుంచి రాజ్యసభకు పంపడంపై ప్రజలు గతంలో ఆందోళన చేశారని, ఇప్పుడు అదే వెంకయ్య ఉప రాష్ట్రపతిగా ఎంపికయ్యారని జగ్గేష్ ట్వీట్ చేయగా పలువురు ఆగ్రహాన్ని వక్తం చేశారు. ఆయన పరోక్షంగా ప్రజలను అవమానించాడని ఎంతో మంది విమర్శించారు. కాగా, కన్నడిగుడు కాని వెంకయ్యను రాష్ట్రం నుంచి రాజ్యసభకు పంపాలని బీజేపీ గతంలో నిర్ణయించుకోగా, ప్రజల నుంచి తీవ్ర నిరసనలు రావడంతో తన నిర్ణయాన్ని మార్చుకుందన్న సంగతి తెలిసిందే.

కాంగ్రెస్ తీవ్ర సంక్షోభంలో ఉంది : జైరామ్ రమేశ్



న్యూఢిల్లీ : జాతీయ కాంగ్రెస్ పార్టీ తీవ్ర అస్తిత్వ సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని సీనియర్ కాంగ్రెస్ నేత జైరామ్ రమేశ్ తెలిపారు. కాంగ్రెస్‌ను కట్టడి చేస్తూ, ప్రధాని నరేంద్ర మోడీ, బీజేపీ నాయకుడు అమిత్ షా సృష్టిస్తున్న సవాళ్లను ఎదుర్కోవడంలో పార్టీ నేతలు సమష్టిగా కృషి చేయాలని ఆయన పిలుపు ఇచ్చారు. ప్రస్తుతం పాటిస్తున్న విధానాలతో బీజేపీని ఎదుర్కోలేమని, కొత్త విధానాలను అమలు చేయాలని ఆయన పేర్కొన్నారు. గుజరాత్ రాజ్య సభ ఎన్నికల్లో తమ పార్టీ ఎమ్మెల్యేలను కర్నాటక పంపించడంపై వస్తున్న ఆరోపణలపై ఆయన స్పంది ంచారు. గతంలో బీజేపీ కూడా వారి ఎమ్మెల్యేలను వేరే ప్రాంతానికి పంపించిన రోజులు ఉన్నాయని జైరామ్ రమేశ్ గుర్తు చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ తీవ్ర సంక్షోభ పరిస్థితులను ఎదుర్కొంటోందని ఆయన అంగీకరించారు. 1996 నుంచి 2004 మధ్య కాంగ్రెస్ అధికారంలో లేనప్పుడు కాంగ్రెస్‌కు వోట్ల సంక్షోభం ఉండేదని, అలాగే 1977లో ఎమ ర్జెన్సీ తరువాతి ఎన్నికల్లో కాంగ్రెస్ వోట్ల సంక్షోభాన్ని ఎదుర్కొన్నదని రమే శ్ వివరించారు. కానీ ఇప్పుడు ఉన్నది వోట్ల సంక్షోభం కాదని, అస్తిత్వ సంక్షో భమని ఆయన తెలియజేశారు. పాత సూక్తులు, విధానాలు వారికి నచ్చడం లేదు. అందుకే వారి కి తగ్గట్లుగా కాంగ్రెస్ పార్టీ కూ డా మారాలి' అని ఆయన అన్నారు. 2017 పూర్త య్యే లోగా కాంగ్రెస్ అధ్యక్షుడిగా రాహుల్ గాంధీ పగ్గాలు చేపట్టే అవకాశం ఉందని జైరామ్ రమేశ్ అభిప్రాయపడ్డారు.

రన్‌వేపై రెండు విమానాలు ఢీ



టొరంటో : కెనడాలోని టొరంటో అంతర్జాతీయ విమానాశ్రయంలో ప్రమాదం జరిగింది. రెండు విమానాలు ఎదురెదురుగా వచ్చి ఢీ కొట్టుకున్నాయి. దీంతో రెండు విమానాల్లోని ప్రయా ణికులు భారీ కుదుపునకు లోనయ్యారు. ఏమి జరిగిందో తెలియక బెంబేలెత్తిపోయారు. తరువాత రెండు విమానాలు ఢీ కొన్నాయని, ఈ ఘటనలో రెండు విమానాల రెక్కలు తెగిప డ్డాయని తెలుసుకుని తీవ్ర ఆందోళనకు గురయ్యారు. అయితే, ఎవరికీ ఎలాంటి ప్రమాదమూ జరగకపోవడంతో అంతా హాయిగా ఊపిరి పీల్చుకు న్నారు. కాగా, పోలాండ్‌కు చెందిన బోయింగ్ 787 విమానం టేకాఫ్‌కు సిద్ధమవుతుండగా, అప్పటికే ల్యాండ్ అయిన కెనడాకు చెందిన ఎయిర్ కెనడా విమానం పార్కింగ్‌కు ముందుకు వస్తోంది. ఈ క్రమంలో ఢీ కొన్నాయి. ఈ సమయంలో ఒక్కో విమానంలో 200 మంది ప్రయాణికులు ఉన్నట్టు విమానాశ్రయాధికారులు తెలిపారు.

బిజెపి 60 సీట్లు గెలిస్తే రాష్ట్రాన్ని వీడిపోతా

సిమ్లా : హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత వీరభద్ర సింగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ ఏడాది చివర్లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ (బిజెపి) 60 సీట్లు గెలిస్తే తాను రాష్ట్రాన్ని వీడిచిపెట్టి వెళ్లిపోతానన్నారు. హిమాచల్ ప్రదేశ్ ఎన్నికల నేపథ్యంలో బిజెపి మిషన్ 60 ప్లస్ ప్రచార కార్యక్రమాన్ని చేపట్టిన నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీలో అంకితభావంతో పని చేసే కార్యకర్తలు ఉన్నారని, ఎట్టి పరిస్థితుల్లోనూ వారు ఆయా రామ్ గయా రామ్ రీతిలో వ్యవహరించరని అభిప్రాయపడ్డారు. ఈ ఎన్నికల్లో బిజెపిని ఓడించేందుకు ఐక్యంగా కృషి చేస్తామని చెప్పారు. హిమాచల్ ప్రదేశ్ అసెంబ్లీలో మొత్తం 68 సీట్లు ఉన్న విషయం తెలిసిందే. ఉనా నియోజకవర్గంలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, బిజెపి నిరంకుశత్వాన్నే తప్ప ప్రజాస్వామ్యాన్ని విశ్వసించే పార్టీ కాదని విమర్శించారు. హిమాచల్ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి సుశీల్ కుమార్ షిండే మాట్లాడుతూ, వచ్చే



ఎన్నికల్లో తమ పార్టీ సమష్టి నాయకత్వంలో పని చేస్తుందని చెప్పారు.

ప్రధాని మోడీకి రాఖీ కట్టిన పిల్లలు, వితంతువులు

న్యూఢిల్లీ : బడి పిల్లలు, బృందావనానికి చెందిన వితంతువులతో ప్రధాని నరేంద్ర మోడీ రాఖీ కట్టించుకున్నారు. ఆయన వీరితో కలిసి ప్రధాని కార్యాలయంలో రక్షా బంధన్ పండుగ జరుపుకున్నారు. ఈ విషయాన్ని ప్రధాని కార్యాలయం (పిఎంఒ) ట్విట్టర్ ద్వారా వెల్లడించింది. పిల్లలు, వితంతువులు ప్రధానికి రాఖీలు కడుతున్న ఫోటోలను పిఎంఒ షేర్ చేసింది.

సూర్య
హైదరాబాద్
మంగళవారం
8 ఆగస్టు 2017

అంకుల్ పెర్సీకి అరుదైన కానుకను ఇచ్చిన విరాట్

కొలంబో : పెర్సీ... శ్రీలంక క్రికెట్ ఆటగాళ్లు, క్రీడాభిమానులు ముద్దుగా అంకుల్ పెర్సీ అని పిలుచుకుంటారు. ఆయన వయసు 81 సంవత్సరాలు కాగా, ఆయన పేరు తెలియని లంక క్రికెటర్లు, అభిమానులు ఉండరంటే అతిశయోక్తి కాదు. ఇంతకీ పెర్సీ ఎవరో గుర్తు వచ్చిందా? భారత క్రికెట్ జట్టు ఎక్కడ ఆడుతున్నా ఓ చేతితో త్రివర్ణ పతాకం, మరో చేతితో శంఖం పట్టుకుని గ్యాలరీలో అటూ ఇటూ తిరుగుతూ ఆటగాళ్లను ఉత్సాహపరిచే సుధీర్ తెలుసుగా?... అదే మాదిరిగా శ్రీలంకకు పెర్సీ! ఇక భారత జట్టుకు కూడా పెర్సీ అంటే అభిమానం. ఆదివారం ముగిసిన రెండో టెస్టులో శ్రీలంకపై భారత జట్టు చిరస్మరణీయమైన విజయం సాధించగా, ఈ మ్యాచ్‌కు కూడా పెర్సీ వచ్చాడు. త్వరలో 82వ పుట్టిన రోజు జరుపుకోనున్న పెర్సీకి ముందస్తు శుభాకాంక్షలు తెలిపిన కోహ్లీ, ధావన్ తదితరులు ఆటగాళ్లతో పాటు కోచ్ రవిశాస్త్రి ఆటోగ్రాఫ్ చేసిన జెర్సీని బహుమతిగా ఇచ్చారు. దీంతో పెర్సీ ఆనందానికి అవధుల్లేకుండా పోయింది.



శ్రీలంకపై వరుసగా రెండు సీరీస్‌లలో టీమిండియా గెలుపు



కొలంబో : శ్రీలంక పర్యటనలో ఉన్న భారత క్రికెట్ జట్టు విజయాల బాటలో నడుస్తోంది. మూడు టెస్టుల సీరీస్‌ను మరో టెస్ట్ మిగిలి ఉండగానే సొంతం చేసుకున్న కోహ్లీ సేన మరో అరుదైన ఘనత సాధించింది. లంకపై వరుసగా రెండు సీరీస్‌లను గెలిపించిన కెప్టెన్‌గా విరాట్ కోహ్లీ రికార్డుల కెక్కాడు. భారత్‌కు ప్రపంచ వన్డే కప్, టీ20 ప్రపంచ కప్‌లు అందించిన మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీకి కూడా ఇది సాధ్యం కాలేదు. ఆతిథ్య దేశంపై ఇన్నింగ్స్ తేడాతో విజయం సాధించడం కూడా భారత్‌కు ఇదే తొలిసారి. కాగా, కొలంబోలో జరిగిన టెస్ట్‌లో భారత్ తొలి ఇన్నిం గ్స్‌లో 622 పరుగుల వద్ద డిక్లేర్ చేసింది. అనంతరం బరిలోకి దిగిన శ్రీలంక తొలి ఇన్నింగ్స్‌లో 183 పరుగులకు ఆలౌట్ కాగా, ఫాలో ఆన్‌లో 386 పరు గులకు ఆలౌటై ఘోర పరాభవాన్ని మూటగట్టుకుంది.

తనపై ఐసీసీ విధించిన టెస్ట్ నిషేధంపై కవిత రూపంలో స్పందించిన జడేజా



కొలంబో : టీమిండియా ఆల్ రౌండర్ రవీంద్ర జడేజాపై ఐసీసీ ఒక టెస్టు నిషేధం విధించిన సంగతి తెలిసిందే. తిలకరత్నేపై ప్రమాదకరంగా బంతిని విసిరిన నేపథ్య ంలో, జడ్డూపై ఐసీసీ క్రమశిక్షణ చర్యలు తీసుకుంది. ఈ నేపథ్యంలో జడేజా తనదైన శైలిలో ట్విట్టర్ ద్వారా స్పందించాడు. 'నేను మంచిగా మారాలనుకున్నప్పుడు ప్రపంచం మొత్తం నన్ను సంచలనానికి కేంద్ర బిందువుగా మార్చింది' అని ట్వీట్ చేశాడు.

'నిద్ర పట్టకుండా చేసేవి కలలు

కొలంబో : భారత్, శ్రీలంక మధ్య రెండో టెస్టులో బ్యాట్‌తోనూ, బంతితోనూ రాణించాడు రవీంద్ర జడేజా. ఈ మ్యాచ్‌లో 70 పరుగులతో నాటౌట్‌గా నిలవ డంతో పాటు 7 వికెట్లు (రెండు ఇన్నింగ్స్‌ల్లో కలిపి) తీసి మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు అందుకున్నాడు. మ్యాచ్ అనంతరం జడేజా తాను అందుకున్న అవార్డు ఫోటోను సోషల్ మీడియా ద్వారా అభిమానులతో పంచుకున్నాడు. 'నిద్ర పోతు న్న సమయంలో వచ్చేవి కలలు కాదు. నిద్ర పట్టకుండా చేసేవి కలలు. హార్డ్‌వర్క్' అని పేర్కొన్నాడు. ఐసీసీ టెస్టు ర్యాంకింగ్స్‌లో జడేజా అగ్రస్థానంలో కొనసా గుతున్న విషయం తెలిసిందే. ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించినందుకు ఐసీసీ సస్పెన్షన్ విధించడంతో శ్రీలంకతో ఈ నెల 12న ప్రారంభంకానున్న మూ డో టెస్టుకు రవీంద్ర జడేజా దూరమైన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తాజా గా జడేజా ఓ ట్వీట్ చేశాడు.

క్రికెటర్ శ్రీశాంత్‌కు భారీ ఊరట

తిరువనంతపురం : తనపై భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు (బీసీసీఐ) విధించిన జీవిత కాల నిషేధాన్ని ఎత్తివేయాలంటూ అవిశ్రాంతంగా పోరాడుతున్న క్రికెటర్ శాంతకుమారన్ శ్రీశాంత్‌కు ఎట్టకేలకు భారీ ఊరట లభించింది. శ్రీశాంత్ పై బీసీసీఐ విధించిన జీవిత కాల నిషేధాన్ని ఎత్తివేస్తూ సోమవారం కేరళ హైకోర్టు తీర్పు ఇచ్చింది. ఈ మేరకు శ్రీశాంత్ దాఖలు చేసుకున్న పిటిషన్‌పై తుది తీర్పును హైకోర్టు వెలువరించింది. దానిలో భాగంగా బీసీసీఐ క్రమశిక్షణ కమిటీకి ఆదేశాలు జారీ చేసింది. 2013లో జరిగిన ఐపీఎల్6 సీజన్‌లో శ్రీశాంత్ స్పాట్ ఫిక్సింగ్ ఆరోపణలతో అరెస్ట్ అయ్యాడు. అయితే, 2015 జూలైలో అతడిపై ఉన్న అభియోగాలను కొట్టివేస్తూ ఢిల్లీ పాటియాలా హౌస్ కోర్టు నిర్దోషిగా విడుదల చేసింది. ఆ తరువాత స్థానిక టోర్నీల్లో ఆడేందుకు శ్రీశాంత్ ప్రయత్నించినా బీసీసీఐ మాత్రం తాము విధించిన నిషేధాన్ని అలాగే కొనసాగిస్తూ వస్తోంది. దీనిలో భాగంగా ఇటీవల కేరళ హైకోర్టును శ్రీశాంత్ ఆశ్రయించాడు. ఆ క్రమంలోనే మే నెలలో బీసీసీఐకి కేరళ హైకోర్టు నోటీసులు కూడా జారీ చేసింది. అయితే, బీసీసీఐ విధించిన జీవిత కాల నిషేధాన్ని కోర్టు ఎత్తివేస్తున్నట్లు తాజా తీర్పు ద్వారా ప్రకటించింది.

గతంలో కోర్టు చెప్పినా...

ఫిక్సింగ్ వ్యవహారంలో తనకు ఢిల్లీ పోలీసులు క్లీన్ చిట్ ఇచ్చారని, దాంతో తనపై బీసీసీఐ విధించిన జీవిత కాల నిషేధం తొలగించాలని శ్రీశాంత్ కేరళ హైకోర్టును కోరాడు. తాను నిర్దోషిగా తేలినా, బీసీసీఐ కావాలనే నిషేధాన్ని కొనసాగిస్తుందని కోర్టుకు పిటిషన్‌లో విన్నవించాడు. దానిపై స్పందించిన కోర్టు శ్రీశాంత్‌పై ఉన్న నిషేధాన్ని తొలగించాలంటూ బీసీసీఐకి నోటీసులు పంపింది. కాని, బీసీసీఐ మాత్రం తన వైఖరిని మార్చుకోకుండా అతనిపై నిషేధాన్ని యథావిధిగా కొనసాగించింది. అతనిపై తాము తీసుకున్న నిర్ణయంలో ఎటువంటి మార్పు ఉండదని కూడా బీసీసీఐ పెద్దలు తేల్చిచెప్పారు. ఆ క్రమంలోనే శ్రీశాంత్‌పై నిషేధాన్ని ఎందుకు ఎత్తివేయరో చెప్పాలంటూ బీసీసీఐకి కోర్టు మరోసారి నోటీసులు పంపింది. ఆపై ఈ కేసును పలు మార్లు విచారించిన కోర్టు శ్రీశాంత్ పై నిషేధాన్ని ఎత్తివేస్తూ తుది ఆదేశాలు జారీ చేసింది.

'గాడ్ ఈజ్ గ్రేట్'



కేరళ హైకోర్టు తీర్పుపై శ్రీశాంత్ హర్షం వ్యక్తం చేశాడు. 'గాడ్ ఈజ్ గ్రేట్' అని ట్విట్టర్‌లో పేర్కొన్న శ్రీశాంత్ తనకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశాడు.

క్రీడాకారుల రాఖీ శుభాకాంక్షలు

న్యూఢిల్లీ : రాఖీ పౌర్ణమిని పురస్కరించుకుని పలువురు క్రీడాకారులు తమ సోదరులకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. పలు వురు స్వయంగా రాఖీలు కట్టించుకుంటే మరి కొం దరు శుభాకాంక్షలతో సరిపెట్టు కున్నారు. శ్రీల ంక పర్యటనలో ఉన్న కోహ్లీ సోషల్ మీడియా ద్వారా అభిమానులకు శుభాకాంక్షలు తెలిపి ఈ పండుగ నాడు తన సోదరిని మిస్సవుతున్నట్లు పేర్కొన్నాడు. మరో క్రికెటర్ స్మృతి మంధాన తన సోదరుడికి రాఖీ కట్టి ప్రపంచంలోనే నా బెస్ట్ బ్రదర్‌కు రాఖీ శుభాకాంక్షలు అని తెలి పారు. ప్రపంచ చాంపియన్‌షిప్‌లో పాల్గొ నేందుకు వెళ్లిన ఒలింపిక్ పతక విజేత సాక్షి మాలిక్ రెండు రోజుల ముందుగానే తన సోదరుడికి రాఖీ కట్టింది. ప్రపంచంలో రక్షా బంధన్ జరుపుకొంటున్న వారందరికీ ఇవే నా శుభాకాంక్షలు. ఈ రోజు అక్కతో పాటు ఇంటిలో ఉన్న అందర్నీ మిస్సవుతున్నాను: విరాట్ కోహ్లీ చిన్నతనంలో సోదరితో గడిపిన సమయాన్ని ఎవరూ మరచిపోలేరు. అంజు, మంజు, గుంజుకి హ్యాపీ రక్షా బంధన్ : వీరేంద్ర సెహ్వాగ్ ప్రపంచ చాంపియన్‌షిప్‌కు ముందు కుటుంబ సభ్యులతో కలిసి రక్షా బంధన్ వేడుకలను జరుపుకొన్నాను.













PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2-293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO 22, DOOR NO.8-2- 293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS HYDERABAD-33, TELANGANA. PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2- 293/82/A/22,ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044-